



# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

### గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి

- జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు స్పష్టీకరణ
- ప్రాజెక్టు పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో పరిశీలన, సమీక్ష

10



# బ్యాడ్ చెరిపేశాం.. బ్రాండ్ ఇమేజ్ తెచ్చాం

- శంకుస్థాపన బాటలో సగానికి పైగా ఎంఓయూలు
- ప్రాసెస్‌లోకి వచ్చిన రూ.7.69 లక్షల కోట్ల పెట్టుబడులు
- 45 రోజుల్లోగా మెజార్టీ ఎంఓయూలు గ్రౌండింగ్ కావాలి
- డ్వాక్రా మహిళల ద్వారా పశువుల దాణా తయారీ పరిశ్రమలు
- క్వాంటం వ్యాలీకి సలహా మండలి నియమించండి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌వల్లే ఏపీకి పరిశ్రమల రాక
- 13వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- రూ.20,444 కోట్ల పెట్టుబడులు.. 56,278 ఉద్యోగాలకు ఆమోదం

2



## సృజనాత్మకంగా 'అమరావతి'!

- విలక్షణంగా రాజధాని భవన నిర్మాణాలు
- గవర్నర్ నివాసం 'లోక్‌భవన్'కు అథారిటీ ఆమోదం
- రూ.7380 కోట్ల నాబార్డు రుణ స్వీకరణకు నిర్ణయం
- తెలుగు వైభవంగా నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ సమావేశం

3

### నౌకాదళానికి వందనం!

- సీఎం చంద్రబాబు నాయుడు

### టాయ్ పార్కు అభివృద్ధిపై చర్చించాను: సీఎం చంద్రబాబు

ఘంటసాల స్మృతికి నివాళి: చంద్రబాబు

## వ్యవ'సాయం'పై అలవోకగా అబద్ధాలు

- ఎమ్మెల్యే జగన్‌పై మండిపడ్డ మంత్రి అచ్చెన్నాయుడు
- అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారి గోబెల్స్ ప్రచారం
- రైతులను మోసం చేసింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసు
- గత ప్రభుత్వం పెట్టిన రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించిన కూటమి ప్రభుత్వం
- మద్దతు ధరల కోసం రైతులకు 16 నెలల్లో రూ.800 కోట్లు వ్యయం
- వాస్తవాలపై బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు మంత్రి సవాల్

8

## కూటమి నాయకుల ఐక్యతే రాష్ట్రానికి బలం

- 15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే అభివృద్ధి సుస్థిరమవుతుంది
- వైసీపీ పాలనలో దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నాం
- క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారుదాం
- చిన్న చిన్న అపోహలు ఉంటే కలిసి మాట్లాడుకుందాం
- చిత్తూరులో కూటమి పార్టీల నాయకుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

9

### టీడీపీలో వ్యక్తులు కాదు...

# పార్టీ శాశ్వతం!

- ❑ నేటి అధికారం వెనుక కార్యకర్తల కష్టం ఉంది
- ❑ కరడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి
- ❑ చట్టబద్ధమైన పనుల కోసం కేడర్ వెళితే అధికారులు స్పందించాలి
- ❑ శ్రీవారి హుండీలో రూ.50కోట్లు కొట్టేస్తే సైకో దృష్టిలో చిన్న దొంగతనమా?
- ❑ పాలకొండ టీడీపీ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్

4



## టెండర్ డాక్యుమెంట్ చదివి కనువిప్పు తెచ్చుకో

- వైద్యశాఖపై అబద్ధాలు దిగజారుడుతనం
- మీ పాలన మొత్తం స్కామ్‌లమయం
- అందుకే అన్నీ మీకు అలాగే కనబడతాయి
- జగన్‌పై వైద్య మంత్రి సత్యకుమార్ ధ్వజం

10

## జగన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి

- ప్రెస్‌మీట్‌లో ఆయన చెప్పినవన్నీ అబద్ధాలే
- పరకామణి కేసుపై మాట్లాడితే మీకేంటి బాధ
- దర్యాప్తు జరుగుతుంటే కంగారెందుకు
- కోర్టులో నిజానిజాలు తెలుతాయి..భయమెందుకు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

11

# బ్యాడ్ చెరిపేశాం..
# బ్రాండ్ ఇమేజ్ తెచ్చాం



- శంకుస్థాపన బాటలో సగానికి పైగా ఎంఓయూలు
- ప్రాసెస్‌లోకి వచ్చిన రూ.7.69 లక్షల కోట్ల పెట్టుబడులు
- 45 రోజుల్లోగా మెజార్టీ ఎంఓయూలు గ్రౌండింగ్ కావాలి
- డ్వాక్రా మహిళల ద్వారా పశువుల దాణా తయారీ పరిశ్రమలు
- క్వాంటం వ్యాలీకి సలహా మండలి నియమించండి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌వల్లే ఏపీకి పరిశ్రమల రాక
- 13వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- రూ.20,444 కోట్ల పెట్టుబడులు.. 56,278 ఉద్యోగాలకు ఆమోదం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50శాతానికి పైగా ఆమోద ప్రక్రియలోకి వచ్చాయని, 45 రోజుల్లోగా వీటికి శంకుస్థాపన జరిగేలా చూడాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం సచివాలయంలో 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది. ఇందులో రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు 13వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. దీంతో 56,278 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. అలాగే విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... "ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని చూసే ప్రముఖ సంస్థలు పెద్దఎత్తున ఏపీకి వస్తున్నాయి. కంపెనీలు స్థాపించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఆయా కంపెనీలకు అవసరమైన నీరు, విద్యుత్, భూమివంటి సౌకర్యాలను కల్పిస్తున్నాం. వాటి విషయంలో పారదర్శకత పాటిస్తుండడం వల్లనే ప్రాజెక్టులు ఏపీకి వస్తున్నాయి. గత పాలకులు సింగపూర్‌లాంటి దేశాన్ని, ఆ దేశ కంపెనీలనూ ఇబ్బందిపెట్టారు. అలాంటి పరిస్థితులుంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావు. అంతర్జాతీయస్థాయిలో చెడ్డ పేరు వచ్చింది. మనం బ్యాడ్ ఇమేజ్‌ని చెరిపేసి... ఏపీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాం. అందుకే ఇటీవల మనం నిర్వహించిన పెట్టుబడుల సదస్సుకు మంచి స్పందన వచ్చింది" అని సీఎం అభిప్రాయపడ్డారు.

### 20 రోజుల్లోనే ఆచరణ దిశగా...

"20 రోజుల క్రితం విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తే... ఇప్పటికే రూ.7.69 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు ఆచరణ దిశగా అడుగులేస్తున్నాయి. ఈ ఎంఓయూలు అన్నింటికీ ఏయే జిల్లాల్లో ఏర్పాటు చేయాలి... ఎక్కడెక్కడ భూములివ్వాలనే అంశంపైనా నిర్ణయాలు జరిగాయి. ఇక మిగిలిన ఎంఓయూలను వీలైనంత త్వరగా పట్టాలెక్కించాలి. 45 రోజుల్లోగా ఎంఓయూలు అన్నింటినీ గ్రౌండింగ్ అయ్యేలా చూడాలి. వీలైనన్ని ఎంఓయూలను గ్రౌండింగ్ చేసి... దావోస్ సదస్సుకు వెళ్తే మరిన్ని పెట్టుబడులను వస్తాయి. త్వరితగతిన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాలి. దావోస్ పర్యటనకుముందే 75 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా చూడాలి. ఎంఓయూల గ్రౌండింగ్‌పై ప్రతీవారం సీఎస్ సమీక్షించాలి. ఇకనుంచి ఎస్ఐపీబీతో పాటు ఎంఓయూలపైనా స్వయంగా సమీక్షిస్తాను. జిల్లా కలెక్టర్లు కూడా వీటిపై దృష్టి పెట్టాలి. ఇక పరిశ్రమలు గ్రౌండింగ్ అయ్యే విధానానికి సంబంధించి ఓ విధానాన్ని రూపొందించండి. ఆ విధానాన్ని కెబినెట్‌లో ఆమోదిద్దాం. ముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉప సంఘం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఆయా శాఖలకు చెందిన మంత్రులు, ఉన్నతాధికారులతో మానిటరింగ్ రివ్యూ మెకానిజం ఏర్పాటు చేసుకుందాం. ఇక భూసేకరణలో ఎక్కడా వివాదాలు రాకుండా చూడాలి. భూములకు సంబంధించి ఒక్క ఫిర్యాదు రాకూడదు. భూములు తీసుకున్న వాళ్లు ఎంత సంతోషంగా ఉంటారో... ఇచ్చిన వాళ్లూ అంతే సంతోషంగా ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### ప్రభుత్వ యంత్రాంగం నైపుణ్యాలు పెంచుకోవాలి

"ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు చేయాల్సిందే. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. అలాగే రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం కూడా పూర్తిగా సాంకేతికతపై పట్టు సాధించాలి. లేకుంటే మనం వెనుకబడిపోతాం. ఇదే కాకుండా... భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతను సిద్ధం చేయాలి. ఈమేరకు వివిధ రంగాల్లో వారిని నైపుణ్యాలు అందించేలా చూడాలి. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీవంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటం వ్యాలీకి అడ్వైజరీ బాడీని నియమించండి. మెంటరింగ్, మానిటరింగ్, వెంచర్ క్యాపిటల్ కోసం ఇది పనిచేయాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది స్టార్టప్‌లకు ఓ మెంటార్‌గా వ్యవహరిస్తుంది. క్వాంటం వ్యాలీలో నిర్మించే 6 క్వాంటం టవర్లలో రెండు టవర్లను క్వాంటం అల్గారిథం డెవలప్మెంట్ కోసం... మరో రెండు టవర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్మెంట్ కోసం కేటాయించండి. ఏఐ బేసిక్స్‌ను 7వ తరగతి నుంచే బోధించేలా చర్యలు చేపట్టండి. మైక్రోసాఫ్ట్, గుగూల్‌లాంటి కంపెనీల సాయంతో బృందాన్ని ఏర్పాటు చేయండి. పర్యాటక కేంద్రాలకు ప్రచారం కల్పించండి. జాతీయ, అంతర్జాతీయస్థాయి సంస్థలు ఆతిధ్య రంగంలోనూ, పర్యాటక రంగంలోనూ రావాలి. విశాఖ కాపులుప్పాడలో హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం 50 ఎకరాలు కేటాయించండి. దీనికి అవసరమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ప్రాజెక్టుస్థాయిని బట్టే ప్రోత్సాహకాలు అందాలి. లార్జ్, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించాలి. మనం ఇచ్చే ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతాకు జమ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి" అని సీఎం సూచించారు.

### సావరిన్ ఫండ్ ఏర్పాటు చేద్దాం...

"ప్రభుత్వ రంగ సంస్థలే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఏఈ, దుబాయ్ సహా మరికొన్ని దేశాల్లో ప్రభుత్వరంగ సంస్థలు లక్షల కోట్ల రూపాయలతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వ కంపెనీలతోనే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఏపీ కూడా ఆ స్థాయికి రావాలి. రూ.500 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఇక ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల అవకాశాలను మిగతావారికీ అందించేలా అన్ని శాఖలూ చూడాలి. ఈమేరకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలపై వెసులుబాటు కల్పించేలా పాలసీని సడలించండి. లైవ్ స్టాక్ పరిశ్రమ రూ.8 లక్షల కోట్లకు చేరాలన్నదే మన లక్ష్యం. ఆ దిశగా మార్గదర్శకాలు రూపొందించండి. పశువుల మేతను డ్వాక్రా సంఘాల ద్వారా తయారు చేయగలిగితే వారికి మంచి ఆదాయ మార్గం అవుతుంది. నరేగా ద్వారా వాటిని ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుంది. 9 జిల్లాలను హార్టీకల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. దీంట్లో భాగంగా పూర్వోదయ స్కీం కింద కేంద్రం రూ.40 వేల కోట్లు ఇస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలి. హార్చికల్చర్ ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా రైల్, రోడ్, ఎయిర్, వాటర్ కనెక్టివిటీ పెరగాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి నారా లోకేష్

ఎస్ఐపీబీ సమావేశం సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 'పెట్టుబడులు పెట్టే ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతివ్వాలని మంత్రి చెప్పారు. ఇదే సమయంలో పరిశ్రమ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని... ప్రభుత్వ సమయం, కంపెనీల సమయం వృధా కాకుండా పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని లోకేష్ సూచించారు. సమావేశానికి మంత్రులు టీజీ భరత్, పి నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ హాజరయ్యారు. మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు వర్చువల్‌గా హాజరయ్యారు. సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఎస్ఐపీబీ ఆమోదించిన కంపెనీల వివరాలు:

మొత్తంగా ఇప్పటి వరకు 13సార్లు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా 7,62,148 ఉద్యోగాలు రానున్నాయి. గురువారం జరిగిన 13వ ఎస్ఐపీబీ సమావేశంలో ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలను అందుకోనున్న ఆరు కంపెనీలు సహా మొత్తంగా 31 కంపెనీలకు ఆమోదం లభించింది. ఆమోదం పొందిన కంపెనీలు... పెట్టుబడులు... ఉద్యోగాల వివరాలివీ.

- చింతా ఎనర్జీ. – రూ.8500 కోట్లు. -5800 ఉద్యోగాలు
- గనేకో త్రీ ఎనర్జీ. -రూ.2140 కోట్లు. -1000 ఉద్యోగాలు
- శ్రేష్ట రెన్యూవబుల్స్. -రూ.70 కోట్లు. 339 ఉద్యోగాలు
- క్యూపై ఇండియా. -రూ.47 కోట్లు. -9 ఉద్యోగాలు
- క్యూబైటెక్ స్మార్ట్ సొల్యూషన్స్. -రూ.15 కోట్లు. -30 ఉద్యోగాలు
- క్యూక్లెర్ వాయన్స్ క్వాంటం ల్యాబ్స్. -రూ.14 కోట్లు. -5 నుంచి 12 ఉద్యోగాలు
- సైబ్రా నెక్స్. -రూ.10 కోట్లు. -10నుంచి 15 ఉద్యోగాలు
- క్యూ బీట్స్ -రూ.37 కోట్లు -40 ఉద్యోగాలు
- సెనటల్లా ఏఐ థెరా ప్యూటిక్స్ -రూ.6 కోట్లు -40 ఉద్యోగాలు
- ఫార్టీటూ 42 టెక్నాలజీ ఇన్నోవేషన్స్. -రూ.9 కోట్లు. – 5నుంచి 8 ఉద్యోగాలు
- సిప్సా టెక్ ఇండియా. -రూ.1140 కోట్లు. -1251 ఉద్యోగాలు
- శ్రీ తమ్మిన సాఫ్ట్వేర్ సొల్యూషన్స్. -రూ.62 కోట్లు. -500 ఉద్యోగాలు
- ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం. -రూ.30 కోట్లు. -600 ఉద్యోగాలు
- నాట్రెల్ టెక్నాలజీస్ -రూ.50.67 కోట్లు. -567 ఉద్యోగాలు
- పీవీఆర్ హస్పటాలిటీస్. -రూ.225 కోట్లు. -1230 ఉద్యోగాలు
- మెగ్లాన్ లీజర్స్. -రూ.348 కోట్లు. -1700 ఉద్యోగాలు
- యాగంటి ఎస్టేట్స్. -రూ.61 కోట్లు. -250 ఉద్యోగాలు
- నాందీ హోటల్స్. -రూ.150 కోట్లు. -222 ఉద్యోగాలు
- రిలయెన్స్ కన్స్యూమర్ ప్రొడెక్ట్స్. -రూ.1622 కోట్లు.-1200ఉద్యోగాలు
- రామయాపట్నం కార్గో రెసిప్షన్ టెర్మినల్. -రూ.1615 కోట్లు. -1300 ఉద్యోగాలు
- సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్. -రూ.45 కోట్లు. -300 ఉద్యోగాలు
- టీజీవీ ఎస్ఆర్ఏఏసీ. -రూ.1216 కోట్లు. -400 ఉద్యోగాలు
- శ్రీ వెంకటేశ్వర బయోటెక్. -రూ.122 కోట్లు. -184 ఉద్యోగాలు
- ఎమర్జ్ గ్లాస్ ఇండస్ట్రీస్. -రూ.182 కోట్లు. -415 ఉద్యోగాలు
- జీయట్ ఎనర్జీస్. -రూ.305 కోట్లు. -300 ఉద్యోగాలు
- రామన్ సింగ్స్ గ్లోబల్ ఫుడ్ పార్క్. -రూ.141 కోట్లు. -600 ఉద్యోగాలు
- గాయత్రి రెన్యూవబుల్ ఫ్యూయల్స్. -రూ.320 కోట్లు. -700 ఉద్యోగాలు
- మల్లాది డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్. -రూ.343 కోట్లు. -355 ఉద్యోగాలు
- విరూపాక్ష ఆర్గానిక్స్. -రూ.1225 కోట్లు. -1500 ఉద్యోగాలు
- రాముకా గ్లోబల్ ఎకో వర్క్స్. -రూ.193 కోట్లు. -426 ఉద్యోగాలు
- మాస్ ఫ్యాబ్రిక్ పార్క్. -రూ.200 కోట్లు. -35000 ఉద్యోగాలు

# సృజనాత్మకంగా 'అమరావతి'!

- విలక్షణంగా రాజధాని భవన నిర్మాణాలు
- గవర్నర్ నివాసం 'లోక్‌భవన్'కు అథారిటీ ఆమోదం
- రూ.7380 కోట్ల నాబార్డు రుణ స్వీకరణకు నిర్ణయం
- తెలుగు వైభవంగా నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ సమావేశం



అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతిని సృజనాత్మక నగరంగా తీర్చిదిద్దనున్నట్టు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే ప్రతీ భవనం విలక్షణంగా ఉండాలని సూచించారు. నిర్మించే ప్రతీ భవనం ప్రస్ఫుటంగా కనిపంచే విధంగా, పచ్చదనంతో అలరారేలా నిర్మించాలని పేర్కొన్నారు. రాజధాని నగరంలో భవనాల డిజైన్ల కోసమే గతంలో విస్తృతంగా అధ్యయనం నిర్వహించామని సీఎం గుర్తు చేశారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. సీఆర్డీఏ, ఏడీసీ ప్రతిపాదించిన కొన్ని అంశాలకు సమావేశం ఆమోదాన్ని తెలిపింది. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయం లోక్ భవన్ నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రూ.169 కోట్ల వ్యయంతో లోక్ భవన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రూ.165 కోట్ల వ్యయంతో ఏపీ జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే 2024-25 వార్షిక గణాంకాల నివేదికలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు నాబార్డు నుంచి రూ.7,380 కోట్ల రుణాన్ని తీసుకునేందుకు సీఎం అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ అంగీకారాన్ని తెలిపింది. ఈ-3 సీడ్ యాక్సెస్ రహదారిని ఎన్ హెచ్ -16 జాతీయ రహదారితో అనుసంధానించేందుకు రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అథారిటీ ఆమోదాన్ని తెలిపింది.

### తెలుగు ప్రజల ప్రాజెక్టుగా ఎన్టీఆర్ విగ్రహం

రెండో విడత భూసమీకరణకు సంబంధించిన నోటిఫికేషన్, ఎల్పీఎస్ ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని తెలిపారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో చేపట్టిన నిర్మాణాల్లో 85 పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ భవనాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారులు, జడ్జిలు, ప్రభుత్వోద్యోగుల నివాస భవనాలతోపాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనలాంటి వేర్వేరు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. దీనిపై స్పందించిన సీఎం నిర్మాణాల్లో వేగంతోపాటు నాణ్యతపైనా రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

నిర్దేశిత గడువుకంటే ముందే భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని సూచించారు. సీఆర్డీఏ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో బ్యూటిఫికేషన్ పనులు కూడా చేపట్టాలని సీఆర్డీఏను ఆదేశించారు. తెలుగు ఆత్మగౌరవానికి, వైభవానికి ప్రతీకగా నీరుకొండవద్ద ఎన్టీఆర్ విగ్రహం నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఉన్న వేర్వేరు ప్రాజెక్టులను అధ్యయనం చేయాలన్నారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, అల్లూరి, పొట్టిశ్రీరాములులాంటి విశిష్ట వ్యక్తుల జీవిత విశేషాలు, రాష్ట్రానికి ఉన్న వనరులు, స్ఫూర్తిదాయక, చారిత్రక కట్టడంగా విగ్రహాన్ని నిర్మించాలన్నారు. తెలుగు ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రాజెక్టును చేపట్టాలని సీఎం సూచనలిచ్చారు. సమావేశంలో పురపాలక మంత్రి పి నారాయణ, సీఎస్ కె విజయానంద్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు హాజరయ్యారు.

## నౌకాదళానికి వందనం!

**- సీఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి (చైతన్య రథం): భారత నౌకాదళ దినోత్సవం సందర్భంగా నౌకాదళంలోని ధైర్యవంతులైన సిబ్బందికి, నౌకాదళ మాజీ సైనికులు, కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "భారత నౌకాదళం మన సముద్ర సరిహద్దులను కాపాడుతుంది, మన ఇంధన వనరులను భద్రపరుస్తుంది, ఆర్థిక కార్యకలాపాలకు మద్దతిస్తుంది. మన విస్తారమైన సముద్రాలలో కీలకమైన వాణిజ్య మార్గాలను రక్షిస్తుంది. విపత్తు సమయాల్లో రక్షణ, సహాయ చర్యలలోనూ నౌకాదళానిది కీలక పాత్ర. అవసరమైన సమయంలో ప్రజలను చేరుకుంటారు. దేశంపట్ల వారి అంకితభావం, ధైర్య సాహసాలతో కూడిన సేవకు వందనం సమర్పిస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.



## టాయ్ పార్కు అభివృద్ధిపై చర్చించాను: సీఎం చంద్రబాబు





అమరావతి (చైతన్య రథం): అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలంలో పర్యావరణపరంగా స్థిరమైన టాయ్ పార్క్ అభివృద్ధిపై సంబంధిత ప్రతినిధులతో చర్చించినట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈమేరకు గురువారం ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "జపాన్, కొరియా, తైవాన్‌వంటి దేశాల నుంచి ప్రముఖ ప్రపంచ బొమ్మల పరిశ్రమ పెట్టుబడిదారులతో పాటు పాల్స్ ప్లష్ లిమిటెడ్ అధ్యక్షుడు అజయ్ సిన్హాతో సమావేశమవ్వడం ఆనందంగా ఉంది.

అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలంలో పర్యావరణపరంగా స్థిరమైన టాయ్ పార్క్ అభివృద్ధిపై మేము చర్చించాము, ఈ ప్రాజెక్ట్ ఈ ప్రాంతంలో 30వేలమందికి పైగా మహిళలకు ఉపాధి కల్పించడానికి, ప్రపంచవ్యాప్తంగా లెక్కలేనంతమంది పిల్లలకు ఆనందాన్ని కలిగించడానికి ఉద్దేశించబడింది" అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## విశాఖ విమానాశ్రయంలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

విశాఖపట్నం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గ పర్యటన నిమిత్తం గురువారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలు, కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేష్, అనంతరం వారితో కలిసి ఫోటోలు దిగారు.

అనంతరం విశాఖ నుంచి రోడ్డుమార్గంలో పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని గ్రామానికి మంత్రి లోకేష్ బయలుదేరి వెళ్లారు.





## ఘంటసాల స్మృతికి నివాళి: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): తెలుగు పాటకు అమరత్వాన్ని ప్రసాదించిన ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి సీఎం చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "ఘంటసాల కేవలం సినీ నేపథ్య గాయకుడే కాదు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన దేశభక్తుడు. తెలుగు రాష్ట్ర సాధనకు సైతం తన గానంతో ఉద్యమానికి ఊపిరినిచ్చిన తెలుగు వెలుగు ఘంటసాల మాస్టారి కళాసేవను, దేశ సేవను ఈ సందర్భంగా స్మరించుకుందాం" అని పేర్కొన్నారు.



# టీడీపీలో వ్యక్తులు కాదు... పార్టీ శాశ్వతం!

- నేటి అధికారం వెనుక కార్యకర్తల కష్టం ఉంది
- కరడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి
- చట్టబద్ధమైన పనుల కోసం కేడర్ వెళితే అధికారులు స్పందించాలి
- శ్రీవారి హుండీలో రూ.50కోట్లు కొట్టేస్తే సైకో దృష్టిలో చిన్న దొంగతనమా?
- పాలకొండ టీడీపీ కార్యకర్తల సమావేశంలో యువనేతలోకేష్

పాలకొండ (చైతన్యరథం): వ్యక్తులు శాశ్వతం కాదు, పార్టీ శాశ్వతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఉద్ఘాటించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామినిలో కార్యకర్తల సమావేశంలో గురువారం యువనేత లోకేష్ పాల్గొన్నారు. తొలుత పార్టీ వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యువనేత లోకేష్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు, తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలను కలిశాకే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్ణయించు కున్నామన్నారు. అధికారంలోకి రావడానికి దశాబ్దాలుగా ఎత్తిన పసుపు జెండా దించకుండా కష్టపడిన ప్రతి కార్యకర్త శ్రమ దాగిఉంది. 2019-24 నడుమ సైకో పాలన చూశాం, బయటకు రావాలంటే గేట్లకు తాళ్లుకట్టారు, నాపై ఎస్సీ, ఎస్టీ కేసులు, హత్యాయత్నం కేసులు పెట్టారు. యువగళం పాదయాత్ర చేస్తుంటే అడ్డుకు నేందుకు జీఓ 1 తెచ్చారు. అయినా తాను తగ్గలేదని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.

### కరుడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి

ప్రతిపక్షంలో ఉండగా స్థానిక ఎన్నికల్లో అంజిరెడ్డితాత నామినేషన్ పత్రాలు లాక్కునేందుకు ప్రయత్నిస్తే తొడగొట్టి మరీ నామినేషన్ వేశారు. పల్నాడులో మంజులపై ప్రత్యర్థులు దాడి చేసినా పోలింగ్ బూత్ వద్ద వైసీపీ రిగ్గింగ్‌ను అడ్డుకున్నారు. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి. పల్నాడులో తోట చంద్రయ్య అనే కార్యకర్తను మెడపై కత్తిపెట్టి వారి నాయకుడికి జై కొట్టమంటే జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ ప్రాణాలు వదిలారు. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 94శాతం సీట్లు సాధించడం వెనుక మీ అందరి కష్టం, చెమట దాగి ఉన్నాయి. వేదికపై ఉన్న నాయకులందరం అదృష్టవంతులం. అయిదేళ్లు మీరు మా వెంట నిలిచారు. నాయకులు వెళ్లిపోయినా కార్యకర్తలే అండగా నిలిచారు. మన అధినేత చంద్రబాబుని 53 రోజుల్లో అక్రమంగా జైల్లో పెడితే అండగా నిలబడి బయట కొచ్చి పోరాడింది కార్యకర్తలే. అందుకే పార్టీ మీకు రుణపడి ఉంటుంది. ఇంత అద్భుతమైన కార్యకర్తలు



టీడీపీకి మాత్రమే సొంతం. ఒక్క పిలుపు ఇస్తే సైన్యంలా తరలివచ్చే కేడర్ మనకే సొంతమని లోకేష్ అన్నారు.

### ఇప్పుడు ఉత్తరాంధ్ర ఏపీకి బ్యాక్ బోన్

ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారు. మొదటి హామీ నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు. అధికారంలోకి వచ్చి 18నెలల్లోనే ఉత్తరాంధ్ర ప్రాంతానికి భోగాపురం ఎయిర్ పోర్టు, గూగుల్, ఆర్సెలర్ మిట్టల్.. వంటి ఎన్నో భారీ ప్రాజెక్టులు తెచ్చాం. ఇప్పుడు ఉత్తరాంధ్ర బ్యాక్‌వర్డ్ ప్రాంతం కాదు, ఏపీకి బ్యాక్ బోన్. ఎన్ని ఇబ్బందులున్నా మాట నిలుపుకుంటున్నాం. దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు, మహిళలకు ఉచిత బస్సు కల్పించిన ఘనత కూటమిదే. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చి మాట నిలుపుకున్నాం. రైతులకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ నిధులు అందిస్తున్నామని లోకేష్ చెప్పారు.

### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

గతంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా ఇచ్చేవారు కాదు. ఇప్పుడు దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4వేల సామాజిక పెన్షన్ ఇస్తున్నాం. ఇంత పెద్దమొత్తంలో పెన్షన్‌ను ధనిక రాష్ట్రాలు కూడా ఇవ్వడం లేదు. వికలాంగులకు రూ. 6వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు ఇస్తున్నాం. అధికారంలో వచ్చిన తొలి ఏడాదే మెగా డీఎస్సీ ప్రకటిస్తానని చెప్పి 150 రోజుల్లో పూర్తిచేశాం. వైసీపీ నాయకులు 150 కేసులు వేసినా అనుకున్నది చేసి చూపించాం. ప్రజాదర్బార్ ద్వారా కార్యకర్తలు, ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నాం. 2004 తర్వాత గిరిజన ప్రాంతాల్లో ఇంత పెద్దఎత్తున ఎప్పుడూ గెలవలేదు. మనపై బాధ్యత పెరిగింది. ఆశతో ప్రజలు మనవైపు చూస్తున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని లోకేష్ తెలిపారు.

### ప్రజలు శాంతియుత పాలన కోరుతున్నారు

గతం ప్రభుత్వంలో మాదిరి అరాచకాలు కూటమి పాలనలో ఉండకూడదన్నది ప్రజల ఆకాంక్ష. ప్రజలు శాంతియుత పాలన కోరుకుంటున్నారు. సైకో పాలనలో మన కార్యకర్తలను వెంటాడారు, కేసులు పెట్టారు. ప్రజలను కూడా వదల్లేదు. దళిత డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడని ముద్ర వేసి చంపారు, రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే బీసీ తమ్ముడిని చితకబాది కాగితాలు నోట్లో కుక్కి పెట్రోల్ పోసి నిప్పంటించి చంపారు.నేడు గిరిజన సోదరులకోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించాం. అయితే చేయాల్సింది చాలా ఉంది. పట్టుదల, సంకల్పంతో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు కృషిచేస్తున్నామని లోకేష్ అన్నారు.

### చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి

సీఎం చంద్రబాబు 75ఏళ్ల వయసులోనూ 25ఏళ్ల యువకుడిలా పరుగెడుతున్నారు. ప్రజాసేవలో ఆయన నిబద్ధత వేరు. పార్టీపట్ల, కార్యకర్తకర్తలపై ఆయన కున్న ప్రేమను అందరూ గమనించాలి. తరతరాలుగా కొన్ని సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో ఆనాడు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సాధించుకున్నాం. వివిధ కారణాల వల్ల మూతపడే పరిస్థితి వస్తే కేంద్రం, రాష్ట్రం కలిసి రూ. 14వేల కోట్లు ఇచ్చి కాపాడుకున్నాం. అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాధించలేని విశాఖ రైల్వేజోన్‌ను మొదటి సంవత్సరమే సాధించాం. ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు 18 నెలల్లో చేశాం. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని లోకేష్ ఉద్బోధించారు.

### అలిగి ఇంట్లో పడుకోవద్దు

అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. పార్టీలో సంస్కరణల కోసం జగన్‌తో కంటే మూడు, నాలుగురెట్లు పోరాడాను. అధినేత చంద్రబాబుని ఒప్పించడం అంత తేలిక కాదు. అనుకున్నది సాధించేవరకు నేను వదలిపెట్టను. ఇది మన పార్టీ. మనం మాట్లాడుకుని చర్చించి సాధించుకోవాలి. గ్రామ, మండల, నియోజకవర్గం, పార్లమెంటు, జోనల్ స్థాయిలో సమస్యలు పరిష్కరించుకోవాలి. మన పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. కలసికట్టుగా అందరం ముందుకెళ్లాలి. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ బుల్లెట్‌ట్రైన్ సర్కారు వల్లే రాష్ట్రానికి కావాల్సినవి సాధించుకుంటున్నాం. పవనన్న చెప్పినట్లుగా రాబోయే 15ఏళ్లు మనం కలసి ఉండాలి. చిన్నచిన్న సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని లోకేష్ సూచించారు.

### రూ.50 కోట్లు చిన్నదొంగతనమా?

జగన్ విలేకరులతో మాట్లాడుతూ... పరకామణిలో ఒకడు రూ.50 కోట్లు డబ్బు దొంగిలిస్తే, అది చిన్నది అంటున్నాడు. అది చిన్న దొంగతనమా? జగన్‌కు చెబుతున్నా... దేవుడే మిమ్మల్ని చూసుకుంటాడు. జగన్.. దేవుడిని పట్టించుకోడు, ప్రజలను పట్టించుకోడు. గుంటూరు జిల్లాలో పరామర్శకు వెళ్లి మరో ఇద్దరిని చంపారు. కార్యకర్త మెడపై నుంచి కారు వెళ్లినా ఆగకుండా వెళ్లాడు. అదీ ఆయన నైజం. వైసీపీలో కార్యకర్తలంటే గౌరవం ఉండదు. తల్లి, చెల్లిని మెడబట్టి బయటకు నెట్టిన సైకో పార్టీ మనది కాదు. అందరినీ గౌరవించే పార్టీ మనది. ఈ మధ్య రప్పారప్పా అంటున్నారు. అందుకే మనం కుర్చీ మడతపెట్టాం. అధికారంలో ఉన్నపుడే ఏం చేయలేకపోయారు, ఇప్పుడు భయపడతామా అని లోకేష్ అన్నారు.

### కార్యకర్తలను గౌరవించి తీరాల్సిందే

టీడీపీ కార్యకర్తలు ఆఫీసులకు వెళితే గౌరవంగా చూడాల్సిందే. ప్రతి పనికి లోకేష్, ఎమ్మెల్యే ఫోన్ చేయాలంటే కుదరదు. చట్టప్రకారం చేయాల్సిన పనులు చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. ఈ విషయంలో కలెక్టర్, ఎస్పీలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలివ్వాలి. గ్రూపు రాజకీయాలు ఉండకూడదు, అటువంటి వాటికి ఫుల్ స్టాప్ పెట్టండి. అందరం కలసి పార్టీని నిలబెట్టుకోవాలి. ఎవరు చేయాల్సిన పనులు వారు చేయాలి. మనందరి నాయకుడు చంద్రబాబు ఒక్కరే. చంద్రబాబు మన సేనాధిపతి, అందరం సైనికులం. ఆయన ఆదేశిస్తే ఎంతదూరమైనా పరిగెడతాం. అబ్జర్వర్, జోనల్ కోఆర్డినేటర్ అందుబాటులో ఉంటారు. పనిచేసిన నాయకులను ఎలా ప్రోత్సహించాలో పార్టీకి వదిలేయండి. కలసికట్టుగా పనిచేద్దాం, ముందుకెళదాం. మై టీడీపీ యాప్ ద్వారా కేడర్‌కు బాధ్యతలు ఇస్తాం, మీరు సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలి. పార్టీ కేడర్‌ను గుర్తించేందుకు టెక్నాలజీతో అనుసంధానిస్తున్నాం. మనది నాయకులపై నడిచే పార్టీ కాదు, కార్యకర్తలపైన, వ్యవస్థపైన నడిచే పార్టీ. ఇందులో అందరూ అనుసంధానం కావాలి. పార్టీ కార్యకర్తలను నాయకులు గౌరవించాలి. తప్పులుంటే సరిదిద్దుకోవాల్సిన బాధ్యత మాది. మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలి. కలసికట్టుగా పనిచేద్దాం, చిత్తశుద్ధి, పట్టుదలతో ముందుకు సాగుదామని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

### పార్టీ బాగుంటేనే కార్యకర్తలు బాగుంటారు

ఉత్తరాంధ్ర టీడీపీ సమన్వయకర్త దామచర్ల సత్య మాట్లాడుతూ... కార్యకర్తల కష్టాన్ని గుర్తించే పార్టీ తెలుగుదేశం అన్నారు. పార్టీ బాగుంటే కార్యకర్తలు బాగుంటారు, కార్యకర్తలు బాగుంటే పార్టీ బాగుంటుంది. కోటిమంది సభ్యులను చేర్చిన సత్తాగల నాయకుడు లోకేష్ అన్నారు. అరకు పార్లమెంటు అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం 3,132 కి.మీ. పాదయాత్ర చేసిన యోధుడు నారా లోకేష్ అన్నారు. కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకొని అండగా నిలుస్తున్నారు. కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇస్తున్నారన్నారు. పాలకొండ ఇన్‌ఛార్జి పడాల భూదేవి మాట్లాడుతూ... కార్యకర్తల మనసులో మాట వినడానికే లోకేష్ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. 2029లో కూటమి ప్రభుత్వం మళ్లీ రావడానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం






పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గంలో ఉత్తమ కార్యకర్తలకు పురస్కారాలు అందజేసి, వారితో ఫొటోలు దిగిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్.




















## రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థుల మృతిపై మంత్రి లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి

పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థులు మృతి చెందడం విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థులు దుర్మరణం పాలవడం బాధాకరమన్నారు. ప్రమాద ఘటనపై అధికారులనుంచి వివరాలు తెలుసుకున్న మంత్రి.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితుల కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# శ్రీకాకుళం జిల్లాలో మంత్రి లోకేష్‌కు సాదర స్వాగతం


శ్రీకాకుళం (చైతన్యరథం): విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు గురువారం ఘనస్వాగతం లభించింది. విశాఖ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరిన మంత్రి లోకేష్‌కు పైడిభీమవరం వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు, ప్రజలకు అభివాదం చేస్తూ మంత్రి నారా లోకేష్ ముందుకు సాగారు. కార్యకర్తలు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారితో ఫోటోలు దిగారు. శ్రీకాకుళం కొత్తరోడ్ జంక్షన్ వద్ద ఎమ్మెల్యే గొండు శంకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ప్రజలు స్వాగతం పలికారు. తనకు స్వాగతం చెప్పేందుకు వచ్చిన ప్రతిఒక్కరిని మంత్రి లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో కూన ప్రమీల, జనసేన ఇంఛార్జ్ పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. ప్రతిఒక్కరినీ మంత్రి లోకేష్ ఆప్యాయంగా పలకరించారు.

# కొత్తూరులో మంత్రి లోకేష్ ఘన స్వాగతం



పార్వతీపురం మన్యం జిల్లా కొత్తూరులో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు గురవారం ఘనస్వాగతం లభించింది. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గజమాలతో స్వాగతం పలికారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. లివిరి గ్రామంలో మంత్రి లోకేష్‌కు ప్రజలు ఘనస్వాగతం పలకగా, కాన్వాయ్ ఆపి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.













# పాలకొండలో మంత్రి లోకేష్‌కు అపూర్వ స్వాగతం

- **విద్యార్థులు ఉండటంపై మంత్రి అసంతృప్తి**
- **వారిని రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని ఆదేశం**

పాలకొండ (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు గురువారం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి ఘనస్వాగతం లభించింది. అయితే ఈ స్వాగత కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులు ఉండటాన్ని మంత్రి లోకేష్ గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజకీయ కార్యక్రమాలకు విద్యార్థులను దూరంగా ఉంచాలని పార్టీ నేతలు, అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. సీతంపేటలోనూ మంత్రి నారా లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్ వారితో ఫొటోలు దిగారు.





## ఐఎఎస్ కావాలనుకున్నా... అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చా!

# నాన్నను కోల్పోయిన మా కుటుంబానికి... చంద్రబాబు పెద్దదిక్కుగా నిలిచారు



కిడారి శ్రావణ్ కుమార్,
ఎపి గిరిజన కార్పొరేషన్ చైర్మన్



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

తన తండ్రి కిడారి సర్వేశ్వరరావును నక్సలైట్లు హత్యచేయడంతో అనుకోని పరిస్థితుల్లో 2018లో రాజకీయాల్లో ప్రవేశించారు తెలుగుదేశం పార్టీ యువనేత కిడారి శ్రావణ్‌కుమార్. రాజకీయాల్లోకి రావడంతోనే చంద్రబాబునాయుడి గారి ఆశీస్సులతో 28ఏళ్ల అతిపిన్న వయసులో రాష్ట్రమంత్రిగా అవకాశం పొందారు. 2018 నవంబర్ నుంచి 2019 వరకు ఆరునెలలపాటు రాష్ట్ర గిరిజన మంత్రిగా పనిచేశారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఓవైపు అరకు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి కృషిచేస్తూనే... మరోవైపు ఎపి గిరిజన కార్పొరేషన్ చైర్మన్ ఏజన్సీ ప్రాంతంలో గిరిజనుల జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు.

### బాబు గారు నేనున్నానని భరోసా ఇచ్చారు

యువనేత కిడారి శ్రావణ్ అంతరంగం ఆయన మాటల్లోనే... అరకు శాసనసభ్యుడిగా గిరిజనుల అభ్యున్నతి కోసం పనిచేసిన మానాన్న సర్వేశ్వరరావును నక్సలైట్లు 2018లో నిష్కారణంగా హత్యచేశారు. బి.టెక్ పూర్తిచేసి డిల్లీలో ఐఎఎస్ కోచింగ్ తీసుకుంటున్న సమయంలో దుర్వార్త వినాల్సి వచ్చింది. పుట్టెడు దుఃఖంలో ఉన్న మా కుటుంబానికి చంద్రబాబు నాయుడు అన్నివిధాలా అండగా నిలచి మీకు నేనున్నానని భరోసా ఇచ్చారు. నాకు రాష్ట్రమంత్రిగా అవకాశమిచ్చారు. ఆవిధంగా అనుకోని పరిస్థితుల్లో నేను రాజకీయాల్లోకి వచ్చాను.

### లోకేష్ చెబుతున్నట్లు యువరక్తం రావాలా?

మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోకి యువరక్తం తేవాలన్న లోకేషన్న నిర్ణయం నూటికి నూరుశాతం సముచితమైంది. 1982లో పార్టీ ఆవిర్భావం తర్వాత అప్పట్లో అన్న ఎన్టీఆర్ ఎంతోమంది కొత్తవారికి అవకాశం ఇచ్చారు. 1999లో చంద్రబాబుగారు అదేవిధంగా అవకాశాలు కల్పించారు. అదేస్థాయిలో ఇప్పుడు మళ్లీ యువతకు అవకాశాలిస్తున్నారు. ఈసారి అసెంబ్లీలో సగానికి పైగా కొత్తవారు. యువతకు పెద్దఎత్తున అవకాశాలు కల్పించడం ఒక ఎత్తయితే, సమాజంపట్ల బాధ్యతతో వ్యవహరించే ఉన్నత విద్యావంతులకు అవకాశం కల్పించారు. దీనివల్ల రాజకీయాల్లో వేగంగా గుణాత్మకమైన మార్పు తీసుకురావడానికి వీలు కలుగుతుంది. ముఖ్యంగా మా అరకు లాంటి గిరిజన ప్రాంతాల్లో అక్కడి ప్రజల సమస్యలపై అధ్యయనంచేసి వేగంగా సమస్యల పరిష్కారానికి అవకాశం ఏర్పడింది.

### ప్రస్తుతం ఏజన్సీలో పార్టీ పరిస్థితి ఎలా ఉంది?

గత ఎన్నికల్లో అరకు పార్లమెంటు పరిధిలోని 7అసెంబ్లీ స్థానాలకు 5చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. కొన్ని సమన్వయ సమస్యల కారణంగా లోక్ సభ, 2 అసెంబ్లీ స్థానాలను కోల్పోవాల్సి వచ్చింది. లోపాలను గుర్తించి పార్టీ బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. 18నెలల కూటమి పాలనలో ప్రజలకు ఏ కష్టమొచ్చినా మోడీ, చంద్రబాబు, పవన కళ్యాణ్ అండగా ఉంటారన్న భరోసా ఏర్పడింది. ప్రజల్లో నెలకొన్న ఈ సానుకూల పరిణామంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయదుందుభి మోగిస్తాం. వచ్చే ఎన్నికల్లో ఎంపి సీటుతోపాటు ఏడు అసెంబ్లీ స్థానాలను కూటమి కైవసం చేసుకుంటుంది.



## లీడర్ వాయిస్



### గతంలో గిరిజనుల పరిస్థితి ఎలా ఉండేది?

జగన్మోహన్‌రెడ్డి 2019లో అధికారంలోకి వచ్చాక 16 గిరిజన సంక్షేమ పథకాలను రద్దుచేశారు. ట్రైబల్ సబ్‌ప్లాన్, ఐటిడిఎ నిధులు మళ్లించి గిరిజనులకు తీరని ద్రోహం చేశారు. గత పాలకులు ఏజన్సీని గంజాయి వనంగా, అక్రమమైనింగ్‌కి అడ్డాగా మార్చారు. దీనిపై ప్రశ్నించినవారిపై నిర్బంధించి అక్రమ కేసులు బనాయించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి, నిర్వాకం కారణంగా జి.ఓ. నెం.3 రద్దయింది. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు మా ప్రాంత ప్రజలకే దక్కేలా మళ్లీ ఆజిఓను పునరుద్దరించేందుకు కృషిచేస్తామని చంద్రబాబు గారు హామీ ఇచ్చారు. అందుకోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారు.

### కూటమి ప్రభుత్వం వచ్చాక ఎలా ఉంది?

గత ప్రభుత్వం రద్దుచేసిన గిరిజన సంక్షేమ పథకాలన్నీ ఒక్కొక్కటిగా పునరుద్దరిస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, హౌసింగ్ సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అడవితల్లి బాట పేరుతో రోడ్లు బాగు చేస్తుంటే, లోకేషన్న ప్రభుత్వ స్కూళ్లను సమూలంగా మార్చేస్తున్నారు. ఎటువంటి కొర్రీలు లేకుండా పెన్షన్లు, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి పథకాలు ప్రజలకు సాఫీగా అందుతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. గతంలో భయంభయంగా జీవించే ప్రజలు ప్రస్తుతం నిర్భయంగా, స్వేచ్ఛగా బతుకుతున్నారు. ఏజన్సీ గిరిజనులను పట్టిపీడిస్తున్న సికిల్ సెల్ అనిమియా బాధితులకు రూ.10వేల రూపాయల పెన్షన్ అందుతోంది. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం వచ్చాక గిరిజనుల జీవనస్థితిగతుల్లో మార్పులు వచ్చాయి.

### జిసిసి చైర్మన్‌గా ఏం సాధించారు?

ముఖ్యంగా అరకు కాఫీకి చంద్రబాబునాయుడు బ్రాండ్ అంబాసిడర్‌గా మారి అవకాశం ఉన్న ప్రతిచోటా ప్రమోట్ చేస్తున్నారు. దావోస్, పార్లమెంటు భవన్ వంటి చోట్ల స్టాల్స్ ఏర్పాటుచేయించి మా కాఫీకి అంతర్జాతీయ బ్రాండింగ్ కల్పించారు. ఫలితంగా అరకు కాఫీకి డిమాండ్ ఏర్పడటంతో మంచి ధరలు లభిస్తున్నాయి. నేను బాధ్యతలు స్వీకరించాక దళారుల ప్రమేయం లేకుండా నేరుగా కాఫీగింజలను కొనుగోలు చేస్తుండటంతో గిరిజన రైతులకు మంచి ధరలు లభిస్తున్నాయి. గతంలో కిలోకు కేవలం రూ.280లు లభిస్తే, ప్రస్తుతం గరిష్టంగా రూ.450కి పైగా అందిస్తున్నాం. దీర్ఘకాలం తర్వాత గిరిజన కార్పొరేషన్‌లో ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వడంతో వారు ఉత్సాహంగా పనిచేస్తున్నారు. కాఫీనే కాకుండా గిరిజన ఉత్పత్తులను రైతులనుంచి సేకరించి నేరుగా మార్కెట్ చేస్తుండటంతో సంస్థకు ఆదాయంతోపాటు గిరిజన సోదరులకు మంచిధరలు లభిస్తున్నాయి. అరకు కాఫీ ఫ్రాంచైజీలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాల్లో ఇస్తున్నాం. గిరిజన జీవన స్థితిగతుల్లో మార్పు తేవాలన్న చంద్రబాబు గారి ఆశయసాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాను.





# వ్యవ'సాయం'పై అలవోకగా అబద్ధాలు

- ఎమ్మెల్యే జగన్‌పై మండిపడ్డ మంత్రి అచ్చెన్నాయుడు
- అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారి గోబెల్స్ ప్రచారం
- రైతులను మోసం చేసింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసు
- రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టిన జగన్‌కు మాట్లాడే అర్హతే లేదు
- గత ప్రభుత్వం పెట్టిన రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు చెల్లించిన కూటమి ప్రభుత్వం
- మద్దతు ధరల కోసం రైతులకు 16 నెలల్లో రూ.800 కోట్లు వ్యయం
- వాస్తవాలపై బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు మంత్రి సవాల్



అమరావతి (చైతన్యరథం): రైతులను, ప్రజలను ఎప్పటికప్పుడు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యే వైఎస్ జగన్ మరోసారి అబద్ధాల ప్రచారానికి దిగడం దారుణమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు జగన్ నడిపిన తుగ్లక్ పరిపాలనే వ్యవసాయ రంగం దెబ్బతినడానికి ప్రధాన కారణమని, ఇప్పుడు ఆ వైఫల్యాలను దాచిపెట్టేందుకు అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, పంట కొనుగోళ్ల వేగం, ఎప్పటికప్పుడు తక్షణ సహాయ చర్యలు తీసుకుంటున్న వాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో గందరగోళం సృష్టించడం జగన్‌కు అలవాటైపోయిందని మంత్రి దుయ్యబట్టారు. రైతుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉంటోందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా రాతపూర్వక హామీలను కూడా నిలబెట్టుకోకుండా మోసం చేయడం తమ ప్రభుత్వ లక్ష్యం కాదని స్పష్టం చేశారు. జగన్ చేస్తున్న ఈ బాధ్యతారహిత ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ యంత్రాంగం కష్టపడుతుండగా అడ్డంకులు సృష్టించే రాజకీయాలను ప్రజలు తిరస్కరిస్తారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ పాలనలో రైతులు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయం, వ్యవసాయాధారిత రంగాలను దేశంలోనే ఆదర్శంగా నిలిపేలా పునరుజ్జీవింపజేస్తోందని మంత్రి చెప్పారు. రికార్డు స్థాయిలో పంట ధరలు పతనమయ్యాయని జగన్ ఆరోపించడం హాస్యాస్పదమని, వాస్తవానికి రైతులకు తక్షణ మార్కెట్ జోక్యం అందించేందుకు ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లోనే రూ.300 కోట్లు కేటాయించిందని, అవసరాన్ని బట్టి ఇప్పటికే రూ.800 కోట్లకు పైగా మద్దతు ధరల రూపంలో ఖర్చుచేసిన విషయాన్ని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు.

### రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

పంటలకు ధరలు పడిపోయిన సమయాల్లో రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. మిర్చి, పొగాకు, మామిడి, కోకో, ఉల్లి, టమాటా ధరలు పడిపోయినప్పుడు రైతుల పక్షాన నిలిచింది కూటమి ప్రభుత్వం మాత్రమేనని, వైసీపీ పాలనలో రైతులు నట్టేట మునిగిపోయారని మంత్రి వివరించారు. పొగాకు రైతులకు- రూ.271 కోట్లు, మామిడి - రూ. 261 కోట్లు, ఉల్లి - రూ. 125 కోట్లు, కోకో - రూ.14 కోట్లు, టమాటా రైతులకు రూ.12 కోట్ల రూపాయలను అందచేసాం. అదే 2019-24 వైఎస్సార్సీపీ హయాంలో రూ.2,140 కోట్లు కేటాయించి కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చుచేసి, రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్టు అబద్ధ ప్రచారం చేసుకున్న నీచ రాజకీయం జగన్ దేనని మంత్రి మండిపడ్డారు. 2023-24లో రూ.500 కోట్లు బడ్జెట్‌లో చూపి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని చీకటి చరిత్ర జగన్ దేనన్నారు. రైతుల సానుభూతి కోసం పాకులాడుతూ ఇంత నీచ రాజకీయాలకు దిగజారడం సిగ్గు చేటుగా ఉంది. రికార్డు స్థాయిలో పంట ధరలు పతనమైనా.. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదని జగన్ అంటున్నాడు.. మరి ఒక్కో పంటకు జగన్ హయాంలో ఆయనేం చేసారో, ఈ 18 నెలల కాలంలో మేమేం చేసామో బహిరంగ చర్చకు సిద్దమా అంటూ మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.

### ధరల స్థిరీకరణకు కూటమి ప్రభుత్వ చర్యలు

2017 సంవత్సరంలో మిర్చి ధరలు తగ్గినప్పుడు సుమారు రూ.130 కోట్లు వెచ్చించి 55 వేల మంది రైతులకు క్వింటాకు రూ.1500 చొప్పున మేము చెల్లించాం. జగన్ పాలనలో 2020 సంవత్సరంలో మిర్చికి మార్కెట్ రేటు రూ.12,000 ఉన్నప్పటికీ మద్దతు ధరగా కేవలం రూ.7,000 మాత్రమే నిర్ణయించి, అమలు చేయడానికి మాత్రం ఎటువంటి నిధులు మంజూరు చేయనేలేదు. అదే విధంగా ఈ ఏడాది హెచ్‌డీ బర్లీ పొగాకు ధర పడిపోతే రూ.271 కోట్లు వెచ్చించి 20 వేల మిలియన్ కిలోలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నాం. ఇంకో 60 వేల మిలియన్ కిలోలను ప్రయివేటు వర్తకుల ద్వారా కొనుగోలు చేయించాం. గత సంవత్సరం కోకో ధరలు తగ్గడంతో రైతులను ఆదుకొనేందుకు కేజీకి రూ.50 చొప్పున అదనంగా చెల్లించేందుకు రూ.14 కోట్లు మంజూరు చేశాం. ఇందులో రూ.11.8 కోట్లు ఖర్చు చేశాం. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తోతాపూరి మామిడి రైతులకు రూ.260 కోట్లతో ఉపశమనం కలిగిస్తూ ప్రతి కిలోకి అదనంగా నాలుగు రూపాయలు చొప్పున చెల్లించే ఏర్పాట్లు చేసాం. టమాటా ధరలు పడిపోయినప్పుడు, 2019-24మధ్య 5 ఏళ్ళలో జగన్ హయాంలో సేకరించిన టమాటా కేవలం 3780 మెట్రిక్ టన్నులు మాత్రమే, కాని కూటమి ప్రభుత్వంలో 14 నెలల్లో సేకరించిన టమాటా 4,672 మెట్రిక్ టన్నులుగా మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### ఉల్లి రైతులకు అండగా..

ఉల్లికి సంబంధించి వైసీపీ హయాంలో 2020లో క్వింటాకు రూ.770 ఎంఎస్‌పీ ప్రకటించి, ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుండి 972 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే సేకరించి చేతులు దులుపుకున్నారు. కాని కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలు, బాధలు అర్థం చేసుకొని, రైతులకు అండగా నిలబడటం కోసం క్వింటాకు రూ.1200 ధర నిర్ణయించి, అంతకన్నా తక్కువకు మార్కెట్‌లో ఉల్లి అమ్ముడు పోతే, ఆ వ్యత్యాస ధరను మా ప్రభుత్వమే రైతుకు నేరుగా అందించింది. మొత్తం 1,20,754 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసాం. ధరల స్థిరీకరణ ద్వారా రైతులకు కనీస మద్దతు ధర అందించేందుకు ప్రయత్నించాం. అయినప్పటికీ రైతులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా మా కూటమి ప్రభుత్వం పెద్ద మనసుతో అర్థం చేసుకొని ఇప్పటివరకు ఇచ్చే రూ.25,000 సాయాన్ని 100% పెంచి మరో రూ.25,000 అదనంగా కలిపి మొత్తం రూ.50,000 చొప్పున రెట్టింపు సాయాన్ని ఉల్లి రైతులకు అందిస్తున్నాం. ఇందుకు రూ. 125 కోట్లు వెచ్చించి ఉల్లి రైతులను ఆదుకున్నామని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

### జగన్ పాలనలో ధాన్యం రైతుల దైన్యం

గత పాలనలో రైతులు ధాన్యం అమ్మిన తరువాత 54 రోజుల వరకు డబ్బుల కొరకు ఎదురుచూసే పరిస్థితి ఉండింది. 2023-24 రబీలో రూ.1674 కోట్ల మేర రైతులకు చెల్లించాల్సిన మొత్తాన్ని బకాయి పెట్టారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే, బకాయి ఉన్న రూ.1674 కోట్లను రైతులకు చెల్లించి, జగన్ పరిపాలనలో దారుణంగా మోసపోయిన రైతన్నలకు వెన్ను దన్నుగా నిలిచాం. 2024-25 ఖరీఫ్, రబీలో రూ.13,858 కోట్ల మేర ధాన్యం కొనుగోలు సొమ్మును రైతులకు అందించాము. ఖరీఫ్ 2024-25లో కేవలం 48 గంటలలో 95% ధాన్యం సొమ్మును, సగటున 4 రోజుల్లో మొత్తం సొమ్మును రైతులకు చెల్లించాం. రబీ 2024-25లో 55% సొమ్మును 48 గంటలలో సగటున 15 రోజుల్లో మొత్తం సొమ్మును చెల్లించాం. వైసీపీ హయాంలో సగటున ఒక సంవత్సరంలో 7.15 లక్షల మంది రైతుల నుండి మాత్రమే ధాన్యం సేకరించగా, కూటమి ప్రభుత్వంలో గత సంవత్సరం 7.68 లక్షల రైతుల నుండి ధాన్యం సేకరించామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిల మాటేమిటి?

2023లో అధిక వర్షాల వల్ల రైతన్నలు నష్టాల పాలైతే మొక్క జొన్న, జొన్నకి ఇవ్వాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు రూ.5 కోట్లను విడుదల చేయకుండా ఎగవేసి, రైతన్నలకు ఎగనామం పెట్టిన జగన్ అవన్నీ మరిచిపోయి.. ఈ 18 నెలల కాలంలో దాదాపు 16 సార్లు ప్రకృతి విపత్తుల వల్ల రైతులు నష్టపోతే కనీసం ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా అని అడగటం విడ్డూరం. అలా అడిగే నైతిక హక్కు జగన్ రెడ్డికి లేదు. నష్ట పరిహారాన్ని వరి పంటకు రూ. 17,000 నుండి రూ.25,000లకు పెంచాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన జూన్ 2024 నుండి ఈ ఏడాదిలో ఇంతవరకు పంట నష్ట పోయిన 2 లక్షల మంది రైతులకు రూ.310 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాం. వైసీపీ ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న 81 రైతుల కుటుంబాలకు చెల్లించకుండా ఎగవేసిన రూ.5.67కోట్ల నష్ట పరిహారాన్ని మా కూటమి ప్రభుత్వమే చెల్లించింది. ఆత్మహత్యలు చేసుకున్న 150 రైతుల కుటుంబాలకు రూ.10కోట్ల 50 లక్షల నష్ట పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశావ. ఈ 150 మందిలో, 82 మంది వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలు చేసుకొని, నష్ట పరిహారం కోసం ఎదురు చూస్తున్నవారే. ఇది జగన్, ఆయన పార్టీ సిగ్గుతో తల దించుకోవలసిన విషయమని మంత్రి అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

### బీమాపై బూటకపు కబుర్లు

ఉచిత పంటల బీమా పథకాన్ని వైసీపీ ప్రభుత్వంలో ఏదో గొప్పగా అమలు చేసానని జగన్ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. వాస్తవాలు చూస్తే, రాష్ట్ర ప్రభుత్వ వాటా, రైతు చెల్లించాల్సిన వాటా.. రెండిటినీ ప్రభుత్వమే చెల్లిస్తుందని అబద్ధపు హామీలు ఇచ్చి, అసలు బీమా ప్రీమియమే చెల్లించకుండా ఎగవేసి, రైతులకు బీమా క్లెయింలు రాకుండా వారిని జగన్ రెడ్డి నట్టేట ముంచారు. మా నాయకుడు చంద్రబాబు అప్పుడు అసెంబ్లీలో, ఈ బీమా మోసాలపై గళమొత్తాక, గత్యంతరం లేక ఆ సంవత్సరానికి మాత్రమే ప్రీమియం చెల్లించిన విషయాన్ని జగన్ మర్చిపోయినా రైతులు మర్చిపోలేదు. జగన్ హయాంలో బీమా ప్రీమియం రూ.1990 కోట్లు ఎగ్గొట్టి, రైతులను మోసం చేసిన విషయం నిజం కాదా? వాస్తవాలను మరుగున పడేసి నిస్సిగ్గుగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నది జగనే అని తాజాగా ఆయన ప్రెస్ మీట్‌తో తెలిసిపోయింది. ఈ-క్రాప్‌ని వైసీపీ ప్రభుత్వంలో సక్రమంగా చేసాం.. టీడీపీ ప్రభుత్వంలో చెయ్యలేదు అని జగన్ చెప్పటం మరో బూటకం. వాస్తవానికి ఈ -క్రాప్ వైసీపీ ప్రభుత్వంలో కంటే ఇప్పుడే మెరుగ్గా, సమర్థవంతంగా అమలువుతోంది. నూటికి నూరు శాతం ఈ -క్రాప్ ని పూర్తి చేశాం. జగన్.. నోటికి వచ్చిన మాటలు చెప్పినంత మాత్రాన అవి నిజాలు కాబోవు. ఈ వాస్తవాలు పబ్లిక్ డొమైన్‌లో ఎవరైనా చూసుకోవచ్చు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు కోల్పోయిన హార్టీకల్చర్ రైతులకు ఇప్పటి వరకు రూ.50 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాం. 2023 ఖరీఫ్, రబీ, కరువు పీడిత, 2023లో మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు ఇవ్వాల్సిన రూ.147 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని జగన్ ఎగవేశారు. దానిని చెల్లించేందుకు కూడా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు.

### ప్రజలే మళ్లీ బుద్ధి చెబుతారు

వైసీపీ హయాంలో రైతుల బతుకులు, ప్రజల బతుకులు నాశనం చెయ్యబట్టే కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా వైసీపీని ప్రజలు పాతాళానికి తొక్కేశారు. అయినా జగన్‌కు ఇంకా బుద్ధి రాలేదు. వాస్తవాలు ఇంత స్పష్టంగా కళ్ళకు కనబడుతున్నా, అధికార దాహంతో, అన్ని వర్గాల వారికి మంచి చేసుకుంటూ పోతున్న కూటమి సర్కార్ పై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసాన్ని చూడలేక జగన్ తప్పుడు కూతలు కూస్తున్నారు. వాటిని నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని తెలుసుకోవాలి. లేకపోతే ప్రజలే జగన్‌కు మళ్ళీ గట్టిగా బుద్ధి చెబుతారని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## జడ్జిలు, న్యాయాధికారులకు డీఏ పెంపు

- పదవీ విరమణ చేసిన వారికీ వర్తింపు
- న్యాయ, మైనారిటీ మంత్రి ఫరూక్ వెల్లడి



అమరావతి(చైతన్యరథం): కేంద్ర న్యాయశాఖ లేఖలను అను సరించి హైకోర్టు న్యాయమూర్తులకు, న్యాయాధికారులకు, పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు, న్యాయాధికారులకు, కుటుం బ పింఛనర్లకు డీఏను 55 శాతం నుంచి 58 శాతానికి పెంచు తూ రాష్ట్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనా రిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పెంపు 01-07-2025 నుంచి అమ ల్లోకి వస్తుందని తెలిపారు.

# కూటమి నాయకుల ఐక్యతే రాష్ట్రానికి బలం

- 15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే అభివృద్ధి సుస్థిరమవుతుంది
- వైసీపీ పాలనలో దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నాం
- క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారుదాం
- చిన్న చిన్న అపోహలు ఉంటే కలిసి మాట్లాడుకుందాం
- చిత్తూరులో కూటమి పార్టీల నాయకులతో సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

చిత్తూరు (చైతన్యరథం): "వర్షించని మేఘం... శ్రమించని మేధావి" ఉన్నా, లేకపోయినా ఒక్కటే. అలాగే కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తీసుకురాకపోతే మనకు ఎన్ని పదవులు ఉన్నా నిష్ప్రయోజనమే అని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పులు తీసుకురావాలనే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసులు ప్రారంభించామని, ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10 వేల మంది పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించగలిగామని అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా పదోన్నతి ఎంత కీలకమో తెలుసు కాబట్టే... ఎటువంటి పైరవీలకు తావు లేకుండా అర్హతే ఆధారంగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామన్నారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసును ప్రారంభించిన అనంతరం జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలతో పవన్ సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ రోజు కూటమి ప్రభుత్వం వ్యవస్థల ప్రక్షాళనలో ఇంత బలంగా ముందుకు వెళుతున్నదంటే దానికి కారణం మీ అందరి మద్దతు.. మీరు ప్రభుత్వానికి అండగా నిలబడడంతోనే ఇదంతా సాధ్యమయిందన్నారు.

**మన ఐక్యతే రాష్ట్రానికి బలం**



కూటమిలో ఉన్న మూడు పార్టీల నాయకులకు విభిన్న భావజాలాలు ఉన్నా... మనందరం రాష్ట్రం బాగుండాలి- అరాచకాలు ఉండకూడదు .. అనే సదుద్దేశంతో ఒక గొడుగు కిందకు వచ్చి కూటమిగా ఏర్పడ్డాం. మనలో మనకు చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్, మనస్పర్ధలు ఉండటం సహజం. ఒక చోట కూర్చొని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరతాయి. ఆ రోజు చిన్నగా మొదలుపెట్టిన కూటమి ఈ రోజు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ఎంతో బలమైన శక్తిగా మారింది. ఈ రోజు ఇంతమందికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వగలిగామంటే కారణం మనందరి ఐక్యతే. ఇదే ఐక్యతతో మరో 15 ఏళ్లు కష్టపడితే రాష్ట్రానికి సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని పవన్ అన్నారు.

**కష్టపడితేనే... ప్రతిఫలం**

నేను 2008 నుంచి రాజకీయాల్లో ఉన్నాను. ఏనాడు కూడా గుర్తింపు కోరుకోలేదు. సమాజంలో నిస్సహాయులైన వ్యక్తులకు అండగా నిలబడడమే నాయకుడి లక్షణం. నిస్వార్థంగా మన పని మనం చేసుకుపోతే గుర్తింపు, పదవి వాటికవే వస్తాయి. అంతే తప్ప పదవే పరమావధిగా భావించి పని చేస్తే అందలం ఎక్కడం కష్టం. ఏ వ్యక్తికి అయినా పదవి అనేది బాధ్యత తప్ప అలంకారంగా మారకూడదు. మన జిల్లాకే తలమానికం అయిన శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటి వరకు దొరికిన సంపద కేవలం 10 శాతం మాత్రమే... దొరికిన పది శాతం విలువే వేలకోట్లలో ఉంటే... ఇప్పటి వరకు దొరకని సంపద విలువ ఎన్ని వేల కోట్లు ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. అలాంటి వాళ్లను మనం నిలువరించాలి. అవినీతిని అరికట్టి బలహీనుల గొంతుగా మారాలి. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునే రాష్ట్రంలో ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వం అని గత పాలకులు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేయడానికి భయోత్పాతాలు కలిగించటం మనం చూశాం. అయినా జనసేన ఎక్కడా తగ్గలేదు. పార్టీ నేతలు పంచాయతీ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి నిలబడ్డారు. జనసేన పార్టీ ముఖ్య లక్ష్యం సమాజంలో కోల్పోయిన ధైర్యాన్ని నింపడం. ఆ దిశగా పార్టీ అడుగులు వేస్తుంది. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకొని మరీ గుర్తింపు ఇస్తాం. గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ నియోజక వర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తామని పవన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, అరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్, అరవ శ్రీధర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛరథాల పరిశీలన**

స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని పల్లె ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి పంచాయతీరాజ్ శాఖ ఇటీవల ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛరథాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తీసుకొచ్చిన స్వచ్ఛ రథాల దగ్గరకు వెళ్లి ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. పొడి చెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే ప్రజలకు అందిస్తున్న నిత్యావసరాలను పరిశీలించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను అభినందించారు.


## ప్రతిఏటా నంది అవార్డులు, నాటకోత్సవాలు

- అవసరమైన చర్యలు తీసుకోవాలి
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
- ఎఫ్‌డీసీ ఎండీ విశ్వనాథన్‌కి సూచన



అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో తెలుగు సినిమా జెండా ఎగురవేద్దామని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. గురువారం సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను వెలగపూడి సచివాలయంలో ఎఫ్‌డీసీ ఎండీ కె.ఎస్.విశ్వ నాథన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవంబ రు 20 నుంచి 28 వరకు నిర్వహించిన గోవా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించిన రాష్ట్ర శకటానికి వచ్చిన ప్రథ మ బహుమతిని మంత్రికి చూపించారు. ఎఫ్‌డీసీ నుంచి మొట్ట మొదటిసారిగా హార్ట్ బీట్ ఆఫ్ ఇండియన్ సినిమా ఇతివృత్తంతో ప్రత్యేక శకటం 20 మంది డూప్ లైవ్ నటీనటులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చిత్రోత్సవాల్లో కనువిందు చేసిందని వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అనంతరం రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ(ఫిల్మ్ డెవల ప్‌మెంట్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై చర్చించారు. అదేవిధంగా ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికపై మాట్లాడారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇకపై ప్రతి ఏటా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసు కోవాలని మంత్రి సూచించారు. ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాటక రంగంలో అత్యు త్తమ సేవలకు గుర్తింపుగా కళాకారులకు అందించే కందుకూరి ప్రతిష్టాత్మక, విశిష్ట అవార్డుల అంశం చర్చకు రాగా సంబంధిత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

## మంత్రి నాదెండ్లను కలిసిన కేరళ అధికారులు



అమరావతి (చైతన్యరథం): కేరళ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండీ జయకృష్ణ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం గురు వారం విజయవాడలోని కానూరు సివిల్ సప్లై భవన్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సం దర్భంగా రెండు రాష్ట్రాల మధ్య సివిల్ సప్లై వ్యవస్థలో కొన సాగుతున్న సంస్కరణలు, వినియోగదారుల సేవల మెరుగుదల, ధాన్యం కొనుగోలు విధానాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండీ ఢిల్లీ రా వు, కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు దేవుడు చంద్రబాబు

- ఇంద్ర ధనస్సు వరాలతో ఆనందం నింపారు
- గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల, గడుపూటి
- టీడీపీ కార్యాలయం దగ్గర భారీఎత్తున సంబరాలు



మంగళగిరి(చైతన్యరథం): దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏ ముఖ్యమంత్రి చేయని విధంగ దివ్యాంగుల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని.. అందుకు నిదర్శనమే నిన్న ప్రక టించిన ఇంద్ర ధనస్సు వరాలని ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల కార్పొరేషన్ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి అన్నా రు. గురువారం సీఎం చంద్రబాబు హామీలకు కృతజ్ఞతగా ర్యాలీ నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యాలయం వద్ద భారీ ఎత్తున సంబరాలు నిర్వహించి బాణాసంచా పేల్చారు. అనంతరం గోనుగుంట్ల మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో కార్పొరేష న్లు పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగుల ప్రతినిధిని నామినేట్ చేస్తామని చెప్పారు. తమ కళ్లలో ఆనందాన్ని నింపారు. ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ప్రకటించారు. ఇందుకు చంద్రబాబుకు ధన్యవాదాలు. ఆయన మా శక్తిని గ్రహిం చారు. గతంలో ఐదళ్లలో జగన్‌రెడ్డి తమను వేధించాడు. దివ్యాం గులకు రాయితీ రుణాలు గత ప్రభుత్వం ఇవ్వలేదు.. ఇప్పుడు చంద్రబాబు రూ.19 కోట్లు రాయితీతో కూడిన రుణాలు ఇస్తున్నారు. పారా ఒలింపిక్స్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 350 మందికి మెడల్స్ రావడం జరిగింది. వారికి శాప్ ద్వారా రూ.1.70 కోట్లు బహుమతిగా ఇవ్వడం చరిత్రలో లేదు. బహుళ అంతస్తులుగల ప్రభుత్వ గృహాలు టిడ్కో ఇళ్లు కిందనే దివ్యాంగులకు మంజూరు చేస్తామని చెప్పారు. వినికిడి లోపం ఉన్నవారికి గతంలో పది, ఇంటర్ వరకే చదువుకునే వెసులుబాటు ఉండేది..కానీ నేడు డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటు చేస్తామని చెప్పడం బధిరుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు.

**ప్రోత్సహిస్తే ఏదైనా సాధిస్తారని చంద్రబాబు నమ్మారు**

రాష్ట్రంలో ఉన్న ప్రజల్లో దివ్యంగులు కూడా ఈ సమాజానికి అవసరమని, వారిని ప్రోత్సహిస్తే ఏదైనా సాధిస్తారని చంద్రబాబు గ్రహించారు. అందుకే నిన్న అంధుల క్రికెట ర్లకు రూ.25 లక్షలు ప్రోత్సాహకం ఇచ్చారు. రాజధాని అమరావతిలో యాక్సిస్ ఉండే విధంగా భవనాలు నిర్మిస్తామన్నారు. ఇంద్ర ధనస్సు పేరుతో ఏడు వరాలు ప్రకటించడం అంటే మాకు కనిపించే దేవుడు చంద్ర బాబు. మంత్రి నారా లోకేష్ కూడా ప్రజా దర్బార్ కు వచ్చే దివ్యంగుల సమస్యలు విని వారికి కావాల్సిన స్కూటర్లు ఇతర సమస్యల ను పరిష్కరించారు వారం రోజుల పాటు చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేయాలని నిర్ణయించడం మాకు ఆనందంగా ఉంది. చంద్రబాబు అంటే ఒక విజన్. ఒక బ్రాండ్ అని తెలిపారు.

**రూ.6 వేలు చేసింది చంద్రబాబే**

గతంలో దివ్యాంగులకు రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను నేడు రూ.6 వేలు చేసింది చంద్రబాబే. చంద్రబాబు ప్రకటనతో రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులు పండుగ చేసుకుంటున్నారు. విశాఖలో దివ్యాంగుల క్రీడల కోసం 22 ఎకరాల్లో స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తున్నారు. మాటల్లో కాదు చేతల్లో చేసి చూపించే నాయకుడు చంద్రబాబు అని ప్రశంసించారు.

**1800 స్కూటర్లు ఇచ్చిన చరిత్ర టీడీపీది**

దివ్యాంగుల దినోత్సవం రోజు నుంచి మాకు పండుగ దినమని వయోవృద్ధుల కార్పొరేషన్ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి అన్నారు. చంద్రబాబు ప్రకటించిన ఇంద్రధనస్సు పథకాలు మాకు వరం. మా సమస్యలు గుర్తించి మాకు బస్సుల్లో ఉచిత రాయితీ ఇవ్వాలని ప్రకటించడం దివ్యాంగులు అంతా మద్దతు ఇస్తున్నారు. బాపట్లలో వినికిడి కళాశాలల్లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చంద్ర బాబు హామీ ఇవ్వడంపై దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నా రు. అన్ని జిల్లాల్లో దివ్యాంగ భవనాలు, అమరావతిలో స్టేట్ దివ్యాంగ భవనం ఏర్పాటుకు హామీ ఇచ్చారు చంద్రన్న ప్రభు త్వంలో దివ్యాంగులు సంతోషంగా ఉన్నారు. దివ్యాంగ విద్యార్థుల కోసం ల్యాప్‌టాప్‌లు, టచ్ ఫోన్లు కూటమి ప్రభుత్వం అందజేయ బోతోంది. వారంరోజుల పాటు కూటమి ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రచారం చేస్తామని తెలిపారు.

# గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి

**- జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు స్పష్టీకరణ**

**- ప్రాజెక్టు పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో పరిశీలన, సమీక్ష**



పోలవరం (చైతన్యరథం): ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టును ముందుగా నిర్ణయించిన గడువు 2027 డిసెంబరు కన్నా ముందుగానే, అదే ఏడాది జూలైలో జరిగే గోదావరి పుష్కరాల నాటికే పూర్తిచేయాలని అధికారులను, నిర్మాణ ఏజెన్సీలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులను, పురోగతిని ఆయన గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసే విధంగా అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు, నిర్మాణ ఏజెన్సీలు మరింత చురుగ్గా పనిచేయాలన్నారు. ఈ సమావేశానికి ముందు ప్రాజెక్టు పరిధిలోని గ్యాప్ -1 లో ప్రధాన డ్యామ్ రాక్ ఫిల్లింగ్ పనులు, గ్యాప్ -2 లో డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు, కుడి కాలువ అనుసంధానం పనుల్లో భాగంగా జంట సొరంగాల్లో జరుగుతున్న క్లిష్టమైన లైనింగ్ పనులను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన సమాధానాలకు..గడువు మేరకు జరుగుతున్న పనులపై పూర్తి సంతృప్తి చెందారు. వారిని మనస్ఫూర్తిగా అభినందించి 2027 డిసెంబరు కంటే ముందుగా పుష్కరాలకు పూర్తి చేస్తే ఒక చరిత్ర సృష్టించిన వాళ్ళమవుతామని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ డయాఫ్రం వాల్ నిర్మాణం 950 మీటర్ల మేర, 75 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. 2014-2019 హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిన 72 శాతం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 17 నెలల కాలంలో పూర్తి చేసిన 12 శాతం పనులు కలుపుకొని పోలవరం ప్రాజెక్ట్ పనులు 88 శాతం పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. పోలవరం పనులు జగన్ 5 ఏళ్లలో 2 శాతం చేస్తే, కూటమి ప్రభుత్వంలో మొదటి ఏడాదిలోనే 12 శాతం చేసినట్లు ఆయన చెప్పారు. క్లిష్టమైన టన్నెల్స్ లైనింగ్‌తో ఉన్న రైట్ కనెక్టివిటీస్ 82 శాతం, లెఫ్ట్ కనెక్టివిటీస్ 62 శాతం పనులు పూర్తి చేశామన్నారు. బట్రస్ డ్యాం పూర్తి చేసి, వర్షా కాలంలో కూడా ప్రాజెక్టు పనులు ఆగకుండా వేగవంతం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం 18 నెలలు శ్రమించి నిర్మించిన డయాఫ్రం వాల్ ను జగన్ ధ్వంసం చేస్తే, నేడు రూ.900 కోట్లు ఖర్చు పెట్టి వచ్చే ఫిబ్రవరి కల్లా కొత్త డయాఫ్రం వాల్‌ను పూర్తి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

పోలవరం ప్రాజెక్టు చరిత్రలో ఒక్క ఏడాదిలోనే నిర్వాసితులకు రూ.2వేల కోట్లు ఇచ్చి వారికి అండగా నిలబడిన ఘనత కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రూ.600 కోట్లతో ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తిచేసి 2026 సీజన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలిస్తామని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో ఇరిగేషన్ మంత్రులు, ముఖ్యమంత్రి జగన్ సైతం, పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో కూడా చెప్పలేమని చేతులెత్తేసిన చేతకానితనాన్ని మంత్రి నిమ్మల ఈ సందర్భంగా గుర్తు చేసి ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో విధ్వంసమైన పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏ రకంగా తిరిగి పరుగులు పెట్టిస్తున్నారో కళ్లకు కట్టినట్లు వివరించారు. ప్రాజెక్ట్‌లో ప్రధాన విభాగాల పనులు ఒకదాని తర్వాత ఒకటి కాకుండా సమాంతరంగా చేయటం, సమయం ఆదా చేయడం, సమర్థంగా చేయడం తమ ప్రభుత్వ ప్రత్యేకతగా రామానాయుడు స్పష్టం చేశారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కూడా 2026 డిసెంబరు నాటికి పూర్తి పరిహారం చెల్లించడం, కాలనీలు నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుని వడివడిగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు.

అలాగే పోలవరం ప్రాజెక్టు ఆధారంగా నిర్మిస్తున్న హైడల్ పవర్ ప్రాజెక్ట్ పనులు కూడా ప్రాజెక్టుతో పాటు పూర్తి చేస్తామని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం చారిత్రక ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఎంతో సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి, అనునిత్యం వెన్నంటి ఉండి దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మంత్రి రామానాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్ట్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం ప్రాజెక్ట్ పనుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణ, పునరావాసంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ వి. అభిషేక్, ఏలూరు జాయింట్ కలెక్టర్ ఎం. అభిషేక్ గౌడ, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, ఈఎన్‌సి నరసింహా మూర్తి, మేఘా ఇంజనీరింగ్ సిఓఓ అంగర సతీష్ బాబు, ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ గంగాధర్, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## టెండర్ డాక్యుమెంట్ చదివి కనువిప్పు తెచ్చుకో

**- వైద్యశాఖపై అబద్ధాలు దిగజారుడుతనం**

**- మీ పాలన మొత్తం స్కామ్‌లమయం**

**- అందుకే అన్నీ మీకు అలాగే కనబడతాయి**

**- జగన్‌పై వైద్య మంత్రి సత్యకుమార్ ధ్వజం**



అమరావతి(చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి గురువారం పత్రికా సమావేశంలో ఆరోగ్య రంగానికి సంబంధించి చేసిన అసత్య వ్యాఖ్యలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా ఆయన చేసిన నిర్వాకాలతో ఊహించని విధంగా ప్రజా తిరస్కారానికి గురై రాజకీయ సమాధికి అత్యంత చేరువగా ఉన్న జగన్‌రెడ్డి నిరంతర అసత్యపు ప్రచారాలతో ఉనికిని కాపాడుకోవడానికి నానాపాట్లు పడుతున్నా రని మండిపడ్డారు. ఆరోగ్య రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై జగన్ వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. పీపీపీ విధానంలో ప్రైవేటు భాగస్వాములు నిబంధనల మేరకు ఆసుపత్రులు నిర్మించేదాక ఆయా వైద్య కళాశాలలకు సంబంధించిన ప్రస్తుత ప్రభుత్వ అనుబంధ ఆసుపత్రుల సిబ్బందికి ప్రభుత్వమే వేతనాలు చెల్లించటంపై జగన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా దుయ్య బట్టారు. ఆసుపత్రులు పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు పని ప్రారంభించే దాకా ప్రజాసుపత్రులుగానే సేవలందిస్తాయని, పీపీపీ కళాశాలలకు ఉపయోగపడవని, సిబ్బందికి ప్రభుత్వమే వేతనాలు చెల్లిస్తే అది ఎలా స్కాం అవుతుందని మంత్రి నిలదీశారు. జగన్‌రెడ్డి బతుకంతా స్కామ్‌ల మయం.. రోజు కొక స్కామ్‌గా పాలించిన మీకు ప్రతి విషయంలోనూ అవే కనబడటం సహజమని ఎద్దేవా చేశారు. పేదలకు స్థలాలు, మద్యం సరఫరా, రేషన్ బియ్యం అక్రమ తరలింపులతో వేలాది కోట్లు దోచుకుని పేదలకు పంగనా మాలు పెట్టిన మీరు..కూటమి ప్రభుత్వంపై ప్రజల సానుకూల వైఖరిని తట్టుకోలేక నిత్యం అవాకులు, చవాకులు ద్వారా మభ్య పెట్టాలని చూస్తున్నారని, ఆ ప్రయత్నాలు విఫలం అవుతాయని వివరించారు. నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఫీజులను రూ.12 లక్షల నుంచి రూ.20 లక్షలు దాక పెంచిన జగన్‌రెడ్డికి పీపీపీ వ్యతిరేక కార్యక్రమాల్లో ప్రజల మద్దతు కరువు అవడంతో ఆయన బెంబెలెత్తిపోయి నైరాశ్యంతో దిగజారుడు వ్యాఖ్యలు చేస్తు న్నారని మండిపడ్డారు. మీరు పెట్టి వెళ్లిన రూ.2,400 కోట్ల ఆరోగ్య శ్రీ బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించటం వాస్తవం కాదా అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు నెట్వర్క్ ఆసుపత్రులకు రూ.4,500 కోట్లు చెల్లిస్తే అబద్ధాల రెడ్డి కేవలం రూ.1,800 కోట్లు మాత్రమే ఇచ్చింది అతనటం హాస్యాస్పదమని అన్నారు. టెండర్ డాక్యుమెంట్ చదువుకో స్కామ్ రెడ్డి..108, 104 సేవలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన టెండర్ డాక్యు మెంట్‌లో బిడ్డర్ల కనీస నెట్‌వర్త్ రూ.100 కోట్లు ఉండాలని స్పష్టం చేశామని, ఆ మేరకే టెండరుపై నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. రూ.5 కోట్ల నెట్ వర్త్ కూడా లేని సంస్థకు కాంట్రా క్టు ఇచ్చారని జగన్‌రెడ్డి అనటం ఆయన ఏ మేరకు నిస్సిగ్గుగా అబద్ధాలు ఆడగలరో అర్థమవుతుందని ధ్వజమెత్తారు. స్కాంల రెడ్డిగా పేరుగాంచిన ఆయన టెండర్ డాక్యుమెంట్ చదువుకుని కనువిప్పు తెచ్చుకోవాలని సూచించారు. ఐదేళ్ల పాలనా కాలంలో వైద్య రంగాన్ని అతలాకుతలం చేసిన మీరు.. రాష్ట్ర ప్రజల ఆరోగ్య వివరాలను డిజిటల్ విధానంలో క్రోడీకరించడానికి సంజీవని పథకం తెస్తే విమర్శించటం మీ అజ్ఞానం, అవగాహనా రాహి త్యాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. తన రాజకీయ నైరాశ్యం, దివాళా కోరు విధానాలను మార్చుకోకుంటే జగన్ రాజకీయ సమాధి అనుకున్న దానికంటే ముందుగానే నిజమవుతుందని స్పష్టం చేశారు.

## జగన్ మాయమాటలకు రైతులు మోసపోరు

**- మరోసారి అబద్ధాలు వల్లెవేసిన జగన్**

**- రైతులకు ఉచితంగా 50 వేల టార్పాలిన్లు**

**- ధాన్యం అమ్మిన నాలుగు గంటల్లో రైతుల ఖాతాల్లోకి నగదు జమ**

**- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్**



విజయవాడ (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో రైతులను నిండా ముంచేసిన జగన్ నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ధ్వజమెత్తారు. విజయవాడ రూరల్ కానూరులో గురువారం పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో ఇదే రోజుకు 5 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వ హయాంలో ఇదే రోజు వరకు 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల 48 వేల మంది రైతుల నుండి కొనుగోలు చేయడం ఒక రికార్డు అని తెలిపారు. జగన్ రైతులను దగా మోసం చేసారని, రైతు గురించి మాట్లాడే కనీస అర్హత ఆయనకు లేదన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో విమర్శించే ముందు..గతంలో మనం ఏమి చేశాం.. ఎందుకు మాట్లాడుతున్నామనే కనీస ఇంగిత జ్ఞానం ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహిస్తుంటే, జగన్ హయాంలో దళారులను ప్రోత్సహించి కొనుగోళ్లు జరిపి వారికి అనుకూలమైన రైసు మిల్లులకు తరలించారన్నారు. రైతులను నిండా ముంచి.. వారిని నిలువునా దోచుకున్న చరిత్ర జగన్ ది కాదా అని ప్రశ్నించారు.

ఇప్పుడు రైతుల మీద మొసలి కన్నీరు కారుస్తూ వారిని మాయ చేస్తున్నారన్నారు. జగన్ హయాంలో 75 కిలోల ధాన్యం బస్తా ధరను ఐదేళ్ల కాలంలో నామ మాత్రంగా పెంచితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 1,792 మద్దతు ధర కల్పించామన్నారు. రవాణా, గోనె సంచులు, ధర, మిల్లుల విషయంలో రైతులకు నష్టం కలిగిచింది వైసీపీ ప్రభుత్వమే అన్నారు. దళారులను ప్రోత్సహించి, ఆ వ్యవస్థను తీసుకొచ్చిన చరిత్ర జగన్‌దే అని, కావాలనే కొరత సృష్టించి రైతులను నట్టేట ముంచింది మీరు కాదా అని ప్రశ్నించారు. ర్యాండమ్ విధానం తీసుకు వచ్చి వారికి ఇష్టం వచ్చిన రైసు మిల్లులకు ధాన్యం పంపారన్నారు. అలాంటి జగన్ నేడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. జగన్ హయాంలో ధాన్యం కొనుగోలు చేసి రూ. 1,674 కోట్లు రైతులకు బకాయిలు చెల్లించకుండా వదిలి వెళ్లితే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రైతుల్లో భరోసా కల్పించి, ఆ బకాయిలు చెల్లించారన్నారు. తుపానులు వచ్చిన తర్వాత చాలా రోజులకు తాపీగా రైతులను పరామర్శించేందుకు వచ్చి కనీసం పొలంలో దిగకుండా..ఎర్ర తివాచీ వేయించుకుని, స్టేజీ కట్టించుకుని మాట్లాడిన చరిత్ర జగన్ కాదా అని ఎద్దేవా చేశారు. రైతు గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందన్నారు.

### ఉచితంగా టార్పాలిన్లు

తమ ప్రభుత్వం గోనె సంచులను అందుబాటులో ఉంచుతూ, టార్పాలిన్ పట్టాలను ఉచితంగా అందిస్తోందన్నారు. వర్షంపై ముందస్తు అంచనాలకు అనుగుణంగా రెట్టింపు టార్పాలిన్‌లను రైతులకు ఉచితంగా అందించాం. ప్రతి రైతు సహాయక కేంద్రంలోనూ 30 టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాం. రైతులకు యాభై వేల టార్పాలిన్లు ఇవ్వడం అనేది ఒక చరిత్ర. రైతుల్లో భరోసా కల్పించి.. నమ్మకం తీసుకువచ్చాం కాబట్టే.. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాను రైతులు గుర్తిస్తున్నారు. జగన్ హయాంలో ధాన్యం కొనుగోలు చేసిన డబ్బులు ఇవ్వడానికి 9 నెలలు బ్యాంకుల చుట్టూ తిప్పితే కూటమి ప్రభుత్వం ధాన్యం అమ్మిన నాలుగు గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ. 3,350 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమచేశాం. పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి, అర్హత జగన్‌కు లేవు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని పవన్ క్షేత్రస్థాయిలో పర్యటనలు చేశారన్నారు. తుపాన్ల సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారు.. ఏ ప్యాలెస్‌లో పడుకున్నారో చెప్పాలని మంత్రి నాదెండ్ల సవాల్ చేశారు.

### ప్రజలు అర్థం చేసుకోవాలి

దీపం పథకం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు. ఎన్నికల్లో మేము ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మూడు విడతల్లో అర్హత ఉన్న వారికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించాం. మొదటి ఏడాది దీపం- 2 పథకం కింద 2,85,93,721 మంది లబ్ధి పొందారు. మొదటి విడతలో 97 లక్షల 36వేలు, రెండో విడతలో 93 లక్షల 83 వేలు, మూడో విడతలో 94 లక్షల 73 వేల మందికి ఉచిత సిలిండర్లు అందించాం. రూ. 2,406 కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని అమలు చేస్తే, లెక్కలు చూడకుండా కేవలం మీడియా సమావేశాలు పెట్టి ఏదో మాట్లాడం జగన్‌కు అలవాటుగా మారింది. ప్రజలకు దూరంగా ప్యాలెస్ లో ఉంటూ ప్రజలను మభ్య పెట్టేలా అబద్ధాల ప్రచారం చేయటం దారుణం. ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి. వైసీపీ పాలనలో రైతులను ఏ విధంగా మోసం చేశారో మరిచిపోకూడదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని వక్రీకరించి ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారు. జగన్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని రైతులను, ప్రజలను మంత్రి నాదెండ్ల కోరారు.

# డీడీవో కార్యాలయాలతో సరికొత్త అధ్యాయం

- గ్రామ స్వరాజ్య స్థాపనే ప్రభుత్వ సంకల్పం
- పంచాయతీరాజ్ శాఖలో సంస్కరణలకు శ్రీకారం
- ఆర్డీవో హెూదాలో డివిజినల్ డెవలప్‌మెంట్ అధికారులు
- సుమారు 10 వేల మందికి పదోన్నతులు కల్పించాం
- ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

చిత్తూరు(చైతన్యరథం): గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని, అందులో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి డివిజన్ స్థాయిలో డివిజినల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ తెలిపారు. గురువారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి చిత్తూరు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డివిజినల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వి.ఆర్.కృష్ణతేజ మైలవరపు, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు, తిరుపతి, కోడూరు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, కె.మురళిమోహన్, ఆరణి శ్రీనివాసులు, ఆరవ శ్రీధర్, నగర మేయర్ అముద, చూడ చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, ఇతర ప్రజా పతి నిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పవన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలలో పలు సంస్కరణలు తీసుకు వచ్చిందన్నారు. 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో డీడీవో కార్యాలయాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యాలయాల్లో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి డీడీవో, డీఎల్‌పీవో, ఏపీడీ, డ్వామా ఇతర అధికారులు సేవలందించనున్నట్లు తెలిపారు. డివిజినల్ డెవలప్‌మెంట్ కార్యాలయాల ఏర్పాటుతో ప్రతి పంచా యతీ స్వయం ప్రతిపత్తి కలిగి



స్వతంత్రంగా వ్యవహరిస్తూ ప్రజల అవసరాలను తీర్చగలమని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలను సమీకృతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేయవచ్చున్నారు. గతంలో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖలలో పనిచేస్తున్న అధికారుల పదోన్నతులకు సంబం ధించి అనేక సమస్యలు ఉండేవని, గ్రూప్ 1 ద్వారా ఎంపీడీవో లుగా నియమితులైన వారు కూడా 22 ఏళ్ల వరకు పదోన్నతి లేకపోవడం, సీనియార్టీ సమస్యల కారణంగా పదోన్నతులు లేకుండా ఇబ్బందులు పడేవారన్నారు. వీటిని పరిష్కరించి సుమారు 10 వేల మందికి పైగా పదోన్నతులు కల్పించామన్నారు. జిల్లా పరిషత్ విభాగాన్ని, జిల్లా పంచాయతీ విభాగాన్ని ఏకీకృతం చేశామన్నారు. అలాగే డీపీవో స్థాయి అధికారిని డిప్యూటీ డైరెక్టర్‌గా పెంచామన్నా రు. గ్రామ స్థాయిలో 7,244 క్లస్టర్‌లను రద్దు చేసి 13,350 గ్రామ పంచాయతీలను స్వయం పాలన సంస్థలుగా మార్చి, ప్రతి పంచాయతీకి ఒక పంచాయతీ సెక్రటరీని నియమించామన్నారు. 10 వేలు జనాభా దాటిన గ్రామ పంచాయతీలకు ఒక గెజిటెడ్ ఆఫీసర్‌ను పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారిగా నియమించా మని వివరించారు. ప్రస్తుతం ఉన్న 5 గ్రేడ్ల పంచాయతీ సెక్రట రీలను మూడు గ్రేడ్‌లుగా చేస్తూ వారి పేరును పంచాయతీ అభివృద్ధి అధికారిగా మార్చినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టం చేయడానికి ఒక ప్రత్యేక ఐటీ వింగ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ విధా నంలో శ్రీకాకుళం నుంచి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చె న్నాయుడు, తెనాలి నుంచి పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పెనుగొండ నుంచి మంత్రి సవిత పాల్గొన్నారు.

# లోక్‌భవన్, ఇతర సముదాయాలకు రూ.163 కోట్లు

- త్వరలోనే నిర్మాణానికి టెండర్లు పిలుస్తాం
- శరవేగంగా అమరావతి నిర్మాణ పనులు
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి(చైతన్యరథం): గవర్నర్ బంగళా లోక్ భవన్, ఇతర సముదాయాల నిర్మాణానికి రూ.169 కోట్లు కేటాయించడం జరిగిందని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ 55వ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి సచి వాలయంలోని ప్రచార విభాగంలో గురువారం మీడియా సమావే శంలో వెల్లడించారు. లోక్ భవన్, ఇతర భవన సముదాయాలతో పాటు జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణాలకు రూ.163 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లభించిందని, ఎస్టిమేషన్లు వేసి త్వరలో టెండర్లు పిలవనున్నామని వివరించారు. 2024-2025 వార్షిక నివేదిక సమర్పణకు కూడా అనుమతి లభించిందన్నారు. ఇక అమరావతి నగర నిర్మాణానికి నాబార్డ్ ద్వారా రూ.7380.70 కోట్లు రుణం పొందడానికి అనుమతి పొందటం జరిగిందన్నారు. రూ.532 కోట్లతో సీడ్ యాక్సిస్ రోడ్‌ను నేషనల్ హైవే 16కి కలపడానికి టెండర్ ప్యాకేజీకి అప్రూవల్ ఫర్ అవార్డ్‌ను అథారిటీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అమరావతి ప్రాంతంలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వేట్రాక్ తదిత రాల నిర్మాణాలకు ల్యాండ్ పూలింగ్ ద్వారా 16,666 ఎకరాలు సేకరించనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంత రైతులతో ముఖాముఖి మాట్లాడటం జరిగిందని, భూములు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేయడం అభినందనీయమన్నారు. రైతులతో మరిన్ని సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతామన్నారు. గతంలో రైతులకు అందించిన ప్యాకే జీ లాగే..ఇప్పుడు కూడా రైతులకు 10 సంవత్సరాలు ప్యాకేజీ అందిస్తామని హామీ ఇచ్చారు. సీడ్ యాక్సెస్ రోడ్ మొదట మం గళగిరి రోడ్‌కు జనవరి నెలాఖరు లోపు అనుసంధానం చేయను న్నామని, ఆ తర్వాత నేషనల్ హైవే 16కు అనుసంధానం చేయ నున్నామని వివరించారు. అనంతరం కరకట్ట రోడ్డును నాలుగు లేన్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్ నిర్మా ణంలో అవసరమైన చోట స్టీల్ బ్రిడ్జిల నిర్మాణం, ఫ్లైఓవర్ల నిర్మాణా లు చేపట్టనున్నామని వివరించారు. అమరావతి రాజధాని ప్రాం తంలో ఇప్పటికే 15 అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రాథమి క ఆరోగ్య కేంద్రాల భవనాలు నిర్మాణం పూర్తి అయ్యాయని, ఈ డిసెంబర్ నెలాఖరులోపు ప్రారంభానికి సిద్ధం అవుతాయని వివ రించారు. ఇక మార్చి నెలాఖరులోపు అధికారుల భవన సముదా యాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అమరా వతి రాజధాని ప్రాంతంలో 1500 కిలోమీటర్ల ఎల్పీఎస్ రోడ్లు ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.



# రాయచోటిలో డీడీవో కార్యాలయం

**- ప్రారంభించిన మంత్రి మండిపల్లి**

రాయచోటి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాయచోటి రూరల్‌లో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శకం గా కూటమి ప్రభుత్వం అమలుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిలో భాగంగా 77 డీడీవో కార్యాలయాలు ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్చువల్ విధానంలో కొత్త డీడీఓ కార్యాలయాలను పవన్‌కళ్యాణ్ ప్రారంభించినట్లు చెప్పారు.

# జగన్‌రెడ్డి తనకు క్షమాపణలు చెప్పాలి

- ప్రెస్‌మీట్‌లో ఆయన చెప్పినవన్నీ అబద్ధాలే
- పరకామణి కేసుపై మాట్లాడితే మీకేంటి బాధ
- దర్యాప్తు జరుగుతుంటే కంగారు ఎందుకు
- కోర్టులో నిజానిజాలు తేలుతాయి..భయమెందుకు
- ఏకవచనంతో పేరు పెట్టి మాట్లాడతావా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ప్రెస్ మీట్‌లో తనపై చేసిన వ్యాఖ్యలకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఘాటుగా స్పందించారు. తాను టెన్త్, ఇంటర్, డిగ్రీలో ఫస్ట్ వచ్చానని ప్రగల్భాలు పలికే జగన్ ఏ స్కూల్లో, కాలేజీలో చదివాడో మాత్రం ఎవరికీ చెప్పడం లేదని విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఐదేళ్లు పనిచేసిన తర్వాత ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష హెూదాకు కూడా నోచుకోకుండా కేవలం 11 సీట్లకు పరిమితం కావడం ఆయన వైఫల్యానికి నిద ర్శనమన్నారు. తాను చదువుకోలేదని జగన్ చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ చదువుకోనివాడు మాత్రమే నా మాటలను అర్థం చేసుకోలేక అవగాహన లేకుండా మాట్లాడుతారు. చదువుకున్న వాడు అయితే నా మాటల్లో తప్పు లేదని ఒప్పుకుంటాడు. పరకా మణి కేసులో ఎవరో జడ్జి ఇన్వాల్వ్ అయ్యారు.. జడ్జిపై ఒత్తిడి తెచ్చిన మరో జడ్జి ఎవరో విచారించమని సీఐడీ చీఫ్‌ను కోరితే తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇంత పెద్ద కేసును లోక్ అదాల త్‌లోకి తీసుకోవడమే ఆ జడ్జి చేసిన తప్పు అని, ఆయన్ను ఇప్ప టికే హైకోర్టు కోర్టు వ్యవహారాల నుంచి తప్పించిందని గుర్తు చేశారు. ఈ కేసును రాజీ చేసిన న్యాయమూర్తిపై ఒత్తిడి వచ్చిం దని తిరుపతి ప్రజలు అంటున్నారు. దానిపై దర్యాప్తు చేయమ న్నాను. ఇందులో చంద్రబాబుకు,తనకూ సంబంధం ఏముంది. జగన్ అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారు.. పరకామణి కేసులో తప్పు లేకపోతే హైకోర్టు సీఐడీ విచారణకు ఎందుకు ఆదేశించిందని ప్రశ్నించారు. మీ తండ్రి వయస్సున్న నన్ను ఏకవచనంతో 'వర్ల రామయ్య' అని మాట్లాడతావా? అంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. "పెద్దల గురించి ఎలా మాట్లాడాలో మీ తల్లిదండ్రులు చెప్పలేదా? తనను తప్పుగా మాట్లాడినందుకు.. ఏకవచనంతో సంబోధించినందుకు క్షమాపణ చెప్పాలని కోరారు.

**మిమ్మల్ని సీఎంను చేసి ప్రజలు తప్పు చేశారు**

దొంగిలించిన డబ్బును స్వామివారికి తిరిగి ఇచ్చేయడం గొప్పకార్యం అని జగన్ అనడంపై మండిపడ్డారు. రూ.14.5 కోట్లు విలువైన దొంగతనం ద్వారా దక్కించుకున్న ఆస్తులు రవికుమార్ అనే దొంగ తిరిగి ఇస్తే అది గొప్పకార్యం అం టున్నావు. నీలాంటి వాడిని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర ప్రజలు ఎంత తప్పు చేశారో అని ఆశ్చర్యమేసింది. అంటే పరకామణిలో డబ్బులు కొట్టేయొచ్చా? దొంగ ఆస్తులు మీ పార్టీ వాళ్లు కొట్టేసి స్వామివారికి గిఫ్ట్‌గా ఇప్పించారు. పరకామణి చోరీ కేసు దర్యా ప్తు వేగవంతం కావడంతో జగన్‌రెడ్డి ఎందుకు కలవరపడుతు న్నారని ప్రశ్నించారు. ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిని సీఐడీ విచారిస్తున్న నేపథ్యంలో జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పరకామణి కేసు లోతుగా దర్యాప్తు జరిగితే తమ పార్టీ నాయకులకు ఇబ్బందులు తప్పవనే భయం తోనే జగన్ కంగారు పడుతూ దర్యాప్తును రాజకీయం చేస్తున్నా రని ఆరోపించారు. ఈ దర్యాప్తు హైకోర్టు ఆదేశాల మేరకు నిష్పక్షపాతంగా జరగాలని డిమాండ్ చేశారు. తిరుపతి కల్తీ లడ్డు కేసులో ఐఏఎస్ అధికారి కృష్ణయ్యపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కల్తీ లడ్డు కేసు సుప్రీంకోర్టు వేసింది. గోపినాథ్ జెట్టిని చంద్రబాబు, కృష్ణయ్య గానీ నియమించలేదు. ఆయన కేవలం సిట్‌లో ఒక సభ్యుడు మాత్రమే. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా కృష్ణయ్య నియామకం చట్టబద్ధంగా, పారదర్శకంగా జరిగింది.. దీనిపై జగన్‌రెడ్డి మాట్లాడటం ఆయనను అవమానిం చడమే అవుతుందని ఖండించారు. బలహీన వర్గానికి చెందిన కృష్ణయ్యను కించపరచవద్దని అన్నారు. ఆయనకు పర్యావరణ అంశాలపై అపారమైన జ్ఞానం ఉందని తెలిపారు. ఆయనకు కూడా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మూడుగంటల ఈ ప్రెస్‌మీట్‌లో జగన్ చెప్పినవన్నీ అబద్ధాలేనని ఈ దర్యాప్తు ఇంతటితో ఆగిపోదని, రేపు కోర్టులో వాస్తవాలు బయటపడతాయని స్పష్టం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిని స్వాగతించలేకపోతున్నారా?

- ఐదేళ్లు భ్రష్టు పట్టించి నేడు నీతి వాక్యాలా
- మంచి చేస్తుంటే విషప్రచారం సిగ్గుచేటు
- ప్రెస్‌మీట్‌తో మీరు సాధించిందేంటి?
- జగన్‌రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): నాలుగు గోడల మధ్య మూడు గం టల ప్రెస్‌మీట్ పెట్టి జగన్‌రెడ్డి సాధించిందేంటి? అని మంత్రి కొల్లు రవీంద్ర సూటిగా ప్రశ్నించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన జగన్‌రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి భ్రష్టు పట్టించాడు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం సంక్షేమం-అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది. ప్రజలందరూ ఆనందంగా ఉంటే జగ న్‌రెడ్డి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. పిన్నెల్లి వంటి ఒక నరరూప రాక్షసుడిని దేవతామూర్తిగా చూపించాలని చూస్తున్నారా? జోగి రమేశ్ లాంటి వ్యక్తులను అద్భుతమైన వ్యక్తు లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారా? పరకామణి కేసులో వెంకటేశ్వర స్వామి హుండీలో నుంచి డబ్బులు కొట్టేసిన వారిని వెనుకేసుకొచ్చి భక్తుల మనోభావాలను దెబ్బ కొట్టే విధంగా ప్రయత్నం చేస్తున్నారా? ప్రశ్నించారు. సమాజాన్ని సర్వనాశనం చేస్తున్న వ్యక్తులను వెనకేసుకొస్తూ అసత్య ప్రచారాలు చేస్తున్న జగ న్‌రెడ్డి నైజాన్ని ప్రజలు గమనించాలని కోరారు. పరిశ్రమలు తెస్తూ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు అహర్నిశలు శ్రమి స్తుంటే.. నీలి మీడియా వేదికగా జగన్‌రెడ్డి విషప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. సూపర్‌సిక్స్ హామీలు చాలా పకడ్బందీగా అమలు చేస్తున్నాం. 64 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. మరే రాష్ట్రం కూడా ఈ విధంగా చేయట్లేదు. ఏడాదికి సుమారు రూ.33 వేల కోట్లు పింఛన్ పంపిణీ కోసం ఖర్చు చేస్తున్నాం. తల్లికి వంద నం పథకానికి 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.15 వేల చొప్పున రూ.10 వేల కోట్లు ఖర్చు చేశాం. ఈ 18 నెలల కాలంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ వస్తుంది. ఇటీవలే అన్నదాత సుఖీభవ రెండో విడత డబ్బులు కూడా జమ చేశాం. ఈ పథకం కోసం దాదాపుగా రూ.6310 కోట్లు ఖర్చు చేసింది కూట మి ప్రభుత్వం. దీపం-2 పథకం ద్వారా దాదాపుగా రెండున్నర కోట్లకుపైగా గ్యాస్ సిలిండర్లను మహిళలకు ఉచితం అందజేశాం. దాదాపు రూ. 2104 కోట్లు ఈ పథకం కోసం ఖర్చు చేశాం. ఈ విధంగా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముం దుకు వెళ్తున్నాం. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. వీటన్నింటినీ స్వాగతిం చలేక పోతున్నారా? అని ప్రశ్నించారు. డీఎస్సీ నిర్వహించి 16,397 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం. ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా దగా చేసిన మీకు మాట్లాడే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. మత్స్యకార సేవలో రూ.259 కోట్లు ప్రతి మత్స్యకా రుడికి వేట నిషేధ భృతి కింది రూ.20 వేలు అందజేశాం. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్నదాతలను అసలు పట్టించుకున్నారా? ఈ రోజు వారి గురించి మాట్లాడే అర్హత నీకు ఉందా? ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు వేస్తున్నాం. తుఫాన్ కారణంగా నష్టం వస్తే హెక్టార్‌కు మీరు రూ.15 వేలు ఇస్తే.. కూటమి ప్రభుత్వం రూ.25 వేలు అందజేసింది. ఇవన్నీ ప్యాలెస్‌లలో కూర్చుంటే కనిపించవు.. ప్రజల మధ్యలో ఉంటేనే తెలుస్తుందని హితవుపలికారు. రాష్ట్రంలో మద్యాన్ని అదాయ వనరుగా మార్చుకుని దాదాపు రూ.3500 కోట్లు అవినీతి చేసిన మీరు మద్యం గురించి మాట్లాడుతూ ఉంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. మీరు అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేసిన ప్రతి కుట్ర బయటకు వస్తుంది. ఎవరు ఎన్ని పన్నాగాలు పన్నిన కూటమి ప్రభుత్వం మాత్రం చాలా సీరియస్ గా ఉంది. బాధ్యుల మీద చాలా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తిరు మల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం కల్తీ చేయడంలో మీరు, మీ బంధువులు చేసిన అక్రమాలు అన్నీ బయటకు వస్తున్నాయి. ఇవన్నీ కూడా డైవర్ట్ చేయటం కోసం, ప్రజలను మభ్యపెట్టడం కోసమే ఈ విషప్రచారానికి తెరలేపారని ధ్వజమెత్తారు.

# పరిష్కార వేదికలుగా డీడీవో కార్యాలయాలు

- పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఆత్మకూరులో కార్యాలయం ప్రారంభం



ఆత్మకూరు(చైతన్యరథం): రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ను బలోపేతం చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభతరం చేయడమే లక్ష్యంగా డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీఓ) కార్యాలయాలను ప్రభుత్వం ప్రారంభించిందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. గురువారం చిత్తూరు నుంచి వర్చువల్‌గా రాష్ట్రంలోని 77 డీడీవో కార్యాలయాలను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రారంభించగా, ఆత్మకూరు నుంచి మంత్రి పాల్గొన్నారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డీడీవో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం వర్చువల్‌గా పవన్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలి పారు. రాష్ట్రవ్యాప్తంగా డీడీవో కార్యాలయాలకు శాశ్వత భవనా లు ఏర్పాటు చేసేలా ఒకే తరహా డిజైన్లతో భవనాలు రూపొం దించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ డీడీవో కార్యాలయాల ఏర్పాటుతో గ్రామాల్లో రహదారులు, తాగునీరు, వైద్యం, విద్యారంగం పరంగా మె రుగైన కనీస వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతమవుతా యన్నారు. మండలాల సమస్యలకు డీడీవో కార్యాలయం పరి ష్కార వేదిక కానుందన్నారు. కార్యాలయాల ఏర్పాటుతో ఎప్పటి నుంచో ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు పదో న్నతులు లభించడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తు న్నారని చెప్పారు. ఆత్మకూరులో తాత్కాలికంగా ప్రభుత్వ భవనం లో డీడీవో కార్యాలయాన్ని 11 లక్షలు వ్యయంతో ఫర్నిచర్, ఇతర సామగ్రి సమకూర్చి ఏర్పాటు చేశామని, త్వరలోనే సొంత భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని చెప్పారు. తమ ప్రభు త్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆత్మకూరు నియోజక వర్గంలో 50 కోట్ల 48 లక్షలతో 719 పనులు మంజూరు కాగా, కొన్ని పనులు పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. ఉపాధి హామీ నిధులతో 562 సిమెంట్ రోడ్లకు 34 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. ఇతర నిధుల ద్వారా 9 కోట్లతో 156 పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు. ప్రతి మం డలానికి కూడా అదనంగా మరో మూడు కోట్లను రహదారుల నిర్మాణానికి మంజూరు చేయాలని డిప్యూటీ సీఎంను కోరగా సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. 27 కోట్లతో గ్రామా లను అనుసంధానం చేస్తూ ఏడు తారు రోడ్లు మంజూరైనట్లు మంత్రి చెప్పారు. వీర్ల గుడిపాడు గ్రామానికి రాకపోకలు కల్పించేందుకు బీరా పేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 25 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి రమణయ్య, రెవెన్యూ డివిజన్ అధికారి పావని, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

## రెండో రోజు ఉద్భవ్-2025లో

# మెరిసిన గిరిజన చిన్నారులు

- క్విజ్, మిమిక్రీ, శ్లోకాలు, నృత్య, సంగీత పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు
- 49 ఈవెంట్లలో ఇప్పటివరకు 29 ఈవెంట్లు పూర్తి
- శాస్త్రీయ సంగీతం, ఆశుకవిత్వం విభాగాలలో ఏపీకి పసిడి
- దేశభక్తి గ్రూప్ సాంగ్ విభాగంలో రెండో స్థానం
- 22 పతకాలతో తొలి స్థానంలో ఒడిశా, 20 పతకాలతో రెండో స్థానంలో తెలంగాణ
- 11 పతకాలతో ఐదో స్థానంలో ఆతిథ్య ఆంధ్రప్రదేశ్





అమరావతి (చైతన్యరథం): గిరిజన విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఉద్భవ్-2025 సాంస్కృతిక ఉత్సవాలలో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు.ఉత్సవాల వేదిక కేఎల్ యూనివర్సిటీలో చిన్నారులు ప్రదర్శనలతో సందడి వాతావరణం నెలకొంది. తొలి రోజు నిర్వహించిన పోటీల ఫలితాలలో త్రిపుర, సిక్కిం, ఏపీ, ఒడిశా రాష్ట్రాల హవా సాగింది. రెండో రోజు నిర్వహించిన క్విజ్, మిమిక్రీ, శ్లోకాలు, నృత్య, సంగీత పోటీల్లోనూ విద్యార్థులు మెరిశారు. రెండో రోజు గురువారం మొత్తం 22 విభాగాలలో ఈఎంఆర్ఎస్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పోటీలు నిర్వహించారు. ఇప్పటికే పలు విభాగాలకు సంబంధించి పోటీల ఫలితాలు వెల్లడించారు. ప్రధాన వేదిక కృష్ణ జింక వద్ద జరుగుతున్న డ్రామా పోటీలను వీక్షకులు ఆసక్తిగా తిలకించారు. జాస్మిన్ హాల్ వద్ద జరుగుతున్న శాస్త్రీయ సంగీత, నృత్య పోటీల వద్ద పండగ వాతావరణం నెలకొంది.

**11 పతకాలతో ఐదవ స్థానంలో ఆంధ్రప్రదేశ్**

ఉద్భవ్-2025 ఉత్సవాలలో తొలి రెండు రోజులు కలిపి మొత్తం 46 ఈవెంట్లలో ఇప్పటివరకు 29 ఈవెంట్లు పూర్తయ్యాయి. అత్యధికంగా 22 పతకాలు సాధించి ఒడిశా రాష్ట్రం తొలి స్థానంలో సాధించింది. తెలంగాణ రాష్ట్రం 20 పతకాలు సాధించి రెండో స్థానంలో నిలిచింది. 16 పతకాలతో సిక్కిం, 13 పతకాలతో ఉత్తరాఖండ్ రాష్ట్రాలు మూడు, నాలుగు స్థానాలు దక్కించుకున్నాయి. 11 పతకాలతో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ తర్వాతి స్థానాలలో నిలిచాయి. శాస్త్రీయ సంగీతం, ఆశుకవిత్వం విభాగాలలో ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పసిడి పతకం దక్కింది. దేశభక్తి గ్రూప్ సాంగ్ విభాగంలో రెండో స్థానంలో నిలిచింది. ఆశుకవిత్వం ఇంగ్లీష్ సీనియర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు మూడో స్థానం దక్కింది.

**నేడు ముగింపు**

ప్రాంతీయ జానపద బృంద నృత్యం, దేశభక్తి బృందగానం, గిరిజన సంప్రదాయ నృత్యం, కథ చెప్పడం, సృజన రచన, చిత్రలేఖనం వంటి పోటీలలో చిన్నారులు ఆసక్తిగా పాల్గొన్నారు. డ్రాయింగ్, పెయింటింగ్, కార్టూన్, విజువల్ ఆర్ట్స్, స్థానిక హస్తకళల విభాగం ఫలితాలు శుక్రవారం వెలువడనున్నాయి. చివరిరోజున తొమ్మిది విభాగాలకు పోటీలు జరగనున్నాయి. రీజనల్ ట్రైబల్ డాన్స్, కర్ణాటక సంగీతగానం, వాయిద్యం, జానపద సంగీతం, నాటిక, ఆర్కెస్ట్రా వంటి విభాగాలకు ఆఖరి రోజున పోటీలు జరగనున్నాయి. అనంతరం అన్ని విభాగాలకు సంబంధించిన తుది ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది.

## 5 కొత్త వైద్యకళాశాలల్లో

# పీజీ కోర్సులకు ఫీజుల నిర్ధారణ

- ప్రభుత్వ కోటా సీట్లకు రూ.30 వేలు
- సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లకు రూ.9 లక్షలు
- 50 సీట్లు కేటాయించిన ఎన్ఎంసీ
- మంత్రి ప్రతిపాదనలకు సీఎం ఆమోదం

అమరావతి(చైతన్యరథం): ఐదు కొత్త ప్రభుత్వ వైద్య కళాశాల ల్లో ఈ సంవత్సరం జరగనున్న పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) ప్రవేశా లకు సంబంధించి వార్షిక ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిం ది. ప్రభుత్వ కోటా సీట్లకు సంవత్సరానికి రూ.30 వేలు, సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లకు రూ.9 లక్షలు, ఎన్నారై సీట్లకు రూ.29 లక్షలు ఫీజుగా నిర్ణయిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదించారు. 2025-26 సంవత్సరానికి 5 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నాలుగు కోర్సుల్లో 60 పీజీ ప్రవేశాలకు ఎన్ఎంసీ (భారత వైద్య మండలి) అనుమతించింది. రాజమండ్రి, నంద్యాల కళాశాలల్లో 16, విజయనగరం, మచిలీపట్నం కళాశాలల్లో 12, ఏలూరు కళా శాలలో 4 సీట్ల చొప్పున పీజీ ప్రవేశాలు జరగనున్నాయి. నాలుగు సబ్జెక్టుల్లో 4 చొప్పున ప్రవేశాలకు ఎన్ఎంసీ వీలు కల్పించింది. ఎన్ఎంసీ నియమాల ప్రకారం మొత్తం పీజీ ప్రవేశాలల్లో 50 శాతం ఆల్ ఇండియా కోటాకు, మిగిలిన 50 శాతం స్టేట్ కోటాకు దక్కుతాయి. 2017లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు స్టేట్ కోటా సీట్లలో 50 శాతం కన్వీనర్ కోటా, 35 శాతం మేనేజ్మెంట్ కోటా, 15 శాతం ఎన్నారై కోటా కింద భర్తీ చేస్తారు. ఒక్కో సబ్జెక్టు లో ఎన్ఎంసీ నాలుగు సీట్లకు అనుమతించినందున ఆయా సబ్జెక్టు ల్లో రాష్ట్ర కోటా కింద రెండు సీట్లు లభిస్తాయి. ఈ కారణంగా ఎన్ఎంసీ కేటాయించిన సీట్లలో ఎన్నారై కోటా కింద ప్రవేశాలకు ఈ విడతలో అవకాశం లభించడం లేదు.



**ఫీజుల నిర్ధారణపై మంత్రి ఆరా**

2023-24 విద్యా సంవత్సరంలో పైన పేర్కొన్న 5 కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రవేశాలు జరగగా గత ప్రభుత్వం వాటికి సంబంధిం చి వార్షిక ఫీజులను నిర్ధారించింది. మొదటి సంవత్సరం ఎంబీబీ ఎస్ విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసుకున్న తరువాతనే పీజీ ప్రవేశాలకు అనుమతి లభిస్తుందన్న ఆలోచనతో గత ప్రభుత్వం ఆ 5 కళాశా లల్లో పీజీ సీట్లకు ఫీజులు నిర్ధారించలేదు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంలో మొదటి దశలో చేపట్టిన 5 కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లకు ప్రభుత్వ కోటాలో వార్షిక ఫీజును రూ.15 వేలు, సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లుకు రూ.12 లక్షలు, ఎన్నారై సీట్లకు రూ.20 లక్షలుగా గత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంవత్సరం జరిగే పీజీ ప్రవేశాలకు సంబంధించి ఫీజు నిర్ధారణ అంశాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులతో చర్చిం చారు. ఎంబీబీఎస్ ఫీజుల నిర్ధారణ కోసం గత ప్రభుత్వం అనుస రించిన విధానంపై ఆరా తీయగా అందుకు సంబంధించి ఎటువం టి వివరాలు రికార్డుల్లో లేవని వెల్లడైంది. ఆలిండియా కోటా, రాష్ట్ర కోటాలో పీజీ ప్రవేశాలకు వార్షిక ఫీజుకు రూ.30 వేలుగా ప్రతి పాదించారు. గత ప్రభుత్వ విధానానికి భిన్నంగా కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సెల్ఫ్ ఫైనాన్సింగ్, ఎన్నారై సీట్ల పీజీ ఫీజుల నిర్ధారణకు ఒక తార్కికమైన వైఖరిని అవలంబించాలని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ఎంబీబీఎస్ కోర్సుకు సంబంధించి సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంలో చేపట్టిన కొత్త ప్రభుత్వ వైద్య కళా శాలలు, ప్రైవేటు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ఫీజుల నిష్పత్తిని పరిశీలించి అదే విధంగా కొత్త 5 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ ఫీజులను నిర్ధారించటం సముచితమని మంత్రి సూచించారు. ఈ మేరకు పీజీ సీట్లకు సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోటాలో వార్షిక ఫీజును రూ.9 లక్షలు, ఎన్నారై కోటా సీట్లకు రూ.29 లక్షలుగా మంత్రి శ్రీ ప్రతిపాదించగా ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ప్రైవేటు కళా శాలల్లో పీజీ వైద్య విద్య ఫీజుల వివరాలు చూస్తే కన్వీనర్ కోటా రూ.4,96,800, మేనేజ్మెంట్ కోటా రూ.9,93,600, ఎన్నారై కోటా రూ.57,50,000లుగా ఉంది.



# మైనార్టీల ద్రోహి జగన్‌రెడ్డి

- కూటమి ప్రభుత్వంలో వారికి న్యాయం
- టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ

మంగళగిరి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌రెడ్డి మైనార్టీలకు తీరని ద్రోహం చేస్తే..నేడు కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు న్యాయం చేస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. 18 నెలల పాల నలో మైనార్టీలకు గతంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమం అమల వుతుంది. 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో కేవలం మైనార్టీల సంక్షే మం కోసమే ప్రభుత్వం రూ.5,434 కోట్లు కేటాయించి మైనార్టీల పక్షపాతి అని రుజువు చేసుకుంది. మైనార్టీల సబ్‌ప్లాన్‌కు రూ. 2,512 కోట్లు కేటాయించారు. ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి, ఆర్థిక భరోసాకు కేటాయించారు. ఇమామ్ మౌజంలకు ఈ 18 నెలల్లోనే రూ.180 కోట్లు విడుదల చేశారు. హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అం దజే స్తోంది. బడ్జెట్‌లో రూ.14 కోట్లు కేటాయించింది. 2014-19లో రంజాన్ పండుగల కోసం రూ.20 కోట్లు కేటాయించారు. 11 లక్షల కుటుంబాలకు రంజాన్ తోఫా ఇచ్చాం. జగన్ వచ్చి వాటిని రద్దు చేశాడు. జగన్ హయాంలో మైనార్టీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కర్నూలులో ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేస్తే జగన్ హయాంలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అలాగే కడపలో హజ్ హౌస్ నిర్మిస్తే జగన్ రద్దు చేశాడు. నిధులు కేటా యించకుండా పనులను మధ్యలోనే నిలిపివేశాడు. రూ.150 కోట్లతో విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణానికి సీఎంగా చంద్రబా బు శంకుస్థాపన చేస్తే ఆ పనులను జగన్ వచ్చి రద్దు చేశాడు. మైనార్టీలకు సంక్షేమం అభివృద్ధి కేవలం చంద్రబాబు వల్లే సాధ్యం. తల్లికి వందనం కింద మైనార్టీలకే 54 శాతం అదనంగా లబ్ధి పొందారు. 27 వేల మంది మైనార్టీ ఆటోడ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేశారు. కూటమి ప్రభుత్వం నూర్ బాషా దూదేకుల ఆర్థిక కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయించింది. 10 శాతం కంటే ఎక్కువమంది మైనార్టీ నిరుద్యోగులు డీఎస్సీ ఉద్యోగాలు సాధించారు. 2014-19 మధ్య కాలంలో అమలు చేసిన మైనార్టీలకు చెందిన 11 సంక్షేమ పథకాలను జగన్ రాగానే రద్దు చేశాడు. 10 మంది మైనార్టీలు హత్యలకు గురైతే వారి కుటుంబాలకు న్యాయం చేయలేదని మండిపడ్డారు. జగన్ హయాంలో వేలాది ఎకరాల వక్ఫ్ భూములు కబ్జా చేశారు. 12 మైనార్టీ గురుకులాకు జగన్ తన హయాంలో ఒక్క రూపాయి ఇవ్వలేదు. మైనార్టీల గృహ నిర్మాణాలకు అదనంగా మరో రూ.50 వేలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో సమస్యలు చెప్పుకోవాలంటే జగన్ అపాయిం ట్‌మెంట్ కూడా మైనార్టీలకు ఇచ్చేవారు కాదని ధ్వజమెత్తారు.

# రీ సర్వేలో భూమి తగ్గించి చూపారు

- సర్వేయర్ నిర్లక్ష్యంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- డీ పట్టా భూమి ఆక్రమణపై బాధితుడి గోడు
- ట్రేడింగ్ పేరుతో ఏలూరు యువకుడికి టోకరా
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అర్జీలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన రంగమ్మ తమ గ్రామంలో సర్వే నెం.210లో య.0.85 సెంట్ల భూమిని రీసర్వే జరిగిన తర్వాత య.0.55 సెంట్లు మాత్రమే చూపిస్తుంది. అధికారులకు ఫిర్యాదు చేస్తే సర్వేయర్ వచ్చి భూమి కొలవకుండనే కొలిచినట్లు లెటరు ఇచ్చా రు. కావునా వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



**భూమి సమస్యను పరిష్కరించండి**

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామా నికి చెందిన వెంకటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ సాగులో ఉన్న సర్వే నెం.1159లో సుమారు య.9.00 ప్రభుత్వ బంజరు భూమిలో అప్పటి తడికలపూడి వీఆర్వో జి.గంగాధరరావు (లేట్) తూర్పువైపున ఒక మాజీ సైనికోద్యోగికి సర్వే నెం.1159-6తో య.3.02 సెంట్లు పట్టా మంజూరు చేశారు. తమ తండ్రి పేరున కేవలం య.2.20 సెంట్లకు పట్టా ఇచ్చారు. మధ్యన మిగిలి ఉన్న భూమికి తమకు డి-పట్టా ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు. సదరు సైనికొద్యోగి తనకు ఇచ్చిన యల్.డి పట్టా భూమిని బోట్ల గంగాధరరావు అనే వ్యక్తికి విక్రయించాడు. ఆయన తమ సాగులో ఉన్న భూమిని కూడా ఆక్రమించి రాళ్లు గుట్టలు వేసి దౌర్జన్యం చేస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**ట్రేడింగ్ పేరుతో మోసం**

ఏలూరుకు చెందిన సజ్జా సురేష్‌బాబు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తనకు అక్టోబర్ 6న అఫెక్స్ ట్రేడింగ్ సెంటర్ అనే సంస్థ నుంచి ట్రేడింగ్ ఆఫర్ రావడంతో అకౌంట్ ఓపెన్ చేసి ట్రేడింగ్ ప్రారంభించాను. అక్టోబర్ 10 వరకు రోజూ 10 శాతం లాభం వచ్చింది. దీంతో నమ్మకం పెంచుకున్న సంస్థ ప్రతినిధులు ఐపీవోలో షేర్లు ఇచ్చినట్లు చెప్పి రూబికాన్ షేర్ల పేరుతో రూ.26 లక్షలు, ఆపై మిడ్వెస్ట్ షేర్ల పేరుతో రూ.18 లక్షలు వసూలు చేశారు. మొత్తం డబ్బును బ్యాంకు ద్వారా చెల్లించాను. అక్టోబర్ 26న షేర్లు అమ్మి డబ్బు ట్రాన్సఫర్ కోర గా రూ.5 లక్షలు సర్వీస్ ఛార్జ్ పేరుతో మళ్లీ డబ్బు అడిగారు. ఈ డిమాండ్‌ను తిరస్కరించిన తరుణంలో సంస్థ నిరాకరించ డంతో ఇది మోసపూరిత కంపెనీ అని గ్రహించిన అక్టోబర్ 31న 1930 నేషనల్ సైబర్ సెక్యూరిటీకి ఫిర్యాదు చేశాను. తమ దగ్గర ఆధారాలు తీసుకుని కేసు నమోదు చేశారు. తర్వాత స్థానిక పోలీసుస్టేషన్‌లో కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేశాను. నెల రోజుల దాటిన ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**భూమి ఆక్రమించి దౌర్జన్యం**

ఏలూరు జిల్లా కలిదిండి మండలం పడమటిపాలెం గ్రామా నికి చెందిన కుమారి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన మామగారికి ప్రభుత్వం వారు కోరుకొల్లు శివారు చైతన్యపురం లంకలో సర్వే నెం.836-4లో య.1.83 సెంట్ల భూమిని ప్రభుత్వం పట్టాగా ఇచ్చింది. వలవల పాండురంగారావు భూమి ని అక్రమంగా ఆక్రమించాడని ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# పేదలకు కొండత అండగా సీఎంఆర్ఎఫ్

**• అనారోగ్యానికి గురైన బాధితుడికి రూ.1 లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్**



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1,00,000 చెక్కును ఎమ్మెల్యే ఎంజీఆర్ గురువారం బాధితురాలికి అందజేశారు. హిరమండలం మండలం గులుమూరు గ్రామానికి చెందిన మజ్జి బుజ్జి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మరణించిన కారణంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారి కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు సిఫారసు చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆయన భార్య అయినా మజ్జి భాగ్యలక్ష్మికి రూ.1,00,000 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వమని అన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిధి కోసం ఒక్క దరఖాస్తు అయిన చేశారా? అని ప్రశ్నించారు.

# భామినిలో సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి



పార్వతీపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో భామిని ఉండడంతో పోలీసులు మరింత అప్రమత్తమై డేగకన్నుతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్లు పవర్ స్వప్నిల్ జగన్నాథ్, వైశాలి ఏర్పాట్లపై సమీక్షించారు. మోడల్ పాఠశాలకు రంగులు వేసే కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. గురువారానికి పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. సీఎం వాయుమార్గంలో భామిని చేరుకుంటుండడంతో హెలిప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం ఈ ప్రాంతాన్ని జాగిలాలతో తనిఖీ చేశారు. ఈ పర్యటనకు సంబంధించి 1,500 పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. బత్తిలి నుంచి భామిని వరకు అడుగడుగునా పోలీసులు పహారా కాస్తున్నారు. ఏడుగురు డీఎస్పీలు, 24 మంది సీఐలు, 51 మంది ఎస్సైలు విధుల్లో ఉన్నారు.

# చీపురుపల్లిలో ప్రారంభమైన డీడీఓ కార్యాలయం




చీపురుపల్లి (చైతన్యరథం): విజయనగరం జిల్లా చీపురుపల్లిలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ గురువారం వర్చువల్ ప్రారంభించారు. చీపురుపల్లి-3 గ్రామ సచివాలయాన్ని డీడీఓ కార్యాలయంగా అభివృద్ధి చేశారు. మండలాలు, గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత పటిష్ఠంగా పర్యవేక్షించడానికి డీడీఓ కార్యాలయాలను ప్రారంభించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కార్యక్రమంలో డీడీఓ కే. హేమసుందరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల ఎంపీడీవోలు, గ్రామీణ ఉపాధి ఏపీవోలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ ప్రమాణస్వీకారం

ఆనందపురం (విశాఖపట్నం): విజయవాడ గొల్లపూడి బీసీ సంక్షేమ భవనంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఉమా, విజయవాడ ఎంపీ కేశినేని నాని సమక్షంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లు ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజవర్గం ఆనందపురం మండలంలోని బోని గ్రామానికి చెందిన సురాల సత్యవర ప్రసాదరావు డైరెక్టర్గా పదవి ప్రమాణం చేశారు. నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# జవహర్ నవోదయ నమూనా పరీక్షను సద్వినియోగం చేసుకోండి : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం 'ఎర్రన్న విద్యాసంకల్పం' ఇందులో భాగంగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశాలకు నమూన పరీక్షను ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ను గురువారం నిర్వాహకులు విడుదల చేశారు. నవోదయ పాఠశాల ప్రవేశం కోసం ప్రధాన పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు, చిన్న వయసులో పోటీ పరీక్షలపై భయాన్ని తొలగించేందుకు ఈ నమూనా పరీక్ష దోహదం చేస్తుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇందుకోసం https://www.yvssrikakulam.live/navodaya-registration నమోదు చేసుకుని రిజిస్టర్ కావాలన్నారు. రిజిస్టర్ అయిన విద్యార్థులు వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్ పొందవచ్చని తెలిపారు. ఇందుకోసం శ్రీకాకుళం గొంటి వీధిలో గల విద్యాధరి కళాశాల, పాతపట్నం కోర్టు దగ్గర మహేంద్ర జూనియర్ కళాశాల, పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక శివాజీ నగర్ మదర్ థెరిసా విద్యాలయం, టెక్కలిలో శ్రీవిశ్వజ్యోతి డిగ్రీ కళాశాల, సోంపేట పాత ఎస్బిఐ వీధిలో వి.వి.కే శిశు మందిర్ హై స్కూల్ లలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో 7వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు హాజరు కావాలని, 11:30కు పరీక్ష ప్రారంభమవుతుందన్నారు. జిల్లాకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని భవిష్యత్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పీఆర్ వ్యవస్థను బలోపేతం చేసిన కూటమి ప్రభుత్వం



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను ఒకే గూటి కిందకు తీసుకొచ్చి పీఆర్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం బలోపేతం చేసిందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. గురువారం చిత్తూరు నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని 77 డీడీవో కార్యాలయాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. గుంటూరులోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుంటూరు డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయం శిలాఫలకాన్ని క్రిస్టినా, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దీర్ఘకాలం తర్వాత డీడీవోలకు సొంత కార్యాలయాన్ని, సిబ్బందిని కేటాయించటం అభినందనీయమన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. డీడీవో ఛాంబర్ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అదనపు కమిషనర్ నాగార్జునసాగర్, గుంటూరు డీడీవో వై. పిచ్చిరెడ్డి, జిల్లా పరిషత్ గణాంక అధికారి పి.శామ్యూల్ పాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల పరకామణి దొంగలకు వకాల్తా పుచ్చుకోవడమా?

**• దొంగతనం విషయాన్ని చాలా తక్కువగా చూపుతూ వెకిలి నవ్వులా?**

**• చేసిన మహాపాపానికి ప్రయాశ్చిత్తం లేకపోగా... ఆ కేసుకు ప్రాముఖ్యత లేదని చెప్పడమా?**

**• వైసీపీ నాయకుడు జగన్ తీరుపై మండిపడ్డ ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): "తప్పులు చేసే వారిని రాజు అప్పటికప్పుడు శిక్షిస్తాడు... దేవుడు పాపం పండిన తర్వాత శిక్షిస్తాడు... ఆ శిక్ష చాలా భయకరంగా ఉంటుంది. అందుకు వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి. దేవుడితో ఆటలాడటం మహాపాపమని తెలిసినప్పటికి టీటీడీ విషయంలో లెక్కకు మించి ఘోరాలు చేశారు. వైసీపీ హయాంలో తిరుమల కొండను అపవిత్రం చేయడమే కాకుండా... పెద్దఎత్తున దోపిడికి పాల్పడుతూ దిద్దుకోలేని తప్పులు చేశారు. వాటిని ఇంకా సమర్థించుకుంటూ పశ్చాత్తాప, ప్రయాశ్చిత్తాలు కూడా లేకుండా బరితెగించి వ్యవహరించడం దుర్మార్గం." అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి హుండీలో నుంచి డబ్బులు కొట్టేసిన వారిని వెనుకేసుకొచ్చి భక్తుల మనోభావాలను దెబ్బ కొట్టే విధంగా జగన్ రెడ్డి వ్యవహరించడం దారుణమన్నారు. పరకామణి కేసు నిందితులను సమర్థిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్నాడని మండిపడ్డారు. తిరుమల పరకామణి దొంగ రవికుమార్‌పై వైసీపీ నాయకుడు జగన్ అమితమైన ప్రేమ కురిపిస్తూ దొంగతనం విషయాన్ని చాలా తక్కువగా చూపుతూ, నవ్వుతూ.. దానికి ప్రాముఖ్యత లేదని చెప్పడం దారుణమన్నారు. "ఏకంగా పద్నాలుగు కోట్ల రూపాయలు వారు టీటీడీకి దేవునికి రాసి ఇచ్చినాడు ఆ కుటుంబం" అంటూ రవికుమార్ యొక్క అపారమైన దాతృత్వాన్ని, గొప్పతనాన్ని ఎత్తి చూపడం జగన్‌లోని మానసిక వ్యక్తిత్వాన్ని బయటపెట్టిందని మోహనకృష్ణ దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో మొత్తం రూ.160 కోట్ల ఆస్తులను వైసీపీ నాయకులు వ్రాయించుకుని, కేవలం రూ.14 కోట్లు దేవుడికి వ్రాసి లోక్ అదాలత్‌లో రాజీ చేయడమా? జగన్ చెప్పే న్యాయం? అంటూ నిలదీశారు. దొంగలను వెనకేసుకొని వస్తూ.. దేవుడికే దానం ఇచ్చినట్లుగా ఇంత వ్యంగ్యంగా మాట్లాడే జగన్‌కు... అతనిని సమర్థించే వారికి కూడా ఈ మహాపాపం తిలాపాపం తలా పిడికెడు లెక్కన చుట్టుకోవడం ఖాయమన్నారు. నెలకి ఒకటి, రెండు సార్లు బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో రావడం.. వెళ్లే ముందు ప్రెస్ మీట్ పెట్టి దుష్ప్రచారాలు చేయడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. భ్రష్టు పట్టించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి దిశగా దూసుకుపోతుందన్నారు. ప్రజలందరూ ఆనందంగా ముందుకెళు_ంటే రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారం చేస్తున్నాడు. జగన్ ను ప్రజలు ఇప్పటికే ఛీకొట్టి రాష్ట్రం నుంచి తరిమేశారని అయినా సిగ్గులేకుండా అదే అబద్ధాలు చెప్పుకుంటు ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఏనాడు రైతులను పట్టించుకోలేదని, కనీసం పండిన పంటకు గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని, ధాన్యం బకాయిలు సైతం చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేసిన నీచుడు జగన్... అలాంటి వ్యక్తి ఈ రోజు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా... వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందిస్తూ రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుంది.

# ఫలించిన ఎంపీ కేశినేని శివనాథ్ కృషి

- పదిరోజుల్లో విజయవాడ- హైదరాబాద్ మధ్య బోయింగ్ వైడ్-బాడీ విమానాలు
- ఇండిగో ఫ్లైయిట్ స్పెషల్ డైరెక్టర్ ఎ.కె.సింగ్ అంగీకారం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఎ.కె.సింగ్ తో సమావేశం



ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): విజయవాడ విమానాశ్రయం నుంచి విజయవాడ – హైదరాబాద్ మధ్య వైడ్ బాడీ విమానాలు అందుబాటులో తెచ్చేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన కృషి ఫలించింది. ఢిల్లీలోని కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు కార్యాలయంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో ఇండిగో ఫ్లైయిట్ స్పెషల్ డైరెక్టర్ ఎ.కె.సింగ్‌తో ఎంపీ కేశినేని శివనాథ్, ఎంపీ జి.ఎం. హరీష్‌లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ –హైదరాబాద్ మధ్య ఎటిఆర్ విమానాల వల్ల ప్రయాణీకుల టిక్కెట్ ఆర్థిక భారం గురించి, సీట్లు అందుబాటులో వుండని విషయం, లగేజీ సమస్యలను వివరించారు. ఈ సమస్యలపై ఇండిగో ఫ్లైయిట్ స్పెషల్ డైరెక్టర్ ఎ.కె.సింగ్ మాట్లాడుతూ... వారం, పదిరోజుల్లో విజయవాడ–హైదరాబాద్ మధ్య గ్ వైడ్–బాడీ విమాన సర్వీసులు ప్రారంభిస్తామని అంగీకరించారు. వైడ్ – బాడీ విమానాలు అందుబాటులోకి వస్తే టిక్కెట్ ధర తగ్గటంతో పాటు సీట్లు అందుబాటులోకి వస్తాయని వివరించారు. అలాగే ప్రయాణీకుల లగేజీ సమస్య కూడా పరిష్కరం అవుతుందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ కోరిన విధంగా విజయవాడ నుంచి వారణాసి, అహ్మదాబాద్, పుణే, కొచ్చిన్, గోవా విమాన సర్వీసులు నడిపించేందు రూట్ మ్యాపింగ్ చేసుకుని మొదలు పెడతామన్నారు. అధ్యాత్మిక ప్రాంతలైన వారణాసి, కొచ్చిన్ మధ్య విమాన సర్వీసులు త్వరగా ప్రారంభించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రత్యేకంగా కోరటం జరిగింది. అమరాతి రాజధాని ప్రాంతంలో భాగమైన విజయవాడ విమానాశ్రయంపైనే ఏలూరు, గుంటూరు, నరసరావుపేట, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గాల ప్రయాణీకుల భారం పడుతుందని, అందువల్ల వారి అవసరాలకు తగ్గట్లుకు విమాన సర్వీసులు ప్రారంభించాలని కోరారు. తమ సమస్యను తీసుకువెళ్లిన రెండు రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేసిన కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు ఎంపీ కేశినేని శివనాథ్ విమాన ప్రయాణీకుల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. వైడ్–బాడీ విమానాలు అందుబాటులోకి వస్తే సీట్ల సమస్య తీరుతుందని, అలాగే టిక్కెట్ ధర కూడా తగ్గటం జరుగుతుందన్నారు.

## గిరిజనలకు పట్టాలు జారీ చేయాలి... కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే సత్యప్రభ



ప్రత్తిపాడు (చైతన్యరథం): ఏలేశ్వరం మండలంలోని పరిమితడక గ్రామానికి చెందిన గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, శంఖవరం మండలంలోని కొండ గౌరంపేట గ్రామ రైతులకు కొండపోడు పట్టాలు జారీ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే సత్య ప్రభ, కాకినాడలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షగిలి సన్‌మోహన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా పోడు వ్యవసాయం సాగిస్తున్న గిరిజనులకు ఇప్పటికీ భూ పట్టాలు లభించకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. భూ హక్కులు లేనందున ప్రభుత్వం అందించే పథకాలు, రుణాలు, వ్యవసాయ సదుపాయాలు పొందడంలో గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గిరిజనుల జీవనోపాధి రక్షణ కోసం వీరికి తక్షణమే పట్టాలు జారీ చేయాలని కోరారు. కలెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే వెంట చేరుకున్న దాదాపు 200 మంది గిరిజనులతో కలెక్టర్ సన్‌మోహన్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను విన్నారు. గిరిజనుల సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, వీలైనంత త్వరలో నివారణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమస్యను పూర్తిగా పరిశీలించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం కృషి : పొత్తూరి రామరాజు



నరసాపురం (చైతన్యరథం): పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. నరసాపురం మండలం సీతారాంపుర్ గ్రామం సౌత్ సచివాలయం ఆవరణలో నరసాపురం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డీడీఓ) కార్యాలయాన్ని మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకిరామ్తో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పట్టణ అధ్యక్షుడు, ఏఎమ్సీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, సంబంధి అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విజయవాడలో మాజీ సీఎం రోశయ్యకు ఆర్యవైశ్య నాయకుల నివాళి



విజయవాడ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డూండి రాకేష్ మాట్లాడుతూ... ఒక ముఖ్యమంత్రిగా, ఒక గవర్నర్‌గా కొణిజేటి రోశయ్య చేసిన పనులు ఎంతో గొప్పవని ఆయన మన ఆర్య వైశ్యులుగా పుట్టడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఆయన సేవలు మరలేవని అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, విద్యాధరాపురం, ఉర్మిళనగర్‌కు చెందిన ఉమ్మా రేణు రత్న వైష్ణవి బీటెక్ చివరి ఏడాదిలో మంచి మార్కులతో బాగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ నూతన లాప్టాప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, వీవీకే నరసింహారావు, కుంట్ల రాంమోహన్ రావు, నూకల నాగేశ్వరరావు, పవన్ స్పైసెస్ పవన్, సతీష్, ఇందుకూరి యువరాజు, టాటా శ్రీనివాసరావు, చందూరి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు

- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



అమలాపురం (చైతన్యరథం): ప్రజాదర్బార్‌లో వచ్చిన వినతుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా ఎమ్మెల్యే గారికి సమర్పించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఆరోగ్యం వంటి పలు అంశాలకు సంబంధించిన 1030 అర్జీలను ఎమ్మెల్యే ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే మా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకే, ఈ ప్రజాదర్బార్ ద్వారా సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. స్వీకరించిన అర్జీలలో తక్షణమే పరిష్కరించదగిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. వాటి పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రజాదర్బార్ కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, సమస్యల పరిష్కారం కోసం తన కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే ఆనందరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, అమలాపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మిబాబ్జి, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, కౌన్సిలర్ ఏడిద శ్రీను, ఆశెట్టి ఆదిబాబు, అబ్బాయి వెంకన్న, దిన్నా బాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, గెల్లా మీనా కుమారి, మంథా ఫణి, నడింపల్లి ఉదయ బాబు, పచ్చిమాల ఏడుకొండలు, నల్లా చిట్టి, ఎమ్మార్వోలు, ఎండివోలు మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయ ఏర్పాటుకు మంత్రి రామ్మోహన్‌ను కలిసిన ఎంపీ హరీష్ బాలయోగి



కోనసీమ జిల్లా (చైతన్యరథం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధికి చెందిన తాళ్లరేవు మండలం కోరింగ గ్రామంలో విమానాశ్రయ ఏర్పాటు కొరకు తగు చర్యలు తీసుకోవాలని మరోసారి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడును కోరినట్టు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి తెలిపారు. విమాన ప్రయాణికుల కోసం వాటి సర్వీసులు, టికెట్ ధరలపై దృష్టి సారించాలని మంత్రికి సూచించామన్నారు. రాష్ట్రంలోని పలు విమానాశ్రయాలు, ముఖ్యంగా హైదరాబాద్, రాజమండ్రి సెక్టార్‌లోని విమాన సర్వీసులు, టికెట్ ధరల విషయంలో ప్రయాణికులకు ఆందోళన మరియు ఆకాంక్షను మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, అదేవిధంగా విజయవాడ, రాజమండ్రి విమానాశ్రయంలో చేస్తున్న విస్తరణ పనులను మరింత వేగవంతం చేయాలని మంత్రి రామ్మోహన్నాయుడును కోరినట్లు ఎంపీ హరీష్ తెలిపారు.

## ఏలూరు జిల్లా పేరును ఉత్తర గోదావరిగా మార్చండి



భీమడోలు (చైతన్యరథం): ఏలూరు జిల్లా పేరును ఉత్తర గోదావరిగా మార్చాలంటూ గోదావరి జిల్లాల సాధన సంఘం సభ్యులు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. గురువారం భీమడోలు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆగడాల లంక, చెట్టున్నపాడు గ్రామాల్లో సొసైటీ చెరువులను సంప్రదాయబద్ధంగా సాగు చేసుకుంటే అధికారులు అడ్డుకుంటున్నారన్నారని చెప్పారు. పెదలింగంపాడు గ్రామానికి కొత్త పైపు లైను కావాలని ప్రజలు కోరగా.. ఈ సమస్యలన్నింటినీ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక టీడీపీ కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన

**●ఇళ్ల పట్టాల పేరుతో వైసీపీ ప్రజల్ని మోసం చేసిందని మండిపాటు**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 20వ డివిజన్, మేనకా గాంధీ నగర్ 7వ లైన్‌లో రూ.49.90 లక్షల ఖర్చుతో సీసీ డ్రైన్ మరియు ఆర్‌సిసి కల్వర్టుల నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే గళ్లా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మీడియాతో మాట్లాడుతూ... 20వ డివిజన్ మేనకాగాంధీ నగర్ 7వ లైన్‌లో రూ.50 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ డ్రైన్ మరియు ఆర్‌సిసి కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మేనకా గాంధీ నగర్ 17వ డివిజన్‌లోనిదేనని కొంత గందరగోళం ఉన్నప్పటికీ, ఈస్ట్-వెస్ట్ షేరింగ్ కారణంగా ఈ డివిజన్ కూడా తమ పరిధిలోనే వస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల శానిటేషన్ సహా పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇక్కడ నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు తమకు తెలియజేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రస్తుతం కాంట్రాక్టర్ వేగంగా పనులు పూర్తి చేసి అందజేస్తానని హామీ ఇచ్చారని, ఇంకా స్థానిక ప్రజలు వెల్లడించిన ఇతర అభివృద్ధి సమస్యలను కూడా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి-సంక్షేమం పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగుతాయని, అందుకు ప్రజలు అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... అనంతవరపాడు ప్రాంతంలోని ఇళ్ల పట్టాల మోసం విషయంలో తీవ్రమైన అన్యాయం జరిగినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మేనకా గాంధీ నగర్, 21వ డివిజన్‌తో పాటు దాదాపు 6000 మంది ప్రజలకు ఎన్నికల సమయంలో ఓట్లు కోసం గత ప్రభుత్వం తెలియని ప్రదేశాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. చాలామంది చేతుల్లోకి కూడా రాని రిజిస్ట్రేషన్ పట్టాలు సచివాలయాల్లో పేర్లపై పడేలా ఉంచబడడంతో ప్రజలు తమకే ఇళ్ల స్థలాలు వచ్చాయని తెలియని పరిస్థితిని గత ప్రభుత్వం సృష్టించిందని విమర్శించారు. ప్రజలు తమ వివరాలను స్థానిక డివిజన్ అధ్యక్షుల వద్ద నమోదు చేయిస్తే, వారి సమస్యలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ మహ్మద్ రఫీ, షేక్ రఫీ, సీహెచ్ సాంబశివరావు, షేక్ హామది, రబ్బానీ, ఆదంసా, టెంట్ హౌస్ బాబు, ఈ వీరయ్య, సిహెచ్ నాగరాజు, సయ్యద్ గౌస్, సయ్యద్ కరీమూన్ తదితరులు పాల్గొన్నారు.

## తోట్లవల్లూరులో తాత్కాలిక బాట పనులు ప్రారంభం



పామర్రు (చైతన్యరథం): తోట్లవల్లూరు కృష్ణానదిలో తాత్కాలిక రహదారి పనులను గురువారం ఉదయం ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తెలిపారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సహకారంతో దాతలు కుమ్మమూరు పిఏసిఎస్ చైర్మన్ రామినేని రాజా, మైనేని చంటి రెండు పొక్లైన్ లు ఏర్పాటు చేశారని, వీరితోపాటు ఉయ్యూరు కెసిపి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం, రైతుల సహకారంతో కృష్ణానదిలో తోట్లవల్లూరు నుంచి లంక గ్రామాలకు తాత్కాలిక రహదారి పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ తాత్కాలిక రహదారి వలన రైతాంగానికి సంబంధించిన పంటలన్నీ లంక గ్రామాల నుండి బయటకు వస్తాయని చెప్పారు. ఈ తాత్కాలిక రహదారిని త్వరలో పూర్తి చేసి రైతాంగానికి అందుబాటులో తెస్తామని వీరంకి గురుమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు నక్కలపూడి మురళి గ్రామ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొరిపర్తి గోపయ్య వల్లూరు రాంబాబు తట్టుకూరి రమణ గొరిపర్తి శ్రీనివాసరావు గన్నే సుబ్బారావు మహమ్మద్ దౌలా ఈడుపుగంటి చిన్నారి అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం : తంగిరాల

నందిగామ (చైతన్యరథం): వ్యవస్థలు ఎంత బలంగా ఉంటే అభివృద్ధి అంత బాగా పరుగులు తీస్తుందని, డీడీవో కార్యాలయాల ద్వారా మరింత ప్రగతికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీషా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డీడీవో కార్యాలయాలను వర్చువల్ పద్ధతిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్తూరు నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీషా మాట్లాడుతూ. డివిజినల్ డెవలప్మెంట్ కార్యాలయాలు ప్రారంభం కావడం శుభ పరిణామమని.. కీలక ప్రగతి సూచికల్లో అభివృద్ధికి, తలసరి ఆదాయం పెరుగుదలకు అన్ని శాఖల అధికారులు కృషి చేస్తున్నారని.. వీటికి సంబంధించి నిరంతర పర్యవేక్షణ ఉంటోందన్నారు.

# కళ్ళున్న కబోది జగన్... కిరాయి మీడియాతో అసత్య ప్రచారం

**●ప్రజా సమస్యల పట్టని జగన్‌కి మాట్లాడే హక్కు లేదు**
**●ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మండిపాటు**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వాన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రజాదరణతో ముందుకు వెళ్తుంటే రాజకీయ స్వార్థం కోసం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి దుష్ప్రచారాలు చేయటం సిగ్గుచేటని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం అంగలూరు గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి కళ్ళున్న కబోదిలా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. విలేకరుల సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు పై జగన్మోహన్ రెడ్డి చేసిన విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడడం చేతగాని జగన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి దేంగా నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు పై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమన్నారు. ఇలా అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేయటం వలనే 151 సీట్ నుంచి ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన సిగ్గు రాలేదని దుయ్యబట్టారు. 3వేల కోట్లు కేటాయించి ధనల స్త్రీ కరణ చేస్తానని చెప్పి మూడు రూపాయలు కూడా ఇవ్వని రైతు ద్రోహి జగన్ రెడ్డి అని విమర్శించారు. వైసిపి పాలనలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి సంవత్సరం గడిచిన డబ్బులు జమ చేయకపోవడం, రైతు రైతు పథకాలు ఎత్తివేయటం, మైక్రో న్యూట్రిన్స్, డ్రిప్ ఇరిగేషన్ తొలగించి, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం వలన నాడు రైతులు ఆత్మహత్యలు పాలైన పాపం జగన్ దేనని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రానికి పరిశ్రమలు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి వస్తుంటే తట్టుకోలేని జగన్మోహన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుకునే కుట్రలు చేస్తున్నాడని, కిరాయి మీడియాతో ఇటువంటి ఎన్ని కుట్రలు చేసిన రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం అసాధ్యమని స్పష్టం చేశారు. మొందా తుఫాన్ తో ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతుంటే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ అండగా నిలిచి వారిని ఆదుకోవడం జరిగిందన్నారు. వరద బాధితులకు సహాయం చేయకుండా జగన్మోహన్ రెడ్డి బెంగళూరు పారిపోయాడని విమర్శించారు. వైసీపీ పాలనలో ఒక్క ప్రాజెక్టును కూడా ముందుకు నడపకుండా 10 లక్షల కోట్లు అప్పులు చేసి దోచుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలతో గ్లోబల్ ప్రచారం చేస్తున్న జగన్ రెడ్డి ప్రజల్లోకి వెళితే చీపుర్లతో సమాధానం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు



గన్నవరం (చైతన్యరథం): పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లాలో నూతనంగా నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన మొత్తం 77 డిడిఓ కార్యాలయాలయ భవనాలను లాంచనంగా వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ సచివాలయ-3 లో నూతనంగా నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం డి డి ఓ, డిఎల్పిఓ, ఏపీఓ, సిబ్బంది గదులను పరిశీలించారు. తదనంతరం డి డి ఓ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో భాగంగా కొత్తగా ప్రారంభించిన డి డి ఓ కార్యాలయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, వారికి సంబంధించిన వివిధ రకాల పనుల కోసం జిల్లా కేంద్రానికి రాకుండా డివిజనల్ స్థాయిలో ఏర్పాటుచేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల వద్దకు రావాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆ కార్యాలయంలో డిడిఓతో పాటు డివిజనల్ పంచాయతీ అధికారి, ఉపాధి హామీ సహాయ ప్రాజెక్టు అధికారి, సంబంధిత అధికారుల సిబ్బందికి వసతి కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా డి డి ఓకు కొన్ని విధులు కేటాయించారని అందులో ముఖ్యంగా డివిజన్ స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖల వారి సమన్వయంతో అభివృద్ధి సాధించాలన్నారు. వారు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ పథకాలను సజావుగా అమలు అయ్యేలా చూడాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో పాటు అన్ని విభాగాలపై పరిపాలనాపరమైన అధికారాలు వారు కలిగి ఉంటారన్నారు. డివిజన్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని యార్లగడ్డ సూచించారు. డిడిఓ కార్యాలయం ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఓ పద్మజ, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పీటీఎం కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పవన్ రావడం ప్రజల అదృష్టం

**● స్థానిక శారదా హైస్కూల్లో నేడు జరగనున్న పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట (చైతన్యరథం): విద్యార్థుల భవిష్యత్ ను మెరుగుపరిచి, వారి జీవితాల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో పలు విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని, వాటిలో పేరెంట్స్.. టీచర్స్ మెగా మీట్ (పీటీఎం) కార్యక్రమం ఒకటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన పట్టణంలోని శారదా హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం జరగనున్న పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి, మీడియాతో మాట్లాడారు. విద్యార్థుల విద్యాప్రగతి.. ప్రవర్తన.. ప్రతిభా పాటవాల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవడం.. తమ పిల్లలపై వారు ప్రత్యేక శ్రద్ధ పెట్టేలా చేయాలన్న సదుద్దేశంతోనే మంత్రి లోకేశ్ పీటీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. ఎ

**పవన్ రాక ప్రజల అదృష్టం..**

చిలకలూరిపేట పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగే పీటీఎం కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక అతిథిగా రానుండటం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రప్పించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశామని, అప్పటి ఆయన బిజీ షెడ్యూల్ వల్ల అది సాధ్యపడలేదన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో రేపు ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పీటీఎం కార్యక్రమంలో పాల్గొని, వారితోనే కలిసి భోజనం చేస్తారని ప్రత్తిపాటి చెప్పారు.



# తుపాను బాధితులను ఆదుకుంటాం

**ముంపు పొలాలను పరిశీలించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**




సర్వేపల్లి, (చైతన్యరథం): వెంకటాచలం మండలంలోని తాటిపర్తిపాళెం, ఎగువమిట్ట, పూడిపర్తిలో ముంపునకు గురైన పొలాలను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తుఫాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభావంతో నాలుగైదు రోజులుగా సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, వెంకటాలం మండలంలో ఈ రోజు ఉదయం 8 గంటలకు 384 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని పేర్కొన్నారు. మనుబోలు, ముత్తుకూరు, టీపీ గూడూరు, పొదలకూరులోనూ వర్షం తీవ్రతగా ఉందన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. వేలాది ఎకరాల పొలాలు నీట మునిగాయన్నారు. నారుమడులతో పాటు నాట్లు కూడా దెబ్బతిన్నాయన్నారు. ఎక్కడ చూసినా పొలాలు సముద్రాన్ని తలపిస్తున్నాయన్నారు. ఽకండలేరులో ప్రవాహం అంతకంతకూ పెరుగుతోందన్నారు. ప్రస్తుతం కండలేరు డ్యాంలో నీటిమట్టం 60 టీఎంసీలు దాటిందని వివరించారు. క్యాచ్ మెంట్ ఏరియాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో 28 వేల క్యూసెక్కులకు పైగా వరద డ్యాంలోకి వస్తోందన్నారు. ప్రస్తుతం కండలేరు వాగులో ప్రవహిస్తున్న వెయ్యి క్యూసెక్కుల నీటికే మనుబోలు మండలం తీవ్రంగా ఎఫెక్ట్ అవుతోందన్నారు. తిరుమలమ్మపాళెంను నీరు చుట్టుముట్టగా మనుబోలు మండలంలోనూ వెంకన్నపాళెం, బద్దెవోలు, కట్టువపల్లి, కొలనకుదురు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయన్నారు. 2015లో కనిపించిన భారీవర్షం పరిస్థితులే పునరావృతమయ్యాయన్నారు. నష్టపోయిన రైతులందరికీ సబ్సిడీపై విత్తనాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులందరికీ పెట్టుబడి భారం పెరిగిపోతోందన్నారు. అన్నదాతల కష్టనష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు ఉన్నతాధికారులతో మాట్లాడి బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# ముంపు కష్టాలకు శాశ్వత పరిష్కారం

**కాంపాలెం, మాటుమడుగు వంతెన ప్రాంతాల్లో కలెక్టర్, ఎమ్మెల్యేల పర్యటన**



వేంకటగిరి, (చైతన్యరథం): వెంకటగిరి టౌన్ లోని కాంపాలెం, డక్కిలి మండలం లోని మాటుమడుగు, వర్ధనపల్లి మధ్య చప్తాల ప్రాంతంలో ఏర్పడిన వరద పరిస్థితిని జిల్లా కలెక్టర్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గురువారం పరిశీలించారు. వెంకటగిరి పట్టణంలోని కాంపాలెం దగ్గర గొడ్డెరు వాగు, డక్కిలి మండలం మాటుమడుగు వంతెన వద్ద నీటి మట్టం, ప్రవాహం, చప్తాపై వచ్చే వరద ఉధృతి, పరిసర గ్రామాలకు రాకపోకలు స్తంభించడంతో పరిస్థితి గురించి వేంకటగిరి, డక్కిలి తహసీల్దార్లు నరసింహారావు, ఎం శ్రీనివాసులు కలెక్టర్, ఎమ్మెల్యే కి వివరించారు. వర్షాల తీవ్రత పెరగడంతో చప్తా ప్రాంతంలో అప్పుడప్పుడూ రాకపోకలు అంతరాయం కలిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనిని శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు, ప్రత్యామ్నాయ మార్గాల గురించి కూడా అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేషన్, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడం, వ్యవసాయ భూములకు ముంపు ముప్పు, రోడ్డు దెబ్బతినడం వంటి అంశాలపై ప్రజలు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దిత్వా తుఫాను వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అధికారులు వారికి వివరించారు. అనంతరం మాటుమడుగు గ్రామస్తులు మాట్లాడుతూ చప్తా ప్రాంతం వరదల సమయంలో పునరావృతమయ్యే సమస్యలు గురించి వివరించారు. వరదలు వస్తే చప్తాపై వరద నీటి ప్రవాహం పెరిగి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడం, ముంపుతో వ్యవసాయానికి నష్టం, ఇవన్నీ ఏటా ఎదురయ్యే సమస్యలే న్ని చెప్పారు.అధికారులు పర్యటించిన ప్రతి సారి తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నప్పటికీ, శాశ్వత పరిష్కారానికి అవసరమైన నిర్మాణాత్మక చర్యలు మాత్రం ఆలస్యమవుతున్నాయని చెప్పారు. మాటుమడుగు వంతెన, చప్తా ప్రవాహం మధ్య ఉన్న దారిలో తక్షణం రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో అధికారులు సమస్యను సీరియస్‌గా తీసుకుని చప్తా ప్రాంతంలో బ్రిడ్జి ప్రతిపాదనలు రూపొందిస్తేనే గ్రామాల సమస్యలు తగ్గనున్నాయని చెప్పారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

**ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పిలుపు**



ఉదయగిరి, (చైతన్యరథం): ఉదయగిరి మండల పరిధిలోని పలు పంచాయతీలలో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశాల్లో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామాల అభివృద్ధికి పార్టీలో తేడాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పథంలో గ్రామాలు దూసుకెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి మండలంలోని గంగులవారి చెరువుపల్లి, గంగులవారి చెర్లోపల్లి పంచాయతీలలో టీడీపీ గ్రామ కమిటీల ఏర్పాటు కోసం జరిగిన సమావేశాలకు కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి నిస్వార్థంగా పనిచేసిన బూత్ ఏజెంట్లు, పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులు, అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న నాయకులను ఎమ్మెల్యే స్వయంగా అభినందించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలు తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. అనంతరం టీడీపీ మండల నాయకులు, గ్రామ నాయకుల సమక్షంలో ప్రతి పంచాయతీలో గ్రామ కమిటీలను సక్రమంగా ఎంపిక చేసి ఏర్పాటు చేశారు. పార్టీ బలోపేతం కోసం బాధ్యతలు స్వీకరించిన కొత్త కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.



చంద్రగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

# డీడీవో కార్యాలయం ప్రారంభం

**పాల్గొన్న ఎమ్మెల్యేలు డాక్టర్ కలికిరి మురళీ మోహన్, జగన్‌మోహన్**

పూతలపట్టు, (చైతన్యరథం): చిత్తూరులో డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయం (డీడీవో)ను ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యాలయ ఆవశ్యకతను కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యుడు డాక్టర్ కలికిరి మురళీమోహన్, కలెక్టర్ సుమిత్ కుమార్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కృష్ణ తేజ, మేయర్ ఎస్ అముద, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, పసుపులేటి హరిప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చిత్తూరులో డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీమోహన్, గురజాల జగన్మోహన్, కలెక్టర్ తదితరులు



కనిగిరి నియోజకవర్గంలో 2వ విడతగా 6.28 కోట్లతో మంజూరయిన గోకులం షెడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్న అధికారులు, కూటమి నాయకులు



గూడూరు నియోజకవర్గంలోని చిట్టమూరు మండలం దిత్వా తుపాను ప్రభావం వల్ల కోగిలి పంచాయతీ రాఘవాపురం గిరిజన కాలనీ నందున్న ఇళ్లలోకి నీరు చేరడంతో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ గారి సూచనల మేరకు బాధితులకు కూరగాయలను అందిస్తున్న స్థానిక నాయకులు, యువకులు

# డీడీవోల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం



పెనుకొండ, (చైతన్యరథం): పంచాయతీ రాజ్ వ్యవస్థలో నూతన సంస్కరణలతో కూటమి ప్రభుత్వం పాలనను ప్రజల చెంతకు చేర్చిందని, ప్రజా సమస్యల పరిష్కారానికి డీడీవో కార్యాలయాలు మంచి వేదికలవుతాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. డివిజనల్ స్థాయిలో అన్ని కార్యాలయాలనూ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం వల్ల అటు ప్రజలకు, ఇటు పాలనకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం కార్యాలయాలు నిర్మిస్తుంటే, ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికను కూల్చిన ఘనత జగన్ ది అని విమర్శించారు. పెనుకొండలో గురువారం నిర్వహించిన నూతన డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ముందుగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ వ్యవస్థలో సంస్కరణ నాంది పలికిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభివనందనలు తెలుపుతూ, ఈ నిర్ణయం ఎంతో చారిత్రాత్మకమని కొనియాడారు. డివిజన్ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం వల్ల అటు ప్రజలకు, ఇటు పాలనకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. డీడీవో కార్యాలయాలు మినీ కలెక్టరేట్లగా ప్రజా సమస్యల పరిష్కారానికి మంచి వేదికలవుతాయన్నారు. డీడీవో కార్యాలయాలకు శాశ్వత భవనం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్‌కు మంత్రి సవిత సూచించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.




## ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ప్రజా దర్బార్

### వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, (చైతన్యరథం): ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పజల సమస్యలపై వినతులు స్వీకరించారు. సమస్యలపై అధికారులకు ఫోన్లు చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. జగనన్న కాలనీలో ఇల్ల నిర్మాణాలు పూర్తి చేయలేదని, మా వద్ద తీసుకున్న డబ్బులకు బాధ్యత వహించడం లేదని, కొందరు కాంట్రాక్టర్లు ఫోన్లు కూడా లిఫ్ట్ చేయడం లేదని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



## జమ్మలమడుగులో ప్రజాదర్బార్

### పాల్గొన్న టీడీపీ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి

జమ్మలమడుగు, (చైతన్యరథం): జమ్మలమడగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డీడీవో కార్యాలయం ప్రారంభం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు, (చైత్యరథం): కడప జిల్లా పరిషత్ ఆఫీస్ ఆవరణంలో కడప డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించేందుకు వీలుగా పరిపాలన విభాగాన్ని పటిష్టం చేసే దిశగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 77 డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ కార్యాలయాలను ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో జూమ్ మీటింగ్ లో జిల్లా పంచాయతీరాజ్ విభాగ ఉన్నతాధికారులతో పాల్గొన్నారు.

## అనంతపురంలో అఖండ సంబరాలు

### 110కేజీల భారీ కేక్ కోసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ అభిమాని ఎమ్మెల్యే రాజు ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలో అఖండ తాండవం సంబరాలు అంబరాన్ని అంటాయి. అఖండ - 2 సినిమా భారీ విజయం సాధించాలని కాంక్షిస్తూ మడకశిర ఎమ్మెల్యే రాజు అనంతపురంలోని బాలయ్య అభిమానులతో కలిసి 110 కేజీల భారీ కేక్ ను కట్ చేశారు. జై బాలయ్య....జైజై బాలయ్య అనే నినాదాలతో అనంతపురం పట్టణం దద్దరిల్లింది. అనంతపురంలో ఎక్కడ చూసినా అఖండ తాడవం సినిమాకు సంబంధించిన పోస్టర్లే కనిపించే విధంగా బాలయ్య అభిమానులు పెద్దఎత్తున భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.



## ప్రజలకు చేరువగా కూటమి పాలన

### జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి

జమ్మలమడుగు, (చైతన్యరథం): డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి, డీపీవో రాజ్యలక్ష్మి, రామలింగేశ్వర్ రెడ్డి, నూర్జహాన్, రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.





## మడకశిర చెరువుకు హంద్రీనీవా నీరు

### విడుదల చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర మండలం, హరేసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామ సమీపంలోని హంద్రీనీవా పంప్ హౌస్ నుండి మడకశిర చెరువుకు స్థానిక శాసనసభ్యుడు టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నీటికి పంప్ హౌస్ లోని 14వ మోటార్ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మోటార్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మడకశిర చెరువుకు నీరు విడుదల చేయడం పట్ల రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన కండలేరు డ్యాం గేటు పనులు

### పర్యవేక్షించిన కలెక్టర్, టీడీపీ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి

రాపూరు, (చైతన్యరథం): కండలేరు డ్యాం వద్దకు చేరుకుని గేట్లను కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆర్డీఓ నాగ అనూషా, సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనలతో యుద్ధప్రాతిపదికన జెనరేటర్ తెప్పించిన రాజగోపాల్ రెడ్డి చీకటి పడిన తర్వాత కూడా అక్కడే ఉండి పొదలకూరు టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పులిపాటి వెంకట రత్నం, బొద్దులూరు మల్లికార్జున నాయుడు, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, పులిపాటి వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి పనులను పర్యవేక్షించారు.



## ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

తిరుపతి, (చైతన్యరథం): జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, పాసిం సునీల్ కుమార్, పులివర్తి నాని, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, నెలవెల విజయ్ శ్రీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు దిత్వా తుఫాన్ కారణంగా ముపు ప్రాంతాలను పర్యటిస్తూ ప్రజలకు ధైర్యం చేపి ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మధ్యనే ఉన్నారని ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు గొల్ల నరసింహయాదవ్ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో దిత్వా తుఫాను కారణంగా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం, పెళ్లకూరు మండలం, చెంబేడు వాటర్ ట్యాంక్ ఆయికట్టు కట్ట బలహీనంగా ఉందని అధికారులతో కలిసి



సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవెల విజయ్ శ్రీ కలిసి పరిశీలించామన్నారు. అనంతరం పోలీసులు, ఇరిగేషన్ అధికారులకు తగు భద్రత చర్యల కోసం సూచనలు ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెంబేడు ఆయకట్టు చెరువు బలహీన పడటంతో చెంబెడు పంచాయితీ ప్రజలు చెరువుకున్న పక్కనున్న గ్రామాలు ఖాళీ చేయించి చిల్లకూరులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు.

# గాల్లో కలిసిపోతున్న పసికందుల ప్రాణాలు

## ఢిల్లీ వాయుకాలుష్యంపై సోనియా, ప్రియాంక సహా విపక్షాల ఆందోళన



దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకి క్షీణి దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ఆందోళన వ్యక్తంచేశారు. వాయు కాలుష్యం అరికట్టేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో వాయు కాలుష్యంపై గురువారం ప్రతిపక్షాలు పార్లమెంటు ఆవరణలో నిరసనలు తెలిపాయి. మాస్కులు ధరించి ప్రధాని ప్రకటనలు చేయడం ఆపి, చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సమస్యపై పార్లమెంటులో చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఇందులో సోనియాగాంధీతో పాటు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా పాల్గొన్నారు. ఆనంతరం సోనియా విలేకరులతో మాట్లాడుతూ వాయు కాలుష్యంతో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వృద్ధులు అవస్థలు పడుతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. “ఎలాంటి వాతావరణాన్ని ఆస్వాదించాలి. బయట కాలుష్య పరిస్థితులు చూడండి. సోనియాగాంధీ చెప్పినట్లు పిల్లలు ఊపిరి పీల్చుకోలేకపోతున్నారు. అనేకమంది వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. ఏటా ఈ పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ ప్రభుత్వం ప్రకటనలు చేయడం తప్ప, చర్యలు తీసుకోదు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలి. ఇది రాజకీయ సమస్య కాదు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు’ అని అన్నారు. పార్లమెంటులో శీతాకాల సమావేశాలు జరుగుతున్న తరుణంలో.. వాయుకాలుష్యంపై చర్చ జరపాలంటూ కాంగ్రెస్ ఎంపీలు కొందరు నోటీసులు జారీ చేశారు. ఇందులో పార్టీ ఎంపీ మాణికం ఠాగూర్ మాట్లాడుతూ వాయు కాలుష్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా సలహాలు ఇస్తోందని మండిపడ్డారు. కాలుష్యం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై విమర్శలు గుప్పించారు.

# ఇండిగో చెలగాటం... ప్రయాణీకులకు ప్రాణసంకటం!

## తీవ్రంగా పరిగణించి రంగంలోకి దిగిన పౌరవిమానయాన శాఖ




దేశంలోని కీలకమైన విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా రెండురోజుల్లో 300 విమాన సర్వీసులు రద్దవడం పరిస్థితి తీవ్రతను వెల్లడిచేస్తోంది. దాంతో భారీ సంఖ్యలో ప్రయాణికులు ఎయిర్పోర్టుల్లో చిక్కుకుపోతున్నారు. గమ్యస్థానాలకు ఎప్పుడు చేరతామో స్పష్టత లేక అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో పౌరవిమానయాన శాఖ రంగంలోకి దిగిందని సమాచారం. పైలట్ రోస్టరింగ్, షెడ్యూలింగ్‌లో నిర్వహణ లోపం తీవ్రఉందని అసహనం వ్యక్తంచేసింది. వృత్తి ప్రమాణాలకు విరుద్ధంగా పనిచేస్తోందని ఆగ్రహం వక్తం చేసింది. అదే సంక్షోభానికి దారితీసిందని మంత్రిత్వ శాఖ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కదనాలు పేర్కొన్నాయి.. కాగా ఈ అంతరాయాలకు పైలట్ల కొరతే ప్రధాన కారణమని పౌర విమానాల నియంత్రణ సంస్థ డీజీసీఏ వెల్లడించింది.. కొనసాగుతున్న రద్దీలను పరిశీలిస్తున్నామని, సమస్యను పరిష్కరించేందుకు ఇండిగోతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొంది. దీనిపై విచారణ జరుపుతామని వెల్లడించింది. కాగా... కొందరు పైలట్లు డ్యూటీ రోస్టర్స్ (షిఫ్ట్ టైమ్)ను పాటించకుండా ఇతర విమానయాన సంస్థల్లో ఇంటర్వ్యూలకు హాజరవుతున్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ కారణాలు నిర్వహణ సమస్యలకు దారితీస్తున్నాయని పేర్కొన్నాయి. సాంకేతిక సమస్యలు, ప్రతికూల వాతావరణం. విమాన డ్యూటీ సమయ పరిమితుల్లో మార్పులు.. తాజా సంక్షోభానికి దోహదం చేస్తున్నాయి.



# ఆ జలాంతర్గామి కోసం పదేళ్ల నిరీక్షణ

## రష్యా అధ్యక్షుడి భారత పర్యటన వేళ ఫలవంతం

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన వేళ ఇరుదేశాల మధ్య పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఓ జలాంతర్గామి లీజుకు సంబంధించిన డీల్ కూడా ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీని విలువ దాదాపు రెండు బిలియన్ డాలర్లని తెలుస్తోంది. ఈ జలాంతర్గామి కోసం దాదాపు పదేళ్లుగా వర్చలు జరుగుతున్నాయి. కానీ, ధర, విషయంలో ఇన్నాళ్లు సయోధ్య కుదరలేదు. పుతిన్ పర్యటన వేళ ఈ చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్లు “తెలుస్తోంది. రెండేళ్లలో రష్యా దాన్ని భారత్‌కు అందించనున్నట్లు సమాచారం. ఇటీవల భారత నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠి మాట్లాడుతూ త్వరలో ఓ అటాక్ సబ్‌మెరైన్ సేవల్లోకి రానున్నట్లు వెల్లడించారు. నావికాదళంలో ఇప్పటికే ఉన్న రెండింటి కంటే అది పెద్దదని కూడా తెలిపారు. అంతకు మించి వివరాలేమీ వెల్లడించలేదు.

# పాతతరానికి ప్రతీక... ఆటో రిక్షాలోనే అసెంబ్లీకి!

## పట్నా వర్సిటీ గోల్డ్ మెడలిస్ట్, బీహార్ ఎమ్మెల్యే గౌతవమ్ కృష్ణ ఆదర్శం

రబ్బరు, చెప్పులు, సాధారణ దుస్తులు ధరించి ఆటోలో ఓ ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళు తుండడం ఈ రోజుల్లో ఆశ్చర్యపరిచే అంశమే. బీహార్లోని సహర్సా జిల్లా మహిషీ స్థానంలో ఆర్జేడీ తరఫున విజయం సాధించిన గౌతమ్ కృష్ణ అదేపనిచేస్తూ ఆకట్టుకుంటున్నారు. అంతేనా.. నిరుపేద రైతు కుటుంబంలో పుట్టిన గౌతమ్ పట్నా వర్సిటీ నుంచి పొలిటికల్ సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ఓటింగు సరళిపై పీహెచ్‌డీ చేశారు. అన్నా హజారే ప్రభావంతో రాజకీయాలపై ఆసక్తి పెంచుకొన్నారు. వరుసగా రెండు ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడు ఎమ్మెల్యే కాగలిగారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో అదనపు సిబ్బందితో పనివత్తిడి తగ్గించండి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీకోర్టు ఆదేశం



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పలువురు బీఎల్‌వోలు అనారోగ్యానికి గురి కావడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు కీలక సూచనలు వేసింది. బీఎల్‌వోల పని గంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్‌వోలపై బలవంతపు చర్యలు: తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయామాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్‌వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరపు న్యాయవాది వాదించారు. ఈ నేపథ్యంలో కొన్ని సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఎల్‌వోలపై పని ఒత్తిడిని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించడాన్ని రాష్ట్రాలు పరిగణించొచ్చని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. “బీఎల్వోలు పనిభారం, ఇతర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కార చర్యలు తీసుకోవచ్చు. వారి పని గంటలు తగ్గించేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవడాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు. ఎస్ఐఆర్ విధుల నుంచి తమను మినహాయించాలని ఎవరైనా కోరితే..? అటువంటి కేసులను విడివిడిగా పరిశీలించి, వారి స్థానంలో మరొకరిని భర్తీ చేయొచ్చు. ఎస్ఐఆర్ కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై ఉంది. అవసరమైతే వారి సంఖ్య పెంచొచ్చు” అని సుప్రీం కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

పశ్చిమ బెంగాల్, తమిళనాడు సహా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం ‘ఎస్ఐఆర్’ ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు 5.32 లక్షల మంది బూత్ స్థాయి అధికారులు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో బీఎల్‌వోలు తీవ్ర సవాళ్ల ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ సహా పలు విపక్ష పార్టీల నేతలు ఈసీ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. బూత్ స్థాయి అధికారులపై పని ఒత్తిడి తీవ్రంగా ఉంటోందని, అందుకే అనారోగ్యం బారినపడుతున్నారని ఆరోపిస్తున్నారు.

# ఎస్-500 భారత బలాన్ని పెంచేదే

**- వాటి కొనుగోలు ఒప్పందంపై దృష్టిపెట్టండి**
**- రష్యాలో భారత 'ఎమ్మెల్యే' అభయ్‌సింగ్ సూచన**

అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో అనిశ్చితి నెలకొన్నవేళ రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనను పాశ్చాత్య దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. మరోవైపు పుతిన్ పర్యటన సందర్భంగా ఇరుదేశాలు పలు కీలక ఒప్పందాలను కుదుర్చుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎస్-500 క్షిపణి రక్షణ వ్యవస్థకు అద్భుతమైందని.. వీటి కొనుగోలుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నించాలని ప్రవాస భారతీయుడు, రష్యా చట్టసభ సభ్యుడు అభయ్ సింగ్ సూచించారు.

బిహార్ రాజధాని పట్నాలో జన్మించిన అభయ్ సింగ్.. మెడిసిన్ చదివేందుకు 1991లో నాటి యూఎస్ఎస్ఆర్‌కు వెళ్లారు. కొంతకాలం తర్వాత అక్కడ అత్యంత చలి తీవ్రత దృష్ట్యా స్వదేశానికి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నాడు. ఆ యూనివర్సిటీ డీన్ సూచన మేరకు అక్కడే ఉండిపోయానని, ఇప్పుడది స్వగృహంలా మారిందని అభయ్‌సింగ్ ఓసారి



మీడియాతో చెప్పారు. సోవియట్ యూనియన్ పతనం తర్వాత పుతిన్‌ను తొలిసారిగా చూసిన అభయ్‌సింగ్.. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందారు. కుర్స్క్‌లో స్థిరపడిన ఆయన కొంతకాలానికి రాజకీయాల్లో చేరారు. అధికార యునైటెడ్ రష్యా పార్టీ సభ్యుడిగా ఉన్న సింగ్ కుర్స్క్ శాసనసభ డిప్యూటీ (మన దగ్గర ఎమ్మెల్యే మాదిరి)గా 2017నుంచి కొనసాగుతున్నారు. స్థానిక ప్రజలతో బలమైన సంబంధాలు పెంపొందించుకోవడమే స్థానిక చట్టసభకు రెండుసార్లు ప్రతినిధిగా ఎన్నికయ్యేలా చేసిందని అభయ్ చెబుతుంటారు. రష్యాలో భారతీయుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, వారు రాజకీయాల్లోకి రావాలని సూచిస్తున్నారు.

**ఎన్నడూ ఘర్షణ పడలేదు..**

గత ఏడు, ఎనిమిది దశాబ్దాల్లో భారత్-రష్యా మధ్య ఎటువంటి ఘర్షణపూరిత వాతావరణం ఏర్పడలేదని చెప్పిన సింగ్.. ఇరుదేశాల సంబంధాలు మరింత బలోపేతం అవ్వాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో ఎస్-500 క్షిపణి వ్యవస్థ సేకరణకు భారత్ ప్రయత్నించాలన్నారు. భారత్ పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడివెంట అక్కడి ఆరోగ్యశాఖ మంత్రి సహా భారీ బృందం ఇక్కడకు వస్తోంది. ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు వైద్యరంగానికి సంబంధించి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## 'వెట్టింగ్'.. మరింత కఠినతరం!

**లింక్డిన్, రెజ్యూమెలను సమీక్షించనున్న దౌత్యవేత్తలు - ఈమేరకు ఆదేశాలిచ్చిన అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్**




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి హెచ్1బీ వీసా జారీపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని నెలల క్రితం హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచిన ట్రంప్ యంత్రాంగం.. తాజాగా వెట్టింగ్ నిబంధనలు మరింత కఠినతరం చేసింది. ఆ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారి లింక్డిన్ పేజీలు, రెజ్యూమెలను సమీక్షించాలని దౌత్యవేత్తలకు అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలిచ్చింది. వాక్ స్వాతంత్ర్యం అణచివేసేలా సెన్సార్ షిప్‌ను అమలు చేసేందుకు గతంలో పనిచేసినట్టు తేలినా వారి వీసాలను తిరస్కరించవచ్చని స్టేట్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన మెమో వెల్లడిస్తోంది. డిసెంబర్ 2న అన్ని అమెరికా దౌత్య కార్యాలయాలకు వెట్టింగ్ ఆదేశాలు వెళ్లాయి. వాటి ప్రకారం.. హెచ్-1బీతోపాటు హెచ్-4 వీసాదారుల రెజ్యూమె, లింక్డిన్ ప్రొఫైళ్లను సమీక్షించాలి. వారు అసత్య ప్రచారం, కంటెంట్ నియంత్రణ, ఫ్యాక్ట్ చెకింగ్, ఆన్‌లైన్ సేఫ్టీవంటి విభాగాల్లో పని చేశారా..? అని గమనిస్తారు. డిసెంబర్ 15నుంచి సమీక్ష జరగనుంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్ల పైనా ఈ పరిశీలన ఉండనుంది. ఈ వీసాలకు దరఖాస్తు చేసుకున్నవారు తమ సోషల్ మీడియా ఖాతాల ప్రైవసీ సెట్టింగులను పబ్లిక్ చేయాలని యూఎస్ యంత్రాంగం ఆదేశించింది.

యూఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక అర్హత అని, అదొక హక్కు కాదని.. దేశ భద్రతకు ముప్పు కలిగించే దరఖాస్తుదారుల్ని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని స్క్రీనింగ్ చేస్తామని వెల్లడించింది. ఇది జాతీయ భద్రతా నిర్ణయమని పేర్కొంది. యూఎస్ కంపెనీలు నిపుణులైన కార్మికులను నియమించుకునేందుకు హెచ్1బీ ప్రోగ్రామ్ అనుమతిస్తుంది. ఈ వీసాల ద్వారా అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నవారిలో ఎక్కువమంది భారత్, చైనాకు చెందినవారే. సోషల్ మీడియా వెట్టింగ్.. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేస్తారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఇదిలాఉంటే, హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, హెచ్-1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకునే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు అని వైట్ హౌస్ స్పష్టతనిచ్చింది. అలాగే అమెరికాలో చదువుకొని, ఉద్యోగాల కోసం హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకొనే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది.

## ఆన్‌లైన్‌లో 'ఆత్మాహుతి' శిక్షణ

**- విస్తరిస్తున్న జైషే మహ్మద్ మహిళా బ్రిగేడ్**
**- 5వేల మంది చేరారంటూ మసూద్ పోస్టు?**



ఎర్రకోట పేలుడు ఘటనతో జైషే మహిళా విభాగం కుట్రలు తెరపైకి వచ్చాయి. ఈ పేలుడు కుట్రలో కీలక భాగస్వామి అయిన డాక్టర్ షాహీన్ షాహిద్ జైషే మహమ్మద్ మహిళా విభాగం 'జమాత్ ఉల్ మోమినాత్' సభ్యురాలని దర్యాప్తు వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్రిగేడుకు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటికొచ్చాయి. ఇప్పటివరకు ఈ విభాగంలో 5000మందికి పైగా చేరినట్టు సమాచారం. దీనిపై జైషే చీఫ్ మసూద్ అజార్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్టు తెలుస్తోంది. అక్టోబరు 8నుంచి జైషే ప్రధాన కార్యాలయంలో ఈ బ్రిగేడ్ కోసం నియామకాలు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని బహవల్పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, కొట్లీ, ముజఫరాబాద్ ప్రాంతాల నుంచి మహిళలను నియమించుకున్నట్టు తెలిపాయి. వీరికి ప్రతిరోజూ 40 నిమిషాలపాటు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తున్నారట. ఐసిస్, హమాస్, ఎల్టీటీఈ తరహాలో మహిళలతో ఆత్మాహుతి దాడులకు సిద్ధమయ్యేలా వీరిని ప్రేరేపిస్తున్నట్టు నిఘావర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఒక్కో మహిళ నుంచి రూ.500 చొప్పున విరాళాల కింద సేకరిస్తున్నట్టు సమాచారం.

జైషేలో పురుష ఉగ్రవాదుల తరహాలోనే వీరికీ కఠిన శిక్షణ ఇస్తున్నట్టు సమాచారం. ఇక, ఈ బ్రిగేడ్‌లో చేరేవారికి రూల్స్ కూడా కఠినంగా ఉన్నాయట. భర్త లేదా కుటుంబసభ్యుడు మినహా తెలియని ఏ పురుషుడితోనూ మాట్లాడొద్దని వీరికి ఆంక్షలు పెట్టినట్టు సమాచారం. ఈ మహిళా విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నాయకురాలు. ఇక, ఆన్‌లైన్ క్లాసులకు అఫీరా బీబీ నేతృత్వం వహిస్తున్నట్టు సమాచారం. ఈమె పుల్వామా ఉగ్రదాడుల సూత్రధారి ఉమర్ ఫరూఖ్ భార్య. జైషేలో టాప్ కమాండర్ అయిన ఉమర్.. 2019 మార్చిలో కశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు.

ఆపరేషన్ సిందూర్ సమయంలో బహవల్పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై భారత్ బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10మంది మృతి చెందారు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. ఈ ఊహించని దెబ్బనుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తోన్న అజార్ ముఠా.. కొత్త పన్నాగాలకు తెరతీసింది. ఈ క్రమంలోనే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసింది.

## పాక్ ఎయిర్‌లైన్స్‌పై 'ఫౌజీ' పడగ

**- ప్రయివేటీకరణకు సిద్ధమైన పీఐఏ**
**- 23న బిడ్డింగ్ జరుగుతుందన్న పీఎం**

కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధినుంచి పాకిస్థాన్ నిధులు అర్థించిన సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల్లో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను అమ్మేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. అయితే, దీన్ని కొనుగోలు చేసేందుకు సైన్యం




గుత్తాధిపత్యం ఎక్కువగా ఉండే ఫౌజీ ఫౌండేషన్‌కు చెందిన ఫౌజీ ఫర్టిలైజర్ కంపెనీ కూడా బిడ్డింగ్ వేయడం గమనార్హం. పీఐఏ బిడ్డింగ్ ఈనెల 23న జరుగుతుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. బిడ్డర్లతో సమావేశం అనంతరం ఆయన ఓ ప్రకటనలో దీన్ని వెల్లడించారు. ఇక ప్రైవేటీకరణ ద్వారా ఈ ఏడాదికిగాను 8,600 కోట్ల పాకిస్థానీ రూపాయిలు సంపాదించాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పాక్ మంత్రి మహమ్మద్ అలీ గత నెలలో ఓ మీడియాతో పేర్కొన్నారు. చివరి రౌండ్ బిడ్డింగ్‌లో వచ్చిన దాంట్లో 15 శాతం ప్రభుత్వానికి వెళ్తుందని.. మిగిలిన నిధులు పీఐఏలో ఉంటాయన్నారు. డాన్ పత్రిక కథనం ప్రకారం 20 ఏళ్లలో జరుగుతున్న తొలి ప్రైవేటీకరణ ఇదే. దీనికి నలుగురు బిడ్డర్లు అనుమతి పొందారు.

**ఫౌజీ ఫౌండేషన్ అంటే..**

పాకిస్థాన్‌లోని అతిపెద్ద కార్పొరేట్ కంపెనీల్లో ఫౌజీ ఫౌండేషన్ ఒకటి. 1954లో ఏర్పాటైన దీనికి.. 35కుపైగా అనుబంధ సంస్థలున్నాయి. అందులో ఫౌజీ ఫర్టిలైజర్ కంపెనీ ఒకటి. ఇదే తాజాగా ఎయిర్‌లైన్స్ కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తోంది. పాక్‌లోని సైనిక ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఈ ఫౌండేషన్ నడుస్తోంది. ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు ఈ ఫౌండేషన్‌తో పరోక్ష సంబంధాలున్నాయి. ఏ బిడ్డింగుల్లో అయినా దీనికి పోటీ ఉండదు. ఈ క్రమంలో ఎయిర్‌లైన్స్‌ను కూడా ఈ సంస్థకు చెందిన కంపెనీనే చేజిక్కించుకునే అవకాశాలు లేకపోలేదు.

రుణాలు పెరిగిపోవడం, భారీ రక్షణ వ్యయం కారణంగా 2023లో పాక్ ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. 1958 నుంచి ఇప్పటివరకు ఐఎంఎఫ్ నుంచి 20కంటే ఎక్కువసార్లు నిధులు అర్థించింది. తాజాగా 2024లో పాక్‌కు 7 బిలియన్ డాలర్ల రుణం ఇచ్చేందుకు ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. ఇందులో ఒక బిలియన్ డాలర్లు ముందుగా విడుదల చేయగా.. మిగిలిన వాటికి పలు షరతులు విధించింది. ఇందులో పీఐఏ అమ్మకం కూడా ఉంది.

# ఆఖరి ఓవర్లలో స్లో బ్యాటింగే ఓటమికి కారణమా?

రాయపూర్ వన్డేలో చివరి ఓవర్లలో వేగంగా పరుగులు చేయలేకపోవటమే టీమిండియా ఓటమికి కారణంగా విశ్లేషిస్తున్నారు. దక్షిణాఫ్రికాతో రాంచీ వన్డేలో 348 పరుగులు చేసి, 17 పరుగులతో గట్టెక్కిన టీమిండియా రాయపూర్‌లో మాత్రం చేతులెత్తేసింది. సఫారీల ముందు 358 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా.. చివరికి 4 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. కొండంత లక్ష్యాన్ని కూడా దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

బ్యాటింగ్ సమయంలో చివరి కొన్ని ఓవర్లే టీమ్ ఇండియా ఓటమికి కారణమయ్యాయని విశ్లేషకులు అంటున్నారు. ఈ మ్యాచ్లో ఓపెనర్లు విఫలమైనా.. విరాట్ కోహ్లి (102: 93 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్సులు), రుతురాజ్ గైక్వాడ్ (105: 83 బంతుల్లో, 12 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడి సెంచరీలు చేశారు. కేఎల్ రాహుల్ (66: 43 బంతుల్లో, 6 ఫోర్లు, 2 సిక్సులు) కీలక ఇన్నింగ్స్ ఆడి వేగంగా పరుగులు సాధించాడు. ఒక దశలో 40 ఓవర్ల సమయానికి టీమ్ ఇండియా స్కోర్ 284/4గా ఉంది. కానీ తర్వాత దక్షిణాఫ్రికా బౌలర్లు పుంజుకొని, భారత బ్యాటర్లను కట్టడి చేశారు. చివరి 10 ఓవర్లలో వారు కేవలం 74 పరుగులు మాత్రమే ఇచ్చారు. దీంతో టీమిండియా 50 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి 358 పరుగులు చేసింది. మరో 20- 30 పరుగులు చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

డెత్ ఓవర్లలో వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా టీమిండియాకు నష్టం కలిగించారు. వీరిద్దరు చాలా నిదానంగా ఆడటంతో మరో 20-30 పరుగులు రావాల్సి ఉన్నా టీమిండియా స్కోరు 258 వద్దే ఆగిపోయింది. సుందర్ అయితే మరీ దారుణంగా ఆడి 8 బంతుల్లో కేవలం ఒకే ఒక పరుగు చేశాడు. జడేజా కూడా 27 బంతులు ఎదుర్కొని 24 పరుగులు మాత్రమే చేశాడు. వీరిద్దరు కాస్త వేగంగా ఆడుంటే స్కోర్ 380 దాటేది. ఈ స్కోర్ చేసుంటే టీమిండియా మ్యాచ్‌ను కాపాడుకుని ఉండేదేమో!

అదీకాక సౌతాఫ్రికా ఇన్నింగ్స్ సమయంలో మంచు ప్రభావం చాలా తీవ్రంగా ఉండింది. ఆదిలో కాస్త తక్కువగా ఉన్నా చీకటి పడే కొద్ది దాని ప్రభావం అధికమైంది. దీంతో బౌలర్లు బంతిపై నియంత్రణ కోల్పోయారు. దీంతో బౌండరీలు, సిక్సర్ల రూపంలో పరుగులు సునాయాసంగా వచ్చాయి. ఫీల్డర్ల వైఫల్యాలు దీనికి అదనం. దేశంలోనే అగ్రశ్రేణి ఫీల్డర్లు కూడా మిస్ ఫీల్డ్ చేశారు. సెంచరీ వీరుడు మార్క్రమ్ క్యాచ్‌ను జైస్వాల్ నేలపాలు చేయడం భారత ఓటమిని ప్రభావితం చేసింది.

# రూట్ సెంచరీ.. ఇంగ్లాండ్ 325/9

## యాషెస్ సిరీస్ రెండో టెస్ట్



ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్..అజేయ సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా ఆసీస్‌తో గురువారం మొదలైన రెండో టెస్టులో రూట్ సెంచరీతో చెలరేగాడు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన రూట్ జట్టు బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. ఓపెనర్ జాక్ క్రాలీతో కలిసి స్కోర్ బోర్డును ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో రూట్ 181 బంతుల్లో తన 40వ టెస్టు సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. మొత్తమ్మీద ఇది అతడికి 59వ అంతర్జాతీయ సెంచరీ కావడం గమనార్హం. రూట్ 2025లో ఇప్పటికే 4 టెస్ట్ సెంచరీలు నమోదు చేశాడు. రూట్ ప్రస్తుతం 135 పరుగులతో అజేయంగా క్రీజులో ఉన్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్ 9 వికెట్ల నష్టానికి 325 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో రూట్‌తో పాటు ఆర్చర్(32 నాటౌట్) ఉన్నాడు. వీరిద్దరూ పదో వికెట్‌కు 61 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. మిచెల్ స్టార్క్ నిప్పులు చెరగడంతో ఇంగ్లండ్ తొలి రోజే ఆలౌట్ అయ్యేట్లుగా కన్పించింది. కానీ రూట్, ఆర్చర్ ఆఖరి వికెట్ కోల్పోకుండా పోరాడారు. ఆసీస్ బౌలర్లలో స్టార్క్ మరోసారి ఆరు వికెట్లు పడగొట్టగా.. నసీర్, బోలాండ్ చెరో వికెట్ సాధించారు. ఈ సిరీస్‌లో భాగంగా పెర్త్‌లో జరిగిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

# ముస్తాక్ అలీ టోర్నీలో రోహిత్?

టీమిండియా వెటరన్ స్టార్ రోహిత్ శర్మ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ముగిసిన తర్వాత దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. తన దేశవాళీ జట్టు ముంబై తరఫున ఈ టోర్నమెంట్‌లో ఆడేందుకు రోహిత్ సమ్మతం వ్యక్తం చేశాడని వార్తలు వస్తున్నాయి. ఈ టోర్నీలో ముంబై జట్టు నాలుగు వరుస విజయాలతో దూసుకుపోతూ నాకౌట్ దశకు చేరువైంది. ఇప్పటికే స్టార్ క్రికెటర్లతో పటిష్టంగా ఉన్న ముంబైకి రోహిత్ తోడైతే వారిని ఆపడం దాదాపుగా అసాధ్యం. ఈ టోర్నీలో ముంబై డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలో ఉంది. గత సీజన్లో శ్రేయస్ అయ్యర్ ముంబైకి టైటిల్ అందించాడు. ప్రస్తుత ముంబై జట్టులో భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సహా అజింక్య రహానే, ఆయుశ్ మాత్రే, సర్ఫరాజ్ ఖాన్, శివమ్ దూబే, శార్దూల్ ఠాకూర్ లాంటి టీమిండియా స్టార్లు ఉన్నారు. ఈ సీజన్ లో ముంబై ఆటగాళ్లంతా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. కుర్ర ఓపెనర్ మాత్రే వరుసగా రెండు సెంచరీలు బాది ఊపులో ఉండగా.. సర్ఫరాజ్ ఖాన్ కూడా తాజాగా ఓ మెరుపు సెంచరీ చేశాడు, ఇటీవలే శార్దూల్ ఠాకూర్ ఐదు వికెట్ల ప్రదర్శనతో మెరిశాడు.



# ప్రసిద్ధపై రాహుల్ ఆగ్రహం

రాయ్‌పూర్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో 4 వికెట్ల తేడాతో టీమిండియా ఓటమి పాలైన సంగతి తెలిసిందే. 359 పరుగుల లక్ష్యాన్ని భారత బౌలర్లు కాపాడుకోలేకపోయారు. ముఖ్యంగా పేసర్ ప్రసిద్ధ కృష్ణ పేలవ ప్రదర్శన కనబరిచాడు. పదే పదే షార్ట్ పిచ్ బంతులను సంధిస్తూ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు.



అతడి బౌలింగ్‌ను సఫారీ బ్యాటర్లు ఓ ఆట ఆడుకున్నారు. ఇతడు 8.2 ఓవర్లు బౌలింగ్ చేసి ఏకంగా 85 పరుగులు ఇచ్చాడు. ప్రసిద్ధ రెండు వికెట్లు పడగొట్టినప్పటికి భారీగా పరుగులివ్వడంతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. మ్యాచ్ మధ్యలో భారత కెప్టెన్ కేఎల్ రాహుల్ సైతం ప్రసిద్ధ కృష్ణపై అగ్రహం వ్యక్తం చేశాడు. మైదానంలో ఎంతో ప్రశాతంగా ఉండే రాహుల్.. ప్రసిద్ధ కృష్ణ చెత్త బౌలింగ్ కారణంగా తన సహనాన్ని కోల్పోయాడు. ఈ మ్యాచ్ లో ప్రసిద్ధ షార్ట్ పిచ్ బంతులు ఎక్కువగా సంధించి సౌతాఫ్రికా బ్యాటర్లకు టార్గెట్‌గా మారాడు. ఈ క్రమంలో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ 42 ఓవర్ వేసిన ప్రసిద్ధ.. టోనీ డి జోర్జ్ హెల్మెట్‌ను టార్గెట్ చేస్తూ బౌలింగ్ చేశాడు. అలా బౌలింగ్ చేయవద్దని రాహుల్ అంతకుముందే అతడికి చెప్పాడు. కానీ ప్రసిద్ధ మరోసారి అలానే బౌలింగ్ చేయడంతో కేఎల్ తన నోటికి పనిచెప్పాడు. ప్రసిద్ధ నీ సొంత తెలివితేటలు ఉపయోగించవద్దు. నేను చెప్పినట్లు చెయ్యి. ఎలా బౌలింగ్ చేయాలో చెప్పాను కదా. అదే చెయ్యి అని రాహుల్ గట్టిగా అరుస్తూ ప్రసిద్ధతో కన్నడలో అన్నాడు. అరే షార్ట్ పిచ్ బంతులు వేయాల్సిన అవసరం లేదు. నీకు ఇప్పుడే చెప్పాను కదా. మళ్లీ అదే చేస్తున్నావు అని రాహల్ విసుగుగా అన్నాడు. ఈ సంభాషణంతా స్టంప్ మైక్‌లో రికార్డయింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో అవుతోంది.

# సర్వగ్య సరికొత్త చరిత్ర

**- అతి పిన్నవయసులో ఫిడే రేటెడ్ ప్లేయర్‌గా గుర్తింపు**



న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్‌కు చెందిన సర్వగ్యసింగ్ కుష్వాహ ప్రపంచంలోనే అత్యంత పిన్న వయసులో ఫిడే రేటెడ్ చెస్ ప్లేయర్‌గా గుర్తింపు పొంది చరిత్ర సృష్టించాడు. మూడు సంవత్సరాల ఏడు నెలల, 20 రోజుల్లో ఫిడే రేటింగ్ సాధించిన పిన్న క్రీడాకారుడిగా సర్వగ్య రికార్డు నెలకొల్పాడు. అంతకుముందు బెంగాల్‌కు చెందిన అనీష్ సర్కార్ మూడేళ్ల 8 నెలల వయసులో ఈ రికార్డు నెలకొల్పాడు. వాస్తవానికి సర్వగ్య ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కువగా చూస్తుండడంతో వాటి నుంచి దృష్టి మరల్చేందుకు అతడి తల్లిదండ్రులు చెస్‌ను నేర్పించడం మొదలుపెట్టారు. అలా చెస్ ప్రయాణం ప్రారంభించిన ఈ చిన్నారి ఆరు నెలలు తిరిగేసరికి ప్రొఫెషనల్ క్రీడాకారులను ఓడించడం విశేషం. ప్రస్తుతం ఈ బుడ్డోడి ఖాతాలో 1572 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఫిడే రేటింగ్ సాధించాలంటే ఒక అంతర్జాతీయ ప్లేయర్ ఓడించాల్సి ఉంది. అయితే సర్వగ్య ఏకంగా ముగ్గురు క్రీడాకారులను ఓడించి సంచలనం సృష్టించాడు.



# స్టార్క్ అరుదైన రికార్డ్

ఆసీస్ పేస్ బౌటర్ మిచెల్ స్టార్క్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా పాకిస్తాన్ దిగ్గజం వసీం అక్రమ్ రికార్డును బద్దలు కొట్టాడు. యాషెస్ సిరీస్ రెండో టెస్ట్ తొలి రోజు స్టార్క్ ఈ ఘనత సాధించాడు. హ్యారీ బ్రూక్ వికెట్ తీసి స్టార్క్ ఈ రికార్డు నమోదు చేశాడు. ఈ మ్యాచ్‌లో ఆరు వికెట్లు తీయటంతో స్టార్క్ మొత్తం వికెట్ల సంఖ్య 418కి చేరింది. వసీం అక్రమ్ 104 టెస్ట్‌ల్లో 414 వికెట్లు తీయగా.. స్టార్క్ 102వ టెస్ట్‌లోనే ఆ రికార్డును అధిగమించాడు.

**టెస్ట్ క్రికెట్లో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్లు (టాప్-5)**

*మిచెల్ స్టార్క్- 418*
*వసీం అక్రమ్-414*
*చమింద వాస్-355*
*ట్రెంట్ బౌల్ట్- 317*
*జహీర్ ఖాన్-311*

## వెస్టిండీస్‌తో తొలి టెస్ట్..

# పట్టు బిగించిన న్యూజిలాండ్




క్రైస్ట్ చర్చ్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పట్టు బిగించింది. టామ్ లాథమ్ (145), రచిన్ రవీంద్ర (176) భారీ శతకాలతో చెలరేగటంతో మూడో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 481 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్ లో ఆ జట్టు స్కోర్ 417/4గా ఉంది. విల్ యంగ్ (21), బ్రేస్వెల్ (6) క్రీజ్లో ఉన్నారు. విండీస్ బౌలర్లలో రోచ్, షీల్డ్‌కు చెరో 2 వికెట్లు దక్కాయి.

అంతకుముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 167 పరుగులకే ఆలౌటైంది. చంద్రపాల్ (52), హోప్ (56) మాత్రమే అర్ధ సెంచరీలతో రాణించారు. జేకబ్ డఫీ 5 వికెట్లు తీసి విండీను దెబ్బతీశాడు. హెన్రీ 3, ఫౌల్క్స్ 2 వికెట్లు తీశారు.

దీనికి ముందు న్యూజిలాండ్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే (231) ఆలౌటైంది. కేన్ విలియమ్సన్ (52), బ్రేస్వెల్ (47) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో న్యూజిలాండ్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది.

# అఖండ.. ప్రీమియర్స్ రద్దు



బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'అఖండ2: తాండవం'. డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 4న రాత్రి స్పెషల్ ప్రీమియర్ షో వేయనున్నట్లు తొలుత 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. అయితే, సాంకేతిక కారణాలతో ప్రీమియర్ షో రద్దు చేసినట్టు చిత్ర బృందం తెలిపింది. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఓవర్‌సీస్‌లో మాత్రం యథావిధిగా ప్రీమియర్స్ ప్రదర్శన ఉంటుందని నిర్మాణ సంస్థ స్పష్టం చేసింది.

# ఓటీటీకి.. మరో సస్పెన్స్ థ్రిల్లర్



వైభవ్ కీలక పాత్రలో షెరీఫ్ దర్శకత్వం వహించిన తమిళ చిత్రం 'రణం అరం తవరేల్'. నందితా శ్వేత, తాన్య హెూప్ ప్రధాన పాత్రల్లో నటించారు. గతేడాది ఫిబ్రవరిలో తమిళంలో విడుదలైన చిత్రం సస్పెన్స్, గ్రిప్పింగ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులకు వినూత్న అనుభూతిని అందించింది. ఈ ఏడాది జూన్‌లో 'ది హంటర్: చాప్టర్–1' పేరుతో థియేటర్లలో తెలుగు ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు ఓటీటీ వేదికగా థ్రిల్ పంచడానికి సిద్ధమైంది. తెలుగు ఓటీటీ ఆహా వేదికగా 'ది హంటర్: చాప్టర్' స్ట్రీమింగ్ అవుతోంది.

## ఇంతకీ కథేంటంటే..

ఒక నగరంలో వరుసగా హత్యలు జరుగుతుంటాయి. కాలిపోయిన శవాల కాళ్లు, చేతులు, మొండెం, తల వేర్వేరు అట్టపెట్టెల్లో పెట్టి, హంతకుడు పలు ప్రదేశాల్లో పడేస్తుంటాడు. వాటితోపాటు, మాస్క్‌ను కూడా హంతకుడు పంపిస్తూ ఉంటాడు. శివ (వైభవ్) ఊహించి బొమ్మలు గీయడంలో ప్రతిభ ఉన్న యువకుడు. గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న శవాలకు సంబంధించిన అసలైన ముఖాలు ఎలా ఉంటాయని ఊహించి వాటిని గీసి పోలీసులకు సహకరిస్తుంటాడు. ఈ క్రమంలో వరుస హత్యలకు సంబంధించిన కేసు కూడా శివవద్దకు వస్తుంది. మరి పోలీస్ ఆఫీసర్ ఇందూజ (తాన్యా హెూప్)తో కలిసి శివ ఈ కేసును ఎలా పరిష్కరించాడు? ఈ హత్యలు ఎందుకు జరుగుతున్నాయి? శివ గతం ఏమిటి? హత్యల వెనకున్న ప్రధానమైన కారణం ఏమిటి? అనేది కథ.

# సింపతీ కోరుకోవట్లేదు!

ఎవరి సానుభూతి కోసం పాకులాడటం లేదని దర్శకుడు రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తాను ఎవరికీ ఇంటర్వ్యూలు ఇవ్వనని పేర్కొన్నారు. తననుంచి బ్రేకింగ్ న్యూస్‌లు, ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలు ఆశించవద్దన్నారు. సమంత –రాజ్ నిడిమోరు వివాహం చేసుకున్న తర్వాత అందరూ తనపై జాలి చూపిస్తున్నారని.. కానీ, తాను ఏ విషయాన్నీ పట్టించుకోవడం లేదన్నారు. "నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న అందరికీ కృతజ్ఞతలు. మీ అందరి ఆశీర్వాదాలు నాకు అందుతున్నాయి. కానీ, నేను ప్రస్తుతం ఎలాంటి విషయాల గురించి పట్టించుకునే పరిస్థితుల్లో లేను. ఎందుకంటే మా గురువు క్యాన్సర్ బారిన పడినట్టు ఇటీవల తెలిసింది. నేను ఆయన కోసం ప్రార్థిస్తున్నాను. నాకు ఎలాంటి పీఆర్ టీమ్ లేదు. నా సోషల్ మీడియా ఖాతాలను నేనే మెయిన్‌టెన్ చేస్తాను. నేను మా గురువు గురించి ఆలోచిస్తూ నిద్రలేని రాత్రులు గడుపుతున్నా. ఆ కారణంగా మీ అందరికీ స్పందించలేను. నా బాధను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నానుంచి ఎలాంటి బ్రేకింగ్ న్యూస్‌లు ఆశించకండి. మీడియా నాపై సానుభూతి చూపాల్సిన అవసరం లేదు. అందరూ సంతోషంగా ఉండాలని నేనెప్పుడూ కోరుకుంటాను" అని తన పోస్టులో రాసుకొచ్చారు. సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డిసెంబర్ 1న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్లో ఉన్న లింగభైరవి దేవాలయంలో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొందరు రాజ్ మాజీ భార్య శ్యామాలి గురించి చర్చించుకుంటున్నారు.







# 'ఈషా'తో.. భయపెడుతుందట

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రూపొందిన హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ డిసెంబరు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ చూడని సరికొత్త థ్రిల్లింగ్ అంశాలతో మూవీని తీర్చిదిద్దినట్టు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.

# నష్టపోయింది నిజమే. కానీ..

ఇండస్ట్రీలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్‌సింగ్ అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. "క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటుపడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకూ అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ' అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్‌సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.



# నిర్మాత శరవణన్ కన్నుమూత

ప్రముఖ కోలీవుడ్ నిర్మాత, ఏవీఎం నిర్మాణ సంస్థ అధినేత ఏవీఎం శరవణన్ (85) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ్, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లో శరవణన్ పలు హిట్ చిత్రాలను నిర్మించి గుర్తింపుతెచ్చుకున్నారు. ఏవీఎం బ్యానర్‌పై మొత్తం 300 సినిమాలకు పైగా నిర్మించారు. తెలుగులో 'సంసారం ఒక చదరంగం', 'ఆ ఒక్కటీ అడక్కు', 'మెరుపు కలలు', 'జెమిని', 'శివాజీ' వంటి సినిమాలను అందించారు. శరవణన్ మృతితో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్నారు.



# పెళ్లెప్పుడో చెప్తా.. తొందరెందుకు?

నటి రష్మిక– విజయ్ దేవరకొండ ఫిబ్రవరిలో పెళ్లి చేసుకోనున్నట్టు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఒక హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రష్మిక ఈ వార్తలపై స్పందించారు. తాను ఈ రూమర్స్‌ను ఖండించలేనని అన్నారు. "నేను ఈ వార్తలను ఇప్పుడే ధ్రువీకరించలేను. అలాగని వీటిని ఇప్పుడు ఖండించనూ లేను. పెళ్లిగురించి ఎప్పుడు, ఎక్కడ మాట్లాడాలో అప్పుడు మాట్లాడతాను. కచ్చితంగా మీ అందరితో పంచుకుంటాను. అంతకుమించిన వివరాలను ఇప్పుడే వెల్లడించలేను" అని అన్నారు "నేను వ్యక్తిగత జీవితం గురించి బయటకు వెల్లడించడానికి ఇష్టపడను. పర్సనల్ లైఫ్‌ను చాలా సీరియస్‌గా తీసుకుంటాను. ఇంట్లో ఉన్నప్పుడు వర్క్ గురించి మాట్లాడను. బయటకు వచ్చినప్పుడు పర్సనల్ వర్క్ గురించి మాట్లాడను. ప్రతి పనికి ప్రణాళికలు వేసుకుంటాను. ఇక సినిమాల విషయానికి వస్తే.. ఒక్కోసారి అనుకున్నట్టు జరగదు. కొన్ని కారణాల వల్ల ఉన్నట్టుండి షూటింగ్ వాయిదా పడుతుంది. మీటింగ్స్, రిహార్సల్స్ కారణంగా ఒక్కోసారి షూట్ ఆలస్యం అవుతుంది. నేను డబుల్ షిఫ్టులు చేసిన రోజులు ఎన్నో ఉన్నాయి. నటీనటులు ఎప్పుడూ పనిలో నిమగ్నమై ఉండాలి. నరుటో కార్టూన్ అంటే నాకు ఎంతో ఇష్టం. దాని చూస్తూ విశ్రాంతి పొందుతాను" అని రష్మిక చెప్పారు. ఇక అదే ఇంటర్వ్యూలో రష్మిక తన కెరీర్ గురించి, వరుస విజయాల గురించి మాట్లాడారు. "ఈ ఏడాది నాకు ఎంతో ప్రత్యేకమైనది ఐదు సినిమాలు విడుదలై ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇండస్ట్రీలో ఈ స్థానానికి రావాలంటే ఎంతో కష్టపడాలి. విజయం ఒక్కసారిగా రాదు. నేను ఎలాంటి కథలలోనైనా నటించగలనని ప్రేక్షకులకు తెలియడానికి కొంత సమయం పట్టింది. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలోనే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాను. భాషాపరమైన, జానర్లకు సంబంధించిన ఎలాంటి హద్దులు లేకుండా అన్నిరకాల సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నా. ఈ ఏడాదిలో చేసిన ఐదు సినిమాల్లో అన్నీ భిన్నమైన పాత్రలే. అవి చూశాక ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది" అని అన్నారు.

